తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-12-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 323, పేజీలు : 10+4 వెల : 6.50




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


టిడిపి రాజకీయాలు ఇక్కడ చెల్లవు: ఎమ్మెల్సీ కవిత 2లో

వారాల ఆనంద్, మధురాంతకం నరేంద్రకు కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డులు 3లో


# తీరు మార్చుకోండి!

అధిష్ఠానం అన్నీ చూస్తోంది..

గీత దాటిన వారిపై చర్యలు తప్పవు

జూనియర్, సీనియర్ పంచాయతీ ఏమిటి?

పార్టీ రక్షకులే సమస్య అయితే ఎలా?

కాంగ్రెస్ నేతలకు మూడు ప్రశ్నలు

వారికి రోజంతా దిగ్విజయ్ క్లాసులు

గాంధీభవన్ వద్ద గలాటా..

సీనియర్ల జోక్యంతో సర్దుబాటు

### రెండు, మూడు రోజుల్లో సమస్య కొలిక్కి: జానారెడ్డి



గురువారం గాంధీభవన్ వద్ద పార్టీ వర్గాలతో మాట్లాడుతున్న దిగ్విజయ్‌సింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్22:** పీసీసీ జంబో కమిటీ ప్రకటన తర్వాత రాష్ట్ర కాంగ్రెస్‌లో రేగిన చిచ్చును చల్లార్చేందుకు అధిష్ఠానం అదేశాలతో రంగంలోకి దిగిన సీనియర్ నేత దిగ్విజయ్‌సింగ్ గురువారం రోజంతా గాంధీభవన్ వేదికగా చర్చలు జరిపారు. అసంతృప్త నేతలు సహా పీసీసీ కమిటీకి రాజీనామా చేసిన వారితో విడివిడిగా సమావేశమయ్యారు. పార్టీలోపరిస్థితులు,నేతల వైఖరిపై సమాలోచనలుజరిపారు. భేదాభిప్రాయాలు ఎందుకు వచ్చాయనే కోణంలో దిగ్విజయ్ ఆరా తీశారు. సిఎల్పీ నేతల మల్లు భట్టి విక్రమార్క,సీనియర్ నేతలు వి.హనుమంతరావు,జీవన్‌రెడ్డి,ఎమ్మెల్యే జగ్గారెడ్డి.... దిగ్విజయ్‌ను కలిసి సమస్యలను వివరించారు. పీసీసీ ఏకపక్ష నిర్ణయాల వల్లే నాయకుల మధ్య విబేధాలు వచ్చాయని విహెచ్ తెలిపారు. దిగ్విజయ్ సమస్యల్ని పరిష్కరిస్తారనే సీనియర్ నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. గాంధీ భవన్‌లో నాయకులతో ≫2

సిఎం కెసిఆర్‌తో కృష్ణ, గుంటూరు

# నేతల భేటీ



### ఎపిలో బిఆర్ఎస్ పార్టీని విస్తరించేందుకు వ్యూహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్22:** దేశంలో గుణాత్మక మార్పుకోసం అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో తెలంగాణ వేదికగా బయలు దేరిన భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత సిఎం కెసిఆర్ ప్రకటించిన విధి విధానాలు పలువురిని ఆకర్షిస్తున్నాయని ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. బిఆర్ఎస్‌లో చేరేందుకు దేశ వ్యాప్తంగా పలువురు సామాజికవేత్తలు, బిసీ,ఎస్సీ,ఎస్టీ కులాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు ఉత్సాహంగా ఉన్నారు.ఈ దిశగా ఇప్పటికే,పలు రాష్ట్రాల నుంచి వ్యక్తిగతంగా ఫోన్ల ద్వారా కెసిఆర్ సంప్రదింపులు జరుపుతున్నారు. బిఆర్ఎస్‌లో పెద్ద సంఖ్యలో చేరేందుకు తమ తమ రాష్ట్రాల్లోకి తిరిగి వెళ్లి,క్షేత్ర స్థాయిలో తమ అనుచరులు శ్రేయోభిలాషులతో సమాలోచనలు జరిపి చేరికలకు పూర్వరంగాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. అధినేత కెసిఆర్ ఆదేశాల నుసారం బిఆర్ఎస్ పార్టీ జెండాను,అజెండాను వారివారి రాష్ట్రాలు, జిల్లాలు, నియోజకవర్గాల్లో తమ ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యాచరణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో గురువారం ≫2



# బిఎఫ్-7 వైరస్ పంజా

అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసిన ప్రధాని

మాస్క్, ఇతర కొవిడ్ నిబంధనలు పూర్తిగా పాటించాలని సూచన

దేశంలో 10 కొవిడ్ వేరియంట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** ప్రపంచంలోని కొన్నిదేశాల్లో పెరుగుతున్న వైరస్ ప్రభావం భారత్‌పైనా చూపిస్తుండటం, కొత్తకొత్త ఉపవేరియంట్లను గుర్తించడంతో వైద్యఆరోగ్యశాఖ కార్యాచరణపై ప్రధాని నరేంద్రమోడీ ఉన్నతస్థాయి ≫2

# అభివృద్ధి అంటే కురుకురే ప్యాకెట్లు పంచడం కాదు

### కేంద్రం ఇచ్చిన అదనపు సాయం ఏంఉంది?: మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, డిసెంబరు 22 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర అభివృద్ధిపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కళ్లుండి చూడలేని పరిస్థితిలో ఉన్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కె.తారకరామారావు అన్నారు. నగరం నలుమూలల అద్భుతంగా విస్తరిస్తూ అభివృద్ధి సాధిస్తుంటే చూసి ఓర్వలేక, అసత్యాలు మాట్లాడుతున్నారన్నారు. సొంత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక కిషన్‌రెడ్డి తత్తతర బిత్తర మాట్లాడి పరువు తీసుకోవడాన్ని ≫2

# జూన్ 4న జెఇఇ అడ్వాన్స్‌డ్

### ఏప్రిల్ 30 నుంచి మే 4 వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం.. షెడ్యూల్‌ను ప్రకటించిన ఐఐటి గువాహతి


**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీల్లోని బీటెక్ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) అడ్వాన్స్‌డ్-2022 పరీక్షను జూన్ 4న నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ఏప్రిల్ 30 నుంచి మే 4 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ఐఐటీ గువాహతి గురువారం ప్రకటించింది. ఫీజు చెల్లించడానికి మే 5వరకు అవకాశం కల్పించింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఐఐటీ గౌహతి గురువారం జారీ చేసింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ పేపర్-1 ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు.. పేపర్-2ను మధ్యాహ్నం 2.30 గంటల ≫2

# ఆందోళన వద్దు.. జాగ్రత్తగా ఉందాం

### సమీక్షలో ఆరోగ్య మంత్రి హరీష్



**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాత వార్త:** కరోనా కొత్త వేరియంట్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరోనా కొత్త వేరియంట్‌తో ఆందోళన లేకపోయినప్పటికీ అప్రమత్తంగాఉండాల్సిన అవసరం ≫2


For enquiry, call 1800 102 1800 | Visit www.marutisuzukitruevalue.com

*Terms and conditions apply. Black Glass Shade on the vehicle is due to the lighting effect. Creative Visualization. Images used are for illustration purposes only. Car colors may vary due to printing on paper.

**Hyderabad: Old Alwal,** Adarsha Autoworld, 7989000879 | **Secunderabad,** Autofin: 8885040011 | **Madhapur,** GEM: 9912458000 | **Kharmanghat,** Kalyani Motors: 9100102750 | **Himayatnagar,** Mithra: 9949213607 | **Medipally,** Mithra: 7799886249 | **Nacharam,** 7386780127 | **Somajiguda,** RKS: 9848866685 | **Malakpet,** 9866819121 | **Kushaiguda,** 7799779999 | **Kompally,** 9553395533 | **Bachupally,** Sai Service: 7331144960 | **Gachibowli,** Jayabheri Automotives: 7799758228 | Varun: 9581173737 | **Vanasthalipuram,** Varun: 7799900091 | **Begumpet,** 9052552525 | **Madhinaguda,** 9052225052 | **Habsiguda,** 9154903697 | **B.N.Reddy Nagar,** Varun: 9985611132 | **Serilingampally,** Pavan Motors: 7981789884 | **Shamshabad,** Adarsha Automotive: 9703492222 | **Trimulgherry,** Acer: 9154073240 **Karimnagar:** Adarsha Automotives: 7799784428 | Adarsha Autoworld: 7337442380 | Varun Motors: 9640248417 **Warangal:** Adarsha Auto World: 8121008962 | Adarsha Automotives: 8886236633 | Win Motors: 9160170946 **Nalgonda:** Pavan Motor: 8790902165 | **Nizamabad:** Varun Motor: 8886991662 | **Mahabubnagar:** Sri Jayarama Motor: 8096990091.



గురువారం పార్లమెంటులో ప్రసంగిస్తున్న కేంద్ర ఆరోగ్యమంత్రి మాండవీయ

# బిఎఫ్-7 వైరస్ పంజా

>> సమీక్ష నిర్వహించారు. ఒమిక్రాన్ ఉప వేరియంట్ బిఎఫ్7ను భారత్‌లో నాలుగు కేసులు గుర్తించడం, చైనాలో భారీ ఎత్తున కొవిడ్‌కేసులు పెరగడంతో భారత్‌లో మరింత అప్రమత్తం కావాలని ప్రధాని ఆదేశాలు జారీచేసారు. కొత్త ఉపవేరియంట్ వెలుగులోకి వచ్చిన రాష్ట్రాలతోపాటు పొరుగు రాష్ట్రాల్లోకూడా కట్టడి కార్యాచరన అమలుచేయాలని సూచించారు. గురువారం ప్రధాని వైద్యఆరోగ్యశాఖ అదికారులతో వర్చువల్ సమీక్షనిర్వహించారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని,భౌతిక దూరం పాటించాలని, జనసమూహాలు తగ్గించాలని, క్రిస్మస్, కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ఊరేగింపులు,ప్రదర్శనలకు అనుమతించకూడదని కొవిడ్‌ప్రమాణాలు పాటించేటట్లు రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేయాలని ప్రధానికోరినట్లు సమాచారం. ప్రభుత్వం ఇప్పటికే విదేశాలనుంచి వస్తున్నవారికి పరీక్షలునిర్వహిస్తున్నట్లు వైద్యఆరోగ్యశాఖమంత్రి మన్సుక్ మాండవీయ చెప్పారు. సమావేశంలో హోంమంత్రి అమిత్‌షా, ఆరోగ్యమంత్రి మాండవీయతోపాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు కూడా పాల్గొన్నారు. వచ్చే వారంరోజులపాటు క్వారంటైన్ విధానం, పరీక్షల ముమ్మరం చేయడం అనేవి కొనసాగించాలనిసూచించారు. గుజరాత్, ఒడిశాల్లో నాలుగుకేసులు వెలుగులోకి వచ్చినసంగతి తెలిసిందే. గుజరాత్‌లోని ఇద్దరు రోగులను హోం ఐసొలేషన్‌తోనే చికిత్సలునిర్వహించారు. వారుపూర్తిగా కోలుకున్నట్లు ప్రధానికి వివరించారు. మొత్తం పది కొవిడ్ వేరియంట్లు ప్రస్తుతం దేశంలో ఉన్నాయి. తాజాగా బిఎఫ్7 వాటిలోచేరింది.జన్యువిశ్లేషణ లతోపాటు విమానాశ్రయాల్లో పరీక్షలు కూడాప్రారంభించాలని ఆదేశాలు వెళ్లాయి. తాజాగా భారత్‌లో 185 కేసులు నమోదయ్యాయి. ఒక్కరోజులోనే 190 మంది కోలుకున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. గడచిన 24 గంటల్లో ఒక్కరుమాత్రమే మరణించినట్లు స్పష్టంచేసింది. చైనాలోకేసులు పెరుగుతున్నందున ఆదేశం నుంచి వచ్చే విమానసర్వీసులు నిలిపివేయాలని కూడా డిమాండ్ వచ్చింది. అయితే ఆప్రతిపాదన ఏదీ ప్రభుత్వపరిశీలనలో లేదని తర్వాత అదికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో కొవిడ్‌పరిస్థితిపై ఆరోగ్యశాఖ ఉన్నతాదికారులు ప్రధానమంత్రికి నివేదిక ఇచ్చారు.

**అన్ని ఎయిర్‌పోర్టుల్లో కొవిడ్ పరీక్షలు..**

దేశంలో కరోనా కొత్త వేరియంట్ బిఎఫ్7 కేసులు వెలుగుచూసిన నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. గురువారం నుంచి దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో కరోనా పరీక్షలు నిర్వహిస్తోంది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల నుంచి రాండమ్‌గా నమూనాలను సేకరించి వాటిని జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపే ఏర్పాట్లు చేసింది. బెంగళూరుతో పాటు దేశంలోని అన్ని ఎయిర్‌పోర్టుల్లో ఇప్పటికే స్క్రీనింగ్ టెస్టులు ప్రారంభమయ్యాయి. ఎయిర్‌పోర్టులోని ప్రయాణికులు తప్పనిసరిగా మాస్కు ధరించాలని కేంద్రం సూచిస్తోంది. కరోనా కొత్త వేరియంట్‌తో భయాపడాల్సిన పనిలేదని, కరోనాజాగ్రత్తలుపాటిస్తే సరిపోతుం దని స్పష్టం చేసింది. ప్రతివారం కరోనా సమక్ష సమావేశాలు నిర్వహించి పరిస్థితిని నిశితంగా గమనిస్తామని పేర్కొంది. కొత్త వేరియంట్ వెలుగుచూసినప్పటికీ దేశంలో గురువారం 185కరోనాకేసులు మాత్రమేనమోదయ్యాయి. వైరస్ కారణంగా ఒక్కరు ప్రాణా లు కోల్పోయారు. ప్రస్తుతం 3,402 యాక్టివ్ కేసులున్నాయి. దేశంలో ఇప్పటి రవకు 4.47 కోట్ల మంది వైరస్ బారినపడగా, 5.31 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.

# జూన్ 4న జెఇఇ అడ్వాన్స్‌డ్

>> నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించినప్పటికీ పరీక్ష తేదిల్లో ఎలాంటి మార్పు ఉండదని ఐఐటీ గౌహతి స్పష్టం చేసింది. విదేశాల్లోని విద్యార్థులైతే ఏప్రిల్ 24 నుంచి మే 4 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జేఈఈ మెయిన్‌ను రెండు విడతల్లో నిర్వహించనున్నారు. మొదటి సెషన్‌ను జనవరి 24 నుంచి 31 వరకు.. రెండో సెషన్‌ను ఏప్రిల్‌లో నిర్వహించనున్నారు.

# తీరు మార్చుకోండి!

>> చర్చలు జరిపిన దిగ్విజయ్‌సింగ్... వారిని మందలించారు. పార్టీలో జూనియర్, సీనియర్ అనే పంచాయతీ మంచిది కాదని హితవు పలికారు. పార్టీని రక్షించాల్సిన మీరే సమస్యగా మారితే ఎలా? ఏవైనా సమస్యలుంటే అధిష్ఠానం దృష్టికి తీసుకురావాలేగానీ మీడియా ముందు బహిర్గతం చేస్తే ఎలా? అని ఏఐసిసి దూత దిగ్విజయ్ సింగ్ సీనియర్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మూడు ప్రశ్నల అజెండాతో తన వద్దకు వచ్చిన నేతల్ని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌ను ఓడించడానికి మీ దగ్గర ఉన్న వ్యూహమేంటని ఆయన అడిగారు. పార్టీ బలోపేతానికి మీ పాత్రేంటీ? ఏం చేస్తున్నారని నిలదీశారు. అంతర్గత సమస్యలపై అభిప్రాయాలు చెప్పాలని కోరారు. ఎవరేం పని చేస్తున్నారో అధిష్ఠాన గమనిస్తుందని... ఇష్టమొచ్చినట్లు వ్యవహారిస్తే హైకమాండ్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

దిగ్విజయ్‌సింగ్‌తో భేటీ అనంతరం సిఎల్పీ నేత భట్టి విక్రమార్క గాంధీభవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. చాలా మంది సీనియర్ కాంగ్రెస్ నేతలకు తెలంగాణ రాష్ట్రంపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు. ఏ కాంగ్రెస్ నాయకుడు ఎప్పటి నుంచి ఉన్నారు. ఎవరెవరు ఎలా పనిచేస్తున్నారని అన్ని విషయాలు దిగ్విజయ్‌కు తెలుసునన్నారు. ఆయనతో సమకాలీన రాజకీయ,ఆర్థికపరమైన అంశాలు, సామాజిక అంశాలు చర్చించామన్నారు. దిగ్విజయ్‌సింగ్‌తో సమావేశం తర్వాత సీనియర్ల వైఖరిని కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఖండించారు. ఒరిజనల్,వలసదారులు అన్న వాదన తెరపైకి రావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్‌లో త్వరలోనే సమస్యలన్నీ సర్దుకుంటాయని ములుగు ఎమ్మెల్సీ సీతక్క అన్నారు. తమ రాజీనామాలను వెనక్కి తీసుకోలేదని ఆమె పేర్కొన్నారు. తామే నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్తలమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు లేరని కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి అన్నారు. కోవర్టు అనేది అపోహ మాత్రమేనని చెప్పారు. పార్టీని బలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. దిగ్విజయ్ సింగ్‌తో జానారెడ్డి భేటీ అయ్యారు. దిగ్విజయ్ సింగ్ అందరి అభిప్రాయాలు తీసుకున్నారని... అన్ని వివరాలు ఆయన చెప్తారని తెలిపారు. పార్టీలో ఎటువంటి గందరగోళం లేదని, రెండు,మూడు రోజుల్లో అందరూ కలిసిపోతారని స్పష్టం చేశారు.

అంతకు ముందు గాంధీ భవన్ వద్ద గందరగోళ పరిస్థితి నెలకొంది. కొందరు కాంగ్రెస్‌ను భ్రష్టు పట్టిస్తున్నారంటూ నాయకులపై ఓయు విద్యార్థి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే అనిల్ ఇటీవల పీసీసీని వ్యతిరేకిస్తున్న సీనియర్ నేతలపై తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దిగ్విజయ్‌సింగ్‌తో భేటీ అనంతరం గాంధీభవన్ నుంచి అనిల్ బయటకు వస్తున్న క్రమంలో ఆయనపై ఓయు విద్యార్థి నేతలు దాడికి యత్నించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఏం జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది. అక్కడే ఉన్న మల్లు రవి,ఇతర సీనియర్ నేతలు విద్యార్థులను అడ్డుకొని గొడవ సద్దుమణిగేలా చేశారు. ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నామని... అయినా,కమిటీల్లో తమకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని విద్యార్థి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సేవ్ కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలతో ఏఐసిసి సీనియర్ నేత దిగ్విజయ్‌సింగ్ వరుసగా భేటీ అయ్యారు.

పార్టీ పరిస్థితి,కమిటీల నియామకం,అసంతృప్తుల వాదనలు విన్నారు. బిఆర్ఎస్‌ను ఓడించేందుకు తమ దగ్గర ఉన్న వ్యూహం ఏమిటీ? పార్టీ బలోపేతం కోసం ఏ చేశారు. ఏం చేయబోతున్నారు. అంతర్గత సమస్యలపై అభిప్రాయాలు పరిష్కారం కోసం సలహాలు ఏంటనే వాటిపై పలు ప్రశ్నలు అడుగినట్లు తెలుస్తోంది. ఒక వైపు ప్రశ్నలు అడుగుతూనే మరోవైపు నేతలకు డిగ్గీ రాజా క్లాసులు తీసుకున్నట్లు సమాచారం. పార్టీలో జూనియర్,సీనియర్ పంచాయతీ ప్రస్తావనే ఉండొద్దని సూచించినట్లు గాంధీ భవన్ వర్గాల సమాచారం. ఎవరు ఏం చేస్తున్నారో హైకమాండ్ అంతా గమనిస్తుందని ఇష్టమొచ్చినట్లు వ్యవహారిస్తే సీరియస్ యాక్షన్ తప్పదని హెచ్చరించినట్లు తెలుస్తోంది.

# కురుకురే ప్యాకెట్లు పంచడం కాదు

>> అలవాటుగా మార్చుకున్నారంటూ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో హైదారాబాద్ నలువైపులా చరిత్రంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి జరుగుతుంటే కిషన్‌రెడ్డి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. హైదరాబాద్ నగరానికి ఒక్కపైసా అదనంగా తేలేని కేంద్ర మంత్రి, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న విస్తృతమైన అభివృద్ధిలో కేంద్ర వాట ఎంతో ప్రజలకు వివరిస్తే మంచిదని సూచించారు. అభివృద్ధి అంటే రైల్వే స్టేషన్‌లో మూడు లిఫ్టులను ప్రారంభించడం కాదని చురకలు అంటిచారు. వరదలతో అతలాకుతలం అయిన హైదరాబాద్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి నయాపైసా నిధులు తీసుకురాలేని నిస్సాహాయ మంత్రిగా కిషన్‌రెడ్డి చరిత్రంలో నిలిచిపోయారన్నారు. తెలంగాణ న్యాయంగా రావాల్సిన నిధులు, సంస్థలను సొంత రాష్ట్రం గురాజత్‌కు తరలించుకుపోయిన ప్రధానమంత్రిని ఇదేందని అడగలేని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సొమ్ము తింటూ నరేంద్రమోడి పాట పాడుతున్నారన్నారు. సొంత నియోజకవర్గం సికింద్రాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారులతోకి వచ్చిన మరుక్షణం నుంచే హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని దాని ఫలాలను నగర ప్రజలకు ఇప్పుడు అనుభవిస్తున్నారని చెప్పారు. ఏ ఒక్క ప్రాంతానికో ప్రాధాన్యత ఇవ్వకుండా అన్ని ప్రాంతాలను సమానంగా డెవలప్‌మెంట్ చేస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా తాము చేస్తున్న అభివృద్ధి పనులకు ఎస్ఆర్‌డిపి, ఎస్ఎన్‌డిపి, సిఆర్ఎంపి కార్యక్రమాలు, వైకుంఠదామాలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలే నిదర్శనం అన్నారు.

అభివృద్ధిలో రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతున్న హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థలను మెరుగుపరిచేందుకు ఎస్ఆర్‌డిపి ద్వారా రూ.5660.57 కోట్ల వ్యయంతో 47 పనులు చేపట్టామని, అందులో ఇప్పటి వరకు 32 పనులు పూర్తయ్యాయన్నారు. ఈ సంవత్సరం 11 పనులను పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చామన్నారు. వరద ముంపు లేకుండా ఉండడానికి 985.45 కోట్ల వ్యయంతో ఎస్ఎన్‌డిపి ద్వారా నగరం చుట్టు ఉన్న మున్సిపాలిటీల్లో 56 పనులు చేపట్టగా జిహెచ్ఎంసి పరిధిలో 35 పనులకు రూ.735 కోట్లతో చేపట్టడం జరిగిందన్నారు. పికెట్ నాలాపై నిర్మించిన బ్రిడ్జితో అనేక కాలనీలకు వరద ముప్పు తప్పిందన్నారు. ఎల్‌బినగర్ జోన్ 6628 పనులు, చార్మినార్ జోన్‌లో 12,426, ఖైరతాబాద్‌లో 7829, శేరిలింగంపల్లి జోన్‌లో 4556, కుకట్‌పల్లి జోన్‌లో 5159, సికింద్రాబాద్ జోన్‌లో 6517 పనులు చేపట్టామన్నారు.

తమ ప్రభుత్వం హైదరాబాద్‌లో మొదలుపెట్టిన అభివృద్ధి పనులకు అతి తక్కువ కాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. భవిష్యత్తుకు అనుగుణంగా నగరాన్ని నాలుగు దిక్కుల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు.

సిటీ విస్తరణలో పాటు ఉద్యోగ, ఉపాధి, అవకాశాలను కూడా కల్పిస్తున్నామన్నారు. ఐటి, పారిశ్రామిక,ఫార్మా, సర్వీసెస్ రంగాలను నగరంలోని అన్ని ఏర్పాటు చేస్తూ సమ్మిళిత అభివృద్ధిని కొనసాగిస్తున్నామన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పనికిమాలిన మాటలు బంద్ చేసిన హైదరాబాద్‌కు నిధులనుతీసుకుని రావాలని, ఒక్క రూపాయి కూడా ఇవ్వని మోడి ప్రభుత్వానికి, కిషన్‌రెడ్డికి తమను విమర్శించే అర్హత లేదన్నారు.

## వారం - వర్జ్యం

**23-12-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి మూల
అమావాస్య సా.04-10; మూల రా.02-48
వర్జ్యం రా.01-17 ల 02-48
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** ఎదురు చూస్తున్న శుభ సమాచారం అందుకుంటారు. గృహ యోగం.

**మిథునం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. ఆకస్మిక ధన లాభం.

**సింహం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. బ్యాంకులు రుణాలు తీరుస్తారు.

**కన్య:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**తుల:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. ప్రయాణాల్లో జాగ్రత్త.

**వృశ్చికం:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. కళాకారులకు సన్మాన యోగం.

**ధనుస్సు:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మకరం:** చిరు వ్యాపారులకు లాభం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**కుంభం:** విద్యార్థులకు శుభ యోగం. అకారణంగా ఆందోళన చెందుతారు.

**మీనం:** బ్యాంకు రుణాలు మంజూరు. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:22/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 552564
2nd Prize Rs.7000/- 78328
3rd Prize Rs.3500/-
17400 19548 22391 28367 33131
41966 42925 69559 83997 86902
4th Prize Rs.200/-
0053 0336 2465 2803 3689 3963 4011
4426 9646 9771
5th Prize Rs.100/-
0353 0662 2665 3579 4763 5451 6940
8831 8931 9971
6th Prize Rs.50/-
0087 2033 3383 4121 5410 6870 8854
0311 2046 3387 4149 5450 6888 9132
0394 2162 3499 4152 5460 7189 9395
0468 2252 3503 4312 5544 7244 9399
0572 2311 3530 4464 5648 7517 9422
0913 2422 3566 4505 5707 7591 9436
1123 2428 3637 4607 5717 7729 9527
1206 2437 3656 4615 5951 7831 9635
1208 2535 3672 4959 5970 7918 9717
1223 2820 3714 5028 6048 8092 9735
1336 2839 3753 5064 6068 8514
1546 2913 3758 5081 6214 8654
1677 2963 3883 5150 6388 8694
1716 3113 3891 5255 6640 8725
1920 3355 4103 5348 6813 8777

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 687492
2nd Prize Rs.7000/- 65882
3rd Prize Rs.3500/-
02574 11642 13599 23564 35642
59190 81103 90812 97312 98731
4th Prize Rs.200/-
0448 0695 1838 2752 3105 4674 7125
7991 8018 8606
5th Prize Rs.100/-
0052 3467 3590 5746 7109 7217 7267
8045 8250 8496
6th Prize Rs.50/-
0036 1655 3560 5070 6423 8055 9425
0053 1771 3616 5159 6564 8168 9432
0253 1936 3662 5326 6658 8322 9591
0355 2154 3845 5460 6804 8498 9610
0456 2232 3884 5496 6884 8577 9679
0464 2271 4251 5532 6892 8747 9694
0493 2278 4567 5626 7082 8819 9775
0528 2532 4598 5698 7159 8846 9854
0678 2594 4686 5791 7455 8911 9892
0830 2614 4691 5799 7571 9000 9893
1337 2755 4750 5957 7811 9046
1466 3003 4864 6050 7824 9076
1541 3024 4873 6330 7846 9113
1611 3165 4914 6336 8013 9218
1630 3343 4963 6379 8053 9356

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:22/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 216536
2nd Prize Rs.7000/- 63075
3rd Prize Rs.3500/-
35353 37982 46695 57086 61655
62671 72359 77092 79793 94628
4th Prize Rs.200/-
0258 1709 2798 5653 5813 6076 6419
7305 8003 8215
5th Prize Rs.100/-
0036 1405 2704 2752 3808 4453 7225
8028 9660 9696
6th Prize Rs.50/-
0043 1882 3307 5071 6457 7519 8558
0129 2024 3324 5090 6496 7714 8927
0173 2287 3429 5200 6599 7753 8954
0204 2302 3594 5235 6625 7804 9046
0477 2357 3677 5274 6645 7915 9313
0484 2537 3907 5290 6688 7948 9430
0526 2698 4003 5455 6763 8014 9445
0548 2769 4014 5469 6844 8086 9540
0631 2801 4239 5745 6867 8239 9581
0680 2874 4330 5868 6994 8323 9638
0978 2902 4360 5955 7005 8336
1084 2948 4425 6108 7010 8364
1348 3155 4485 6186 7025 8392
1424 3175 5017 6216 7126 8497
1649 3229 5031 6241 7349 8527

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 856145
2nd Prize Rs.7000/- 64560
3rd Prize Rs.3500/-
30746 50005 54764 60181 61362
80257 82999 92473 96543 99815
4th Prize Rs.200/-
1575 5148 5187 5837 6116 6961 7852
8034 8835 8848
5th Prize Rs.100/-
1029 1476 3733 4305 4534 4686 5719
6043 6620 6959
6th Prize Rs.50/-
0133 1437 3120 3950 5095 6911 7761
0170 1599 3163 4056 5136 7017 7839
0350 1838 3172 4153 5154 7053 7865
0385 1942 3240 4154 5206 7110 7932
0452 1975 3420 4277 5489 7276 8440
0480 2066 3464 4278 5887 7291 8509
0533 2080 3475 4285 6036 7296 8598
0550 2193 3485 4410 6170 7395 9733
0655 2357 3588 4443 6238 7407 9907
0791 2455 3638 4497 6309 7430 9928
1153 2562 3754 4521 6356 7453
1260 2657 3836 4562 6384 7454
1320 2730 3863 4805 6666 7472
1353 2891 3871 4868 6696 7518
1431 3005 3937 5044 6749 7743

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:22/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 297629
2nd Prize Rs.7000/- 81615
3rd Prize Rs.3500/-
12022 12355 17435 33085 47645
53891 57231 63016 78595 93421
4th Prize Rs.200/-
0437 0631 1311 2850 2942 4360 6049
6806 6878 9313
5th Prize Rs.100/-
1452 1505 1506 1751 4778 5219 5623
8627 8859 9419
6th Prize Rs.50/-
0038 0979 2856 4040 5767 7188 8793
0076 1001 2966 4406 5793 7196 8849
0097 1107 3005 4425 5964 7243 8887
0292 1402 3049 4588 6136 7345 9030
0528 1516 3229 4711 6181 7535 9064
0591 1637 3361 4720 6367 7942 9092
0608 1683 3436 4751 6464 8026 9366
0626 1690 3490 5066 6490 8104 9449
0701 2093 3583 5071 6525 8128 9800
0715 2278 3595 5116 6646 8189 9973
0736 2393 3611 5171 6773 8324
0817 2658 3855 5236 6857 8393
0861 2696 3885 5264 6911 8508
0904 2727 3892 5521 6944 8591
0934 2854 3935 5689 7041 8755

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 164386
2nd Prize Rs.7000/- 14453
3rd Prize Rs.3500/-
04344 21829 26122 29260 42425
43431 50544 70538 83948 84305
4th Prize Rs.200/-
0327 0734 2209 3390 4107 7592 8086
8386 8590 9500
5th Prize Rs.100/-
0458 0920 1471 6105 7537 7845 8368
8888 9296 9924
6th Prize Rs.50/-
0046 1305 2784 4445 6486 8110 9218
0075 1464 3295 5011 6500 8196 9305
0083 1650 3319 5029 6620 8311 9374
0380 1765 3423 5355 6686 8349 9447
0719 1835 3601 5357 6789 8417 9477
0826 1904 3810 5395 6854 8538 9521
0876 1935 3883 5465 6910 8556 9681
0877 1961 3893 5722 7031 8578 9810
1012 2258 3989 5793 7151 8664 9814
1038 2380 4100 5859 7195 8716 9900
1118 2385 4119 5864 7217 8883
1173 2518 4174 5945 7237 8983
1186 2571 4350 6345 7307 9048
1258 2641 4381 6396 7478 9083
1261 2741 4429 6433 7666 9151

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:22/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 388125
2nd Prize Rs.7000/- 99611
3rd Prize Rs.3500/-
03375 09355 13428 26325 46876
53999 58213 67926 77379 78094
4th Prize Rs.200/-
0113 1029 1888 2294 2353 3900 6394
7262 8350 8555
5th Prize Rs.100/-
0667 0869 2499 3081 5507 6097 8267
9117 9369 9571
6th Prize Rs.50/-
0091 1432 2511 4196 5796 7621 8941
0209 1507 2670 4218 5823 7668 9120
0224 1509 2736 4280 5891 7687 9153
0274 1543 2747 4417 6165 7928 9237
0319 1560 2773 4626 6346 8047 9442
0376 1783 2796 4724 6423 8088 9700
0386 1834 2808 4828 6537 8146 9706
0516 1873 3300 4860 6936 8163 9760
0575 1878 3534 4899 7020 8233 9967
0639 1994 3618 4906 7070 8300 9984
0808 2035 3642 4915 7288 8306
0828 2049 3735 5139 7316 8319
0994 2092 3747 5435 7322 8324
1234 2141 4177 5567 7462 8461
1384 2274 4191 5583 7469 8802

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 839926
2nd Prize Rs.7000/- 84926
3rd Prize Rs.3500/-
11011 18539 25220 26525 31410
65183 71473 84137 95621 97172
4th Prize Rs.200/-
0281 0400 0438 0516 0845 1985 3236
3518 5835 8278
5th Prize Rs.100/-
0074 0878 1939 3042 4093 5087 5756
5883 7593 9862
6th Prize Rs.50/-
0004 2294 4152 5174 6583 7955 9069
0223 2645 4172 5564 6715 8027 9103
0385 2732 4193 5609 6768 8095 9340
0598 2843 4232 5709 6779 8166 9384
0699 2889 4289 5712 6946 8227 9470
0844 2898 4381 5855 7053 8246 9499
0936 2993 4466 5866 7291 8344 9776
1000 3035 4496 5902 7312 8356 9784
1327 3167 4566 6137 7359 8364 9830
1412 3184 4633 6218 7470 8387 9868
1452 3227 4678 6223 7540 8450
1657 3332 4770 6268 7550 8505
1886 3428 4872 6275 7675 8783
2091 3631 4975 6373 7716 8843
2292 3782 5093 6420 7719 8957

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:22/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 453221
2nd Prize Rs.7000/- 26435
3rd Prize Rs.3500/-
03381 06701 08279 27290 28784
58569 76609 84447 84584 99062
4th Prize Rs.200/-
0631 1055 3337 4684 5719 5798 7238
7307 7785 9074
5th Prize Rs.100/-
0061 1309 2689 4019 6198 7250 7268
8638 8957 9849
6th Prize Rs.50/-
0002 1773 3797 4927 6200 7808 9357
0110 2224 3829 4946 6407 7837 9386
0112 2395 3843 5134 6556 7856 9505
0289 2399 3893 5147 6612 7863 9574
0315 2436 3999 5172 6696 7941 9667
0661 2454 4067 5264 6751 7947 9747
0728 2992 4313 5447 6861 7977 9792
0813 3028 4427 5534 7165 8204 9834
0816 3042 4494 5620 7179 8261 9907
1364 3088 4497 5682 7253 8642 9931
1369 3200 4630 5710 7339 8657
1398 3260 4729 5863 7420 8840
1644 3513 4766 5902 7516 9089
1699 3546 4782 6026 7599 9147
1746 3700 4836 6147 7684 9252

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 736305
2nd Prize Rs.7000/- 62846
3rd Prize Rs.3500/-
01284 07382 13698 15401 17375
21367 25129 58729 59521 62402
4th Prize Rs.200/-
0095 1072 1098 2150 2201 2410 5942
7436 7602 8902
5th Prize Rs.100/-
2380 3159 3938 5229 5259 5851 6599
7233 8997 9169
6th Prize Rs.50/-
0101 1177 2534 4530 6168 7359 8848
0235 1259 2544 4577 6230 7422 9091
0331 1339 2705 4612 6280 7495 9130
0377 1530 2848 4721 6567 7634 9150
0475 1557 2923 4871 6672 7682 9249
0478 1849 2985 4986 6754 7730 9440
0481 1862 3085 5042 6777 7746 9525
0547 1867 3206 5380 6794 7990 9855
0662 2025 3221 5635 6820 8035 9875
0926 2042 3340 5747 6844 8049 9895
0946 2061 3777 5894 6908 8120
0965 2157 4038 5935 6940 8160
0994 2200 4168 6040 6962 8309
1037 2239 4334 6084 7158 8407
1173 2292 4508 6089 7261 8434

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:22/12/22

SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 187722
2nd Prize Rs.7000/- 76804
3rd Prize Rs.3500/-
19630 21929 32503 43443 54530
65732 76221 87519 98100 98801
4th Prize Rs.200/-
1873 2747 5144 6063 6205 6229 6400
7381 7711 9964
5th Prize Rs.100/-
1940 2815 3274 3990 4099 4190 5079
7239 8987 9961
6th Prize Rs.50/-
0042 1390 3280 4404 5899 7721 9209
0084 1625 3428 4480 6340 7858 9292
0154 1815 3554 4955 6379 7863 9421
0191 1889 3564 4957 6425 7961 9432
0237 1896 3582 5034 6495 7982 9554
0346 1975 3720 5103 6688 8457 9667
0535 2294 3781 5242 6731 8466 9748
0580 2345 3857 5320 6778 8533 9833
0930 2464 3867 5335 6862 8588 9846
0960 2504 3918 5341 6970 8703 9894
1068 2699 4164 5399 7097 8875
1077 2700 4242 5458 7124 8878
1155 2821 4279 5697 7153 9066
1253 3123 4335 5780 7486 9101
1378 3170 4391 5839 7687 9114

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 218395
2nd Prize Rs.7000/- 53969
3rd Prize Rs.3500/-
18113 29683 31366 42980 53592
64597 75380 75844 86930 97977
4th Prize Rs.200/-
1497 1851 3471 5744 6412 6530 7442
7861 8447 9692
5th Prize Rs.100/-
0921 1923 2375 2514 3220 4074 5042
6697 6994 7265
6th Prize Rs.50/-
0030 1514 3336 4606 5454 7571 8912
0112 1585 3526 4622 5477 7712 9055
0196 1998 3554 4636 5584 7771 9134
0292 2199 3635 4672 5827 7839 9213
0306 2200 3758 4681 6073 7884 9352
0673 2270 3979 4685 6289 8048 9393
0712 2376 3990 4848 6569 8347 9483
0811 2763 4197 4886 6618 8404 9522
0918 2867 4270 5052 6648 8483 9579
0966 2937 4344 5069 6910 8487 9967
1014 3017 4415 5115 6928 8531
1057 3129 4428 5262 6962 8579
1163 3164 4530 5305 7337 8581
1233 3243 4535 5350 7431 8622
1291 3257 4548 5386 7535 8788

# టిడిపి రాజకీయాలు ఇక్కడ చెల్లవు

## తెలంగాణ చంద్రుడు కెసిఆర్ ఒక్కరే: కవిత



**నిజామాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తెలంగాణలో మళ్లీ రాజకీయాలు చేద్దామన్న ఆలోచనలు చేస్తున్నారని, ఇక్కడి ప్రజలు ఆయనను తిరస్కరించారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. నిజామాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల బాగును కోరని చంద్రబాబను ప్రజలు అంగీకరించరని, ఆకాశంలో ఎన్ని చుక్కలు ఉన్నా చందమామ ఒక్కటే ఉన్నట్లు తెలంగా ణలో కేసిఆర్ ఒక్కడే చంద్రుడని ఆమె అన్నారు. పాలు, పెరుగు ఉత్పత్తులపై జీఎస్టీ వేస్తూ కార్పొరేట్ సంస్థలు తీసుకున్న 19 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను కేంద్ర ప్రభుత్వం మాఫీ చేయడం దుర్మార్గమని ఆరోపించారు. విదేశాల నుంచి నల్లధనం తెస్తానన్న ప్రధాని మోడీ ఇంకా ఏం చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. రైతుల అప్పులను వడ్డీతో వసూలు చేస్తున్న దుర్మార్గకేంద్రాన్ని గద్దె దింపాలని ఆమె పిలుపునిచ్చారు. దేశ సంపద విదేశాలకు తరలుతుంటే జమ్మీదార్లు, చౌకీదార్లమని చెప్పుకునే బిజెపీ నేతలు నిద్రపోతున్నారని ఎద్దేవా చేశారు. బిజెపీ రైతు వ్యతిరేక పార్టీ అనేది ఇప్పటికే రుజువైందన్నారు. పంజాబ్ ఎన్నికల్లో పంజాబ్ ఎన్నికల్లో క్షమాపణలు చెప్పాల్సిన దౌర్భాగ్యం మోడీకి ఎందుకు వచ్చిందని ఆమె ప్రశ్నించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద తెలంగాణలో నిర్మిస్తున్న కల్లాల నిధులను వెనక్కి ఇవ్వాలని కోరడం దుర్మార్గమైన చర్యగా ఆమె అభివర్ణించారు. అందుకే రైతు వ్యతిరేక బిజెపీకి వ్యతిరేకంగా శుక్రవారం చేపట్టే రైతు ధర్నాను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. బిజెపీ పాలిత ప్రాంతాల్లో చేపలను ఎండబెట్టుకునే కల్లాల నిర్మాణానికి పూర్తి స్థాయిలో నిధులు ఇచ్చారని, కేంద్రం ద్వందనీతిని అవలంభించడం సరికాదని ఆమె అన్నారు. తెలంగాణలో ప్రతి నరగామం నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న ఘనత తమదేనన్నారు. కేంనరద ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తాము నిర్వహిస్తున్న ఉద్యమాలకు రైతులు, ప్రజలు పూర్తి స్థాయిలో మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. బిజెపీ నేతలు ఉద్దేశ్యపూర్వకంగా బిఆర్ఎస్‌పై నిందలు మోపుతున్నారని, కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పి బయపట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బిజెపీ చర్యలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. బిజెపీ నేతలు తెలంగాణకు పట్టిన చీడపురుగులని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఆర్మూరు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి విమర్శించారు, కేసీఆర్ కుటుంబంపై అనవసర విమర్శలు ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి అరవింద్, సంజయ్‌లకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఈడీ దాడులు, కేసులకు భయపడేది లేదని, ఎర్రకోటపై బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. కేసీఆర్‌తో పెట్టుకుంటే మాడి మసైపోతారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు వంద సీట్లు ఖాయమని ఆయన అన్నారు.



గురువారం చెన్నై ఎయిర్‌పోర్టులో మాస్కులు ధరించిన ప్రయాణికులు

# ఆందోళన వద్దు.. జాగ్రత్తగా ఉందాం

>> ఉందని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రపంచంలో కరోనా కొత్త వేరియంట్ నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి హరీష్ రావు గురువారం జూమ్ మీటింగ్‌ను నిర్వహించారు. సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు, డీఎంఈ రమేష్‌రెడ్డి, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎండీ చంద్రశేఖర్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోని వారు వెంటనే తీసుకోవాలని మంత్రి సూచించారు. బూస్టర్ డోసు తీసుకోవల్సిన వారు కూడా డోసు తీసుకోవాలన్నారు. చైనా సహా పలు దేశాల్లో కరోనా వైరస్ వ్యాప్తి పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సూచనలు అనుసరించి కోవిడ్ సన్నద్ధతపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. వివిధ దేశాల్లో, వివిధ రాష్ట్రాల్లో కరోనా ఒమిక్రాన్ వేరియంట్ బీఎఫ్7 వ్యాప్తి, ప్రభావం గురించి అధికారులు మంత్రికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ నియంత్రణకు సర్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురి కావద్దన్నారు. సీఎం దిశా నిర్దేశంతో తెలంగాణ రాష్ట్రం కరోనాను విజయవంతంగా ఎదుర్కొందన్నారు. కరోనాను ఎదుర్కొనే రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ముందుందన్నారు. కరోనా వ్యాప్తి తెలంగాణ రాష్ట్రంలో లేనప్పటికీ ముందు జాగ్రత్తగా అన్ని చెక్ చేసుకోవాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు. మానవ వనరులు, మందులు, ఆక్సిజన్, ఐసీయూ పడకలు అన్ని కూడా పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉంచాలని అధికారులను మంత్రి హరీష్ రావు ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు పాజిటివ్ వచ్చిన శాంపిల్స్‌ని జీనోమ్ సీక్వెన్స్ కోసం గాంధీ ఆసుపత్రికి పంపాలని, ఎయిర్ పోర్టులో స్క్రీనింగ్ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

# కృష్ణ, గుంటూరు నేతల భేటీ

>> ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా,గుంటూరు జిల్లాలకు చెందిన పలువురు బీసీ కులాల నేతలు,రాజకీయ నాయకులు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో భేటీ అయ్యారు. కృష్ణా జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల మాజీ చైర్మన్,బిసిఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅధ్యక్షుడు గురిపర్తి రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బీసీ కుల సంఘాల నేతలు కెసిఆర్‌తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. తాము బిఆర్ఎస్‌లో చేరడానికి అవకాశం ఇవ్వాలని తమ సంసిద్ధతను అధినేత ముందు వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ దార్శనికతతో తెలంగాణను ప్రగతి పథంలో నడిపిస్తున్న తీరు,ఎస్టీ,ఎస్సీ,బీసీ వర్గాల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం వారు అమలు చేస్తున్న పథకాలు,అది సాధిస్తున్న ఘన విజయాలు,ఆంధ్రా ప్రజలనే కాకుండా యావత్ దేశ ప్రజలను ఆకర్శిస్తున్నాయని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తెలంగాణ తరహాలో ఆంధ్రప్రదేశ్‌ను కూడా ప్రగతి పథంలో నడిపించగల సత్తా సిఎం కెసిఆర్‌కు ఉన్నదని తాము భావిస్తున్నామన్నారు. తెలంగాణలోని కెసిఆర్ పాలన,ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బడుగు బలహీన వర్గాల్లో ఒక కొత్త ఆశను రేకిస్తున్నాయన్నారు.

ఈ నేపథ్యంలో తమకూ అవకాశమిస్తే ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలు,నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తమ భేటీలో వారు అధినేతకు వివరించారు. కాగా, వారి ప్రతిపాదనకు బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్‌తో పాటు ఏపీ పద్మశాలీల సంఘం రాష్ట్ర నాయకులు దివి కోటేశ్వరరావు, వి.మల్లేశ్వరరావు, సామాజికవేత్త తోటకూర కోటేశ్వరరావు, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు,బీసీ సంఘం నేత రామనాథం అంజన్‌రావు, ఇంకా పలువురు బీసీ సంఘాల నేతలు సిఎం కెసిఆర్‌తో సమావేశమైన వారిలో ఉన్నారు.

# ప్రైవేటు రంగంలో 75% స్థానికులకే ఉపాధి

## వచ్చే యేడాది నుంచే ప్రారంభిస్తామన్న జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్



**రాంచి, డిసెంబరు 22:** రాజ్యాంగ వ్యతిరేకంగా పేర్కొంటూ జార్ఖండ్ ప్రభుత్వం చేపట్టిన నియామక విధానాలను రాష్ట్ర హైకోర్టు రద్దు చేయడంతో హేమంత్ సోరెన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఇపుడు ప్రైవేటు రంగ ఉద్యోగాల్లో 75శాతం స్థానిక యువతకే కేటాయించాలన్న రిజర్వేషన్‌ను వచ్చే యేడాది జనవరినుంచి అమలుచేసేందుకు నిర్ణయించింది. కార్మికమంత్రి సత్యానంద్ భోక్తా మాట్లాడుతూ కొత్త పాలసీని కొత్తసంవత్సరంనుంచే అమలుచేస్తామని, జార్ఖండ్ రాష్ట్ర స్థానిక అభ్యర్థులకుప్రైవేటురంగంలో ఉపాధి బిల్లు 2021ని గత ఏడాది సెప్టెంబరులోనే అసెంబ్లీ ఆమోదించిందని, ఈ బిల్లుప్రకారం 75శాతం రిజర్వేషన్లు స్థానికులకే పాటిస్తారని, నెలవారీ ఉద్యోగాలు ప్రైవేటురంగంలో 40వేల వరకూ ఉండాలని కూడా నిర్దేశించినట్లు తెలిపారు. స్థానిక అభ్యర్థులకు ఉపాధి కల్పించేక్రమంలో ఒంటరిజీవితంతో ఉన్నవారు, నిరాశ్రయులకు, వికలాంగులకు ప్రాధాన్యం ఉంటుందని సంబంధిత జిల్లా ఇతర సంస్థల్లో ఈ రిజర్వేషన్ల అమలుబాధ్యతను జిల్లా అదికారులకు అప్పటిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కమిటీలో అధికారితోపాటు స్థానిక ఎమ్మెల్యే, డిడిసి, సర్కిల్ అధికారులు ఉంటారని కార్మికసంస్థ ఏర్పాటుచేస్తున్న కొత్తపోర్టల్‌లో కంపెనీలు రిజిస్ట్రేషన్‌చేసుకున్న వెంటనే ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ముందు జార్ఖండ్‌లో కొనసాగుతున్న కంపెనీలన్నీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పోర్టల్‌లో రిజిస్టరుకావాలని ఆతర్వాతనే ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఎలాంటి పైరవీలు, దళారులకు తావులేకుండా చూడాలని లేనిపక్షంలో స్థానిక యువత ఉద్యోగం రాక ఎంతో ఇబ్బందిపడతారని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివిన యువతకు ప్రాధాన్యం, స్థానిక యువతకు వయోపరిమితి పెంపు వంటివి కూడా పరిశీలనచేస్తున్నట్లు సిఎం హేమంత్‌సోరెన్ చెప్పారు. మూడు, నాలుగోతరగతి ఉద్యోగాలు పొందేవారికి ఎలాంటిరుసుం కూడా వసూలుచేయడంలేదు. ప్రత్యేకరాష్ట్రంకోసం పోరాడిన ఉద్యమం తరహాలోనే ఇపుడు స్థానికులకే 75శాతం రిజర్వేషన్లు కూడా కొనసాగాలని ఆయన పేర్కొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-6

ప్రాథమిక ప్రకటన

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ), నాగర్‌కర్నూల్ జిల్లా

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

G2/1440/2022 తేది: 17.11.2022

Gaz. No.210/22

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలములోని వెంకటాపూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.3.291/2 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-63 నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 3.291/2 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్-63 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము : వెంకటాపూర్ మండలం : కల్వకుర్తి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్.డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ అరువది/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు పేర్లు | చెట్లు సంఖ్య | నిర్మాణములు వర్ణము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 35 | పట్టా | మెట్ట | 0.27 | ఓ.సంతోష్ కుమార్ రెడ్డి తండ్రి: రాంచంద్రారెడ్డి (0.26) ఐందేల లక్ష్మారెడ్డి తండ్రి: వెంకటరెడ్డి ఐందేల కిష్టారెడ్డి తండ్రి: రాంచంద్రారెడ్డి | 27 | 36 | 34 | 26 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 34 | పట్టా | మెట్ట | 0.04 | ఐందేల పారిజాతమ్మ భర్త: రాంచంద్రారెడ్డి (0.04) ఐందేల శివకుమార్ రెడ్డి తండ్రి: లక్ష్మారెడ్డి | 28 | 33 | 32 | 35 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 33 | పట్టా | మెట్ట | 1.13 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 36 | పట్టా | మెట్ట | 0.16 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 65 | పట్టా | మెట్ట | 0.27 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 64 | పట్టా | మెట్ట | 0.03 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 62 | పట్టా | మెట్ట | 0.19 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 3.29 | | | | | | | | | |

[illegible]

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే.) (FAC), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్ సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR.RO.NO: 1029/LA/PP/Advt/Pub/2022-23


# రాజకీయాల్లో భీష్ముడు వెంకటస్వామి

## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, మాజీ ఎంపి వివేక్, మాజీ మంత్రి వినోద్,

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 22, ప్రభాతవార్త:** భారత రాజకీయాల్లో భీష్ముడు దివంగత మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి(కాకా) అని తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఆయన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమైనవని పేర్కొన్నారు. గురువారం రాత్రి బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ప్రాంగణంలో జి.వెంకటస్వామి(కాకా) 9వ వర్ధంతిని పురస్కరించుకుని జరిగిన గోల్డెన్‌జూబ్లి ఉత్సవాల కార్యక్రమం జరిగింది. ముందుగా వక్తలంతా కలిసి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ వెంకటస్వామి కేంద్రమంత్రిగా కార్మిక, బడుడువర్గాలకు చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదన్నారు. పేదవర్గాలకు విద్యను చేరువ చేయడంలో కాకా చేసిన కృషి కొనియాడదగినదన్నారు. అంబేద్కర్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. తన కొత్త రాష్ట్రం తెలంగాణకు నియామకం అయిన సమయంలో ఎలా నిర్వహిస్తారని ప్రస్తావించారని, తాను గైనాకాలజిస్ట్ అని కొత్తగా జన్మించినా మేనేజ్ చేస్తానని చెప్పానని, ఆ తర్వాత జరిగిన పరిణామాల ఫలితంగా తనకే కేంద్ర ప్రభుత్వం పుదుచ్చేరీ రాష్ట్రానికి లెఫ్టినెంట్ జనరల్‌గా అదనపు బాధ్యతలను అప్పగించిన తర్వాత కవల పిల్లలు జన్మిస్తే కూడా మేనేజ్ చేసే సత్తా తనకు ఉందని గుర్తు చేశానని అన్నారు. తాను ఉదయం ఢిల్లీలో టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొనే కార్యక్రమంలో ఉన్నానని, కాని ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రయత్నిస్తే మొదటి ఫ్లైట్ మిస్ అయిందని, నెక్స్ట్ ఫ్లైట్ 5.30కు ఉండగా తన భద్రతాధికారి(ఏడీసీ) ఏయిర్‌పోర్టు అధికారులతో సంప్రదింపులు జరిపడం మూలంగా సరైన సమయంలో ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వీలైందని అన్నారు. . బిజెపి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మురళీధర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం నుంచి తెలంగాణ సాధించే వరకు వెంకటస్వామి మనస్సులో ఎప్పుడు విద్యాభివృద్ధికి ఏదో తపన పడుతుండేవారని, అందులో భాగంగానే డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలను స్థాపించడం చరిత్రలో నిలిచి ఉంటుందన్నారు. ప్రజల మనిషిగా వెంకటస్వామి పేరును సంపాదించి విద్యాభివృద్ధికి ఎంతో కృషిచేశారన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-6

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా

ప్రాథమిక ప్రకటన

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

G2/1453/2022 తేది: 17.11.2022.

గజిట్ నం. 207/22

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలములోని ఎల్లికల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.2.00 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ 82 నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 2.00 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ 82 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము : ఎల్లికల్ మండలం : కల్వకుర్తి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్.డి. నెం. | పట్టా/ ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ అరువది /తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు పేర్లు | చెట్లు సంఖ్య | నిర్మాణములు వర్ణము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 327 | పట్టా | మెట్ట | 0.16 | [illegible] | 322 | 338 | 328 | 390 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 338 | పట్టా | మెట్ట | 0.16 | [illegible] | 327 | 339 | 337 | 340 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 326 | పట్టా | మెట్ట | 1.08 | [illegible] | 325 | 328 | 327 | 322 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 2.00 | | | | | | | | | |

[illegible]

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే.) (FAC) యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్ సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.NO: 1042/LA/PP/Advt/Pub/2022-23


# ఖైరతాబాద్ ఆర్టీఎకు పవన్‌కల్యాణ్

## ఒకేసారి ఆరు వాహనాలకు రిజిస్ట్రేషన్



**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కల్యాణ్ గురువారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయానికి వచ్చారు. జనసేన వాహనాల రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీఏ అధికారులను కలిశారు. ఈ సందర్భంగా ఆరు వాహనాలకు పవన్‌కల్యాణ్ రిజిస్ట్రేషన్ చేయించారు. ఇందుకోసం వారం క్రితమే స్లాట్ బుక్ చేసుకున్నారు. రెండు స్కార్పియో వాహనాలు, ఒక టయోటా వెల్ఫేయిర్, ఒక జీప్, ఒక బెంజ్, ఒక చిన్నతరహా వాహనాలకు రిజిస్ట్రే షన్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా అధికారులు పవన్ ఫొటో, సంతకాలను అధికారులు దగ్గరుండి తీసుకున్నారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# నటి జయప్రదపై నాన్‌బెయిలబుల్ వారంట్

**బరేలీ, డిసెంబరు 22:** మాజీ ఎంపి, సినీనటి జయప్రదకు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రత్యేక న్యాయస్థానం నాన్‌బెయిలెబుల్ వారెంట్ జారీ చేసింది. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిచారని ఆమెపై రెండు కేసులు నమోదయ్యాయి. ఎంపీలు, ఎమ్మెల్యేలపై కేసుల విచారణకు ఏర్పాటైన రాంపూర్‌లోని ప్రత్యేక న్యాయస్థానం వాటిపై విచారణ జరిపింది. ఈ కేసుల విచారణకు ఆమె వరుసగా హాజరు కాకపోవడంతో ఎన్‌బిడబ్ల్యూ జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 9కి వాయిదా వేసింది. 2019 ఏప్రిల్ 18న పిపారియామిశ్రా గ్రామంలో జరిగిన బహిరంగసభకు సంబంధించిన వీడియోను నిఘా బృందం ఇన్‌చార్జ్ కుల్దీప్ భట్నాగర్ నమోదు చేశారు.

అలాగే స్వర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నూర్‌పూర్ గ్రామంలో రోడ్డు ప్రారంభోత్సవానికి సంబంధించిన వీడియో వైరల్ కావడంతో 2019 ఏప్రిల్ 19న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి నీరజ్‌కుమార్ మరో కేసును జయప్రద మీద నమోదు చేశారు. ఆ ఎన్నికల్లో రాంపూర్ నుంచి పోటీ చేసిన జయప్రద సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి ఆజంఖాన్ చేతిలో లక్ష ఓట్ల తేడాతో ఓడిపోయారు. గతంలో సమాజ్‌వాదీ పార్టీ తరఫున రాంపూర్ నుంచి ఎన్నికైన జయప్రద 2019 ఎన్నికలకు ముందు బిజెపిలో చేరారు.



# వారాల ఆనంద్, మధురాంతకం నరేంద్రలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు



వారాల ఆనంద్



మధురాంతకం నరేంద్ర

**న్యూఢిల్లీ, డిసెం బరు 22:** ఇద్దరు తెలుగు కవులను కేంద్ర సాహిత్య అకాడమీ అవా ర్డులు వరించాయి. 2022 ఏడాదికి 23 భాషల్లో రచయి తలు, కవులకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. సుప్రసిద్ధ ఉర్దూ కవి గుల్జార్ రాసిన గ్రీన్ పోయెమ్స్‌ని 'ఆకుపచ్చ కవితలు' పేరుతో తెలుగులోకి అనువాదం చేసినందుకు వారాల ఆనంద్‌కు సాహిత్య అకాడమీ అవార్డును ప్రకటించారు. ఇందులోని 58 కవితలు ప్రకృతికి సంబంధించినవే. మనిషి, ప్రకృతి మధ్య అనుబంధాన్ని ఈ కవితల్లో ఎంతో సూటిగా వ్యక్తం చేశారు. అలాగే మధురాంతకం నరేంద్ర రాసిన మనోధర్మపరాగం నవలకు ఈ అవార్డు లభించింది. 2023, మార్చి 11న ఈ అవార్డును కేంద్రం అందజేస్తుంది. ఈ అవార్డు కింద తామ్ర ఫలకం, రూ.50 వేల నగదును అందజేస్తారు.

# ఇప్పటి వరకూ 19.68 శాతం సాగైన యాసంగి

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో ఇప్పటి వరకూ 19.68 శాతం మేర సాగైంది. ఈ మేరకు దీనికి సంబంధించి వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి వీటి వివరాలతో నివేదికను గురువారం సమర్పించింది. ఈ నివేదికలోని వివరాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగ సాధారణ సాగు విస్తీర్ణం 47,85,513 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 9,41,937 ఎకరాల్లో విత్తడం జరిగింది. గత ఏడాది ఇదే సమయానికి 9,78,773 ఎకరాల్లో యాసంగి సాగైంది. కాగా వరి, మొక్కజొన్న, కంది తదితర ఆహారధాన్యాల విస్తీర్ణం 43,29,909 కాగా, 15.87 శాతం మేర 6,87,226 ఎకరాల్లో సాగు చేశారు.

వీటిలో ప్రధానంగా వరి పంట విషయానికి వస్తే కేవలం 2.52 శాతం మేర మాత్రమే నాట్లు పడ్డాయి. రాష్ట్రం మొత్తం మీద వరి సాధారణ విస్తీర్ణం 33,53,921 ఎకరాలు కాగా ఇంత వరకూ 84,577 ఎకరాల్లోనే నాట్లు వేశారు. అలాగే మొక్కజొన్న 2,14,864 ఎకరాల్లోను, శనగలు 3,04,964 ఎకరాల్లో, 1,87,097 ఎకరాల్లో వేరుశనగ వేశారు. అదేవిధంగా యాసంగి సాగులో రాష్ట్రంలోనే అత్యధికంగా 101.93 శాతంతో ఆదిలాబాద్ జిల్లా అగ్రస్థానంలో ఉండగా, అత్యల్పంగా సిరిసిల్లా జిల్లాలో 0.77 శాతం మేర మాత్రమే సాగైంది.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-6

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా

ప్రాథమిక ప్రకటన

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

G2/1452/2022 తేది: 17.11.2022.

గజిట్ నం. 208/22

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలములోని ఎల్లికల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.10 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ 79 నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 0.10 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ 79 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము : ఎల్లికల్ మండలం : కల్వకుర్తి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్. డి. నెం. | పట్టా/ ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ అరువది /తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు పేర్లు | చెట్లు సంఖ్య | నిర్మాణములు వర్ణము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 231 | పట్టా | మెట్ట | 0.05 | లింగం తిరుపతమ్మ భర్త : జంగయ్య(0.05) సంపతి రామోదరరెడ్డి తండ్రి: జంగారెడ్డి సంపతి రాంచంద్రారెడ్డి తండ్రి: జంగారెడ్డి లింగం శివయ్య తండ్రి: జంగయ్య | 232 | 237 | 245 | 251 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 230 | పట్టా | మెట్ట | 0.04 | చెన్నయ్య తండ్రి : [illegible] | 232 | 235 | 136 | 141 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 248 | పట్టా | మెట్ట | 0.01 | [illegible] | 247 | 249 | 238 | 237 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 0.10 | | | | | | | | | |

[illegible]

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే.) (FAC) యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్ సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.NO: 1041/LA/PP/Advt/Pub/2022-23



తెలంగాణ ప్రభుత్వం
ఫారం-6

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా

ప్రాథమిక ప్రకటన

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

G2/1447/2022 తేది: 17.11.2022.

గజిట్ నం. 202/22

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలములోని వెంకటాపూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.16 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ 62 నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 0.16 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ 62 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము : వెంకటాపూర్ మండలం : కల్వకుర్తి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్.డి. నెం. | పట్టా/ ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ అరువది /తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు పేర్లు | చెట్లు సంఖ్య | నిర్మాణములు వర్ణము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 174 | పట్టా | మెట్ట | 0.16 | [illegible] | 173 | 171 | 6 | లేవు | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 0.16 | | | | | | | | | |

[illegible]

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే.) (FAC) యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్ సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.NO: 1036/LA/PP/Advt/Pub/2022-23


## సంతోష్, తుషార్, జగ్గుస్వామిలకు

# హైకోర్టులో మరోసారి ఊరట

## సిట్ నోటీసులపై 30 వరకు స్టే పొడిగింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 22:** ఫాంహౌస్ కేసులో ఆరోపణలు ఎదుర్కొం టున్న బిఎల్ సంతోస్, తుషార్,జగ్గుస్వామి,అడ్వకేట్ బి.శ్రీని వాస్‌కు హైకోర్టులో మరోసారి ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి సిట్ జారీ చేసిన సిఆర్‌పీసీ 41ఏ నోటీసులపై స్టే 30వ తేదీ వరకు పొడగించింది. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 30వ తేదీ వరకు వాయిదా వేసింది. ఫాహౌస్ కేసులో బిఎల్ సంతోష్, జగ్గుస్వామి, తుషార్, అడ్వకేట్ బి.శ్రీనివాస్‌ను విచారించాల్సిన అవసరం ఉందంటూ సిట్ వారికి 41ఏ సిఆర్‌పిసి నోటీసులు దాఖలు చేసింది. అయితే వాటిని రద్దు చేయాలంటూ వారు హైకోర్టును ఆశ్రయించారు. పిటీషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం నవంబర్ 25న బిఎల్ సంతోష్‌కు జారీ చేసిన నోటీసులపై స్టే విధించింది. ఆ తర్వాత జగ్గుస్వామి, శ్రీనివాస్‌లకు ఊరట నిచ్చింది. లుకౌట్ నోటీసులను కూడా నిలిపివేసింది. డిసెంబర్ 14న సిట్ నోటీసులపై విధించిన స్టేను ఈనెల 22వ తేదీ వరకు పొడిగించింది. తాజాగా పిటీషన్‌పై మరోసారి విచారణ జరిపిన న్యాయస్థానం 30వ తేదీ వరకు స్టే పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-8

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 22:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 8 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,261 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5147 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,22,420 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.

వార్త

నిజమైన స్నేహితుడు చక్కటి ఆరోగ్యం వంటివాడు. ఆరోగ్యాన్ని కోల్పోతే కాని, దాని విలువ మనకు తెలిసిరాదు.

–చార్లెస్ కాలెబ్ కాల్టన్

# పంపిణీ వ్యవస్థను కాపాడండి!

రోజామొక్కకు ముళ్లు, మొగ్గలు రెండూ ఉంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది.ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. అలాగే ప్రతి పనికి ఎన్నో కోణాలు ఉంటాయి. ప్రతిమాటకు ఎన్నో అర్థాలుఉంటాయి. పాలకులు చేసే చట్టాలకు, పెట్టే నిబంధనలవల్ల లాభపడేవారు ఎందరో ఉంటారు. నష్టపోయేవారు ఉంటారు. విశాల హృదయంతో చూడగలిగితే కొంతవరకైనా వాస్తవాలకు దగ్గరగా పోగలుగుతాం.ప్రజాసంక్షేమం కోసం ఎన్నోచట్టాలు చేసినా,మరెన్నో కార్యక్రమాలు చేపట్టినా ఇంకెన్ని ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారంచుట్టినా అందులో మంచి,చెడు రెండూఉంటాయి. తెలుగు రాష్ట్రాల్లో పెద్దఎత్తున నిర్మించిన, నిర్మితమవుతున్న నీటి ప్రాజెక్టుల విషయం పరిశీలించినా ఈ వాస్తవాలు వెలుగుచూస్తాయి. లక్షలాది ఎకరాల బీడుభూములకు నీరు అందించి సస్యశ్యామలం చేసే బృహత్తర పథకాలు ఇవి. అందులో మరోవాదనకు తావు లేదు. ఇదే సమయంలో వేలాది కుటుంబాలు ముంపునకు గురై ఉన్నఊరిని వదిలిపోవాల్సి రావచ్చు. మరొకపక్క వందలాది కోట్ల రూపాయల ప్రజాధనం దళారుల జేబుల్లోకి పోవచ్చు. ఎక్కడ అభివృద్ధి ఉంటుందో అక్కడ ఏదో ఒక రూపంలో అవినీతి కూడా చేరుకుంటుంది. అయితే అభివృద్ధి ముందుకు గుంజుతుంటే అవినీతి వెనక్కి లాగుతుంటుంది. ప్రతి పథకంలోనూ ఇవన్నీ చోటు చేసుకుంటూనే ఉంటాయి. సంక్షేమ పథకాల్లో అత్యంత ప్రధానమైంది, కీలకమైంది బియ్యంపథకాన్ని పేర్కొనవచ్చు. ఈ పథకం లో యేటాకోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నమాట వాస్తవమే. కొన్ని ప్రాంతాల్లో దళారులకు మరికొందరి రైస్‌మిల్లర్లకు డీలర్లకు కల్పతరువుగా మారిన సంగతి కూడా నిజమే. కానీ అదే సమయంలో అర్థాకలితో అల్లాడుతున్న కోట్లాది మంది నిరుపేదల ఆకలి తీర్చుతున్న విషయం కూడా కాదనలేని వాస్తవం.అందుకే ఏ ప్రాజెక్టు నిర్మాణమైనా, ఏ సంక్షేమ పథకాలు అయినా ఏమేరకు ఉపయోగపడతాయి? ఎందరు లాభపడతారు? మరెందరు నష్టపోతారు? తదితర అంశాలను బేరీజు వేసుకొని పాలకులు అడుగులు వేయాలి. అంతేకాని పథకంలో లొసుగులు ఉన్నాయని, వాటిని సరిదిద్దే శక్తి తమకు లేదని, తమ చేతకాని తనాన్ని చాటిచెప్పుతూ నిర్ణయాలు తీసుకుంటే ప్రజాసంక్షేమానికే ముప్పు వస్తుంది. ప్రజాపంపిణీ వ్యవస్థకు సుదీర్ఘ చరిత్రఉంది. దారిద్ర్యరేఖకు దిగువ ఉండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలో కొంత సహకారం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ఈ వ్యవస్థను ప్రవేశపెట్టారు. కానీ మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదలతోపాటు ఎంతో మంది పెద్దలకు ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందనే ఆరోపణల్లో వాస్తవాలు లేవని చెప్పలేం. ఈ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓటర్లను ఆకర్షించేందుకు అడుగులు వేయడం ఆరంభమైనప్పటి నుంచి ఈ పరిస్థితులు దాపురించాయి. యేడాదియేడాదికి పెరుగుతున్న కార్డుల సంఖ్య చూస్తే దేశం పేదరికంలో కూరుకుపోతుందనే అనుమానాలు కలగకతప్పవు.కానీ మరొకపక్క గ్రామీణాభివృద్ధి సంస్థతోపాటు మరికొన్ని ప్రభుత్వరంగ సంస్థలు వెచ్చిస్తున్న నిధులు, చేపడుతున్న కార్యక్రమాలు దేశం నుంచి దారిద్ర్యాన్ని పారద్రోలుతున్నట్లు స్పష్టం అవుతున్నది. ఈ మేరకు ఆయా శాఖలు కూడా అధికారికంగానే ప్రకటిస్తున్నాయి. కానీ ప్రజాపంపిణీ వ్యవస్థలో పెరుగుతున్న నిరుపేదల తెల్లరేషన్ కార్డుల సంఖ్య చూస్తే విస్తుపోవాల్సి వస్తుంది. రెండూ ప్రభుత్వరంగ సంస్థలే. ఇందులో ఏదినిజమనేది అందరికి తెలిసిందే. సామాన్య ప్రజలకు నిత్యం అవసరం అయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు ఒక పద్ధతి ప్రకారం కొంతమేరకైనా సరుకులు అందించేందుకు ప్రభుత్వం ఒక వ్యవస్థను ఏర్పాటు చేసింది. కాలక్రమేణా అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రేషనింగ్ పద్ధతిగా మారింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడినప్పుడు రేషనింగ్ విధానం అమలు పరుస్తూనే ఉన్నారు. దేశంలో టీ,కాఫీ, స్వీట్లు వాడకం పెరగడంతో చక్కెరకు డిమాండ్ రావడంతో దాన్ని కూడా రేషనింగ్‌లో చేర్చారు. అలాగే ధరలను అదుపులోఉంచేందుకు మరొకపక్క ఉత్పత్తి దారునికి గిట్టుబాటు ధర ఉండేలా చూసేందుకు 1965లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)ను స్థాపించారు.అటు ఉత్పత్తిదారుడు నష్టపోకుండా, ఇటు వినియోగదారుడిపై భారం పడకుండా కీలకబాధ్యతను ఎఫ్‌సిఐపై ఉంచారు. కానీ ఆ వ్యవస్థలు కూడా రానురాను నిర్వీర్యమైపోతున్నాయి. పేదలకు అందాల్సిన బియ్యం పక్కదారి పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పొరుగునున్న మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, తదితర రాష్ట్రాలకు సబ్సిడీ బియ్యం తరలిపోతున్నది. అప్పుడప్పుడు పట్టుబడుతున్నా, కేసులు నమోదును చేస్తున్నా ఈ తరలింపు ఏమాత్రం ఆగడంలేదు. అసలు సన్నబియ్యం అనేది నిరుపేదలకు అందని ద్రాక్షపండుగా తయారైంది. సన్నబియ్యం సరఫరా చేయాలనే ప్రభుత్వ ఆదేశాలు అమలు కావడం లేదు. దీంతో ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా సరఫరా అవుతున్న దొడ్డుబియ్యం ఐదు, పదిరూపాయలకు కిలో లెక్కన తిరిగి అమ్ముకుంటున్నారు. అవే బియ్యం మళ్లీ రీసైక్లింగ్ అవుతున్నాయనే ఆరోపణలను కూడా కొట్టివేయలేం. ఇప్పటికైనా పాలకులు ఈ ప్రజాపంపిణీ వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముఖ్యంగా సన్నబియ్యం పేదలకు అందించగలిగితే ఈ పథకానికి అర్థంపరమార్థం ఉంటుంది.

పాశ్చాత్య మేధావులు అన్నీ కాగలిగారు, మానవులు మాత్రం కాలేకపోయారు.



దాశరథి రంగాచార్య

ఇది లేదని బాధలేనివాడు యోగి, ఎంతున్నా తృప్తి పడనివాడు భోగి.



అమ్మ

## ప్రజావాక్కు



### మాతృభాషకు పట్టాభిషేకం

మన పక్క రాష్ట్రాలు తమ మాతృభాషకు విలువనిస్తూ అమ్మభాషను రక్షించుకుంటుంటే, మన తెలుగు రాష్ట్రాలు మాత్రం ఆంగ్లభాషవైపు పరుగులుతీస్తూ తెలుగుభాషను నిర్లక్ష్యం చేస్తున్నాయి.ఆంగ్ల భాష అవసరమే కాని, మాతృభాషను వెనక్కి నెట్టేయడంఅన్యాయం.ఆంగ్లభాషను నేర్చుకోవడంఅంటే మాతృభాషనునిర్లక్ష్యం చేయడంకాదు. ఆంగ్లభాష అవసరం అన్నంత మాత్రాన మాతృభాషను విస్మరించడం కాదు. మాతృభాషకు దూరమైతే మన మూలాలను మర్చిపోయినవాళ్లమవుతాం. మాతృభాషను వదిలేయడం అంటే వేలసంవత్సరాల విజ్ఞానాన్ని వదిలేసినట్లే.అందుకే మన తెలుగుభాషను చెక్కు చెదరకుండాసుభిక్షంగా ఉండేటట్లు చూసుకోవాల్సిన బాధ్యతమనదే. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వసంస్థలలోనూ మాతృ భాషలోచదువుకున్న విద్యార్థులకు ఉపాధిఅవకాశాలుకల్పిస్తే, విద్యార్థులకు మాతృభాష పట్ల మక్కువ ఏర్పడుతుంది. ఇలా జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఎంప్లాయి ఫ్రెండ్లీ

రెండువేల పంతొమ్మిదిలో అధికారం చేపట్టాక ముఖ్యమంత్రితొలిసారి సచివాలయ సందర్శన సందర్భాన తమది'ఎంప్లాయి ఫ్రెండ్లీ' ప్రభుత్వమని ప్రకటించారు. అయితే పోనుపోను ఉద్యోగుల ఎడల సర్కారు ధోరణి 'స్నేహపూర్వకం'నుంచిదూరం జరిగిందనడానికి మూడున్నరేళ్లలో ఎన్నో ఉదంతాలు కనిపిస్తున్నాయి. నెలలో మూడవ వారంలో కూడా అందరికీ జీతాలు, పింఛన్లు పడే పరిస్థితి లేదు. కాంట్రాక్టు, ఔట్‌సోర్స్ సిబ్బందికి చాలా విభాగాల్లో నెలల తరబడి వేతనాలు పెండింగ్ ఉంటున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కాలదోషం పట్టిన దిశ చట్టం?

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు సమర్థవంతంగా అరికట్టడానికి 2019లో దిశ చట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఆ చట్టంలో అనేక లోపాలు కేంద్ర న్యాయశాఖ గుర్తించి లోపాలు సరిచేసి బిల్లును మరోసారి పంపించమన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ బిల్లు చట్టంగా తీసుకురావడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదన్నట్లు అవగతం అవుతుంది. పాలకుల మాటలు, ప్రగల్భాలు తప్పితే ఆచరణలో, మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు అని చెప్పడానికి దిశ చట్టం ఓ ఉదాహరణ.

-జి.భారతీదేవి, ఏలూరు

### కౌలు రైతుకు రైతుబంధు ఇవ్వాలి

అన్నదాతలకు రైతుబంధు,బీమా అందిస్తూ తెలంగాణ సర్కారు దేశంలోఆదర్శంగా నిలుస్తోంది.బంధుబీమాతో రైతాంగ సంక్షేమానికి,వ్యవసాయ ప్రగతికి సిఎంకెసిఆర్ బాటలు వేస్తున్నారు. ఈరైతుబంధును కౌలురైతులకు వర్తింపచేయకపోవడం మాత్రం బాధాకరం.వీళ్లందరికి బంధు, బీమా సైతం అందించేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి. అసలు రైతుల మాదిరిగానే వీరూ పెట్టుబడి పెట్టి, కౌలు చెల్లిస్తూ సాగు చేస్తున్నారు. దిగుబడిలో లాభనష్టాలు భరిస్తున్నారు. రెండు విధాల వ్యయం వెచ్చిస్తున్నాపెట్టుబడి సాయానికి నోచుకోవడంలేదు. సామాన్య, పెద్ద రైతులు మాత్రం కేవలం పెట్టుబడితో మాత్రమే వ్యవసాయం చేస్తూ వేలల్లో బంధుసొమ్ము పొందుతున్నారు. ఎనిమిది ఎకరాలకుపైగా భూమి ఉన్న వారిని రైతుబంధు నుంచి పూర్తిగా తొలగించాలి. వాళ్లస్థానంలో కౌలు రైతులను నూతనంగా చేర్చి పథకం వర్తింపచేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### పాల ధరలు తగ్గేదెలా?

అమూల్ రాకతో రాష్ట్రానికి మేలు జరిగినట్లు మంత్రి విశ్లేషణ హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రాల్లో సహకార డైరీలకు ప్రభుత్వం తోడ్పాటు అందించవల్సిందిపోయి పరాయి రాష్ట్రానికి చెందిన అమూల్‌కు రాష్ట్రసహకార డైరీలఆస్తులు అప్పచెప్పడం దుర్మార్గం.పాడి రైతులకు చేసిన వాగ్దానం విస్మరించి అమూల్ రాకతో రైతులకు లాభం చేకూరినట్లు తప్పుడు వాదన చేయడం సిగ్గుచేటు.అటు వినియోగదారులకు కూడా ఒనగూరిన ప్రయోజనం శూన్యం. గత మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో పాల ధరలు ముప్పైశాతంపెరిగాయి.ప్రభుత్వ యాంత్రాంగంఅంతా అమూల్ సేవలో తరించడం, పాలకులు సమర్థించుకోవడం సిగ్గుచేటు. ఇంతవరకు రాష్ట్రంలో అమూల్ పెట్టుబడి చిల్లిగవ్వలేదు. అయిదు వందల కోట్లు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చిందని మంత్రి అబద్దాలు చెప్పడం తగదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వీరిలో మార్పు రాదా!

కాంగ్రెస్‌పార్టీలో సీనియర్లుగా చెలామణి అవుతున్న నాయకులు చాలా మంది ఉన్నారు. వీరి నాయకత్వంలోనే 2014,2018 ఎన్నికలను ఎదుర్కొంది కాంగ్రెస్‌పార్టీ. రెండు సార్లూ పార్టీతో పాటుపోటీ చేసిన సీనియర్లూ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత జరిగిన కొన్ని ఎన్నికల్లోను పార్టీఓడిపోయింది. ఏ ఎన్నికల్లోనూ పార్టీని గెలిపించలేకపోయిన సీనియర్ నాయకులు 2023 ఎన్నికల్లోనూ పార్టీ ఓడిపోయే పరిస్థితులను సృష్టిస్తున్నారు.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతన్నలకు గిట్టుబాటు ధర లభించేనా?

**ఇతర రంగాలు పుంజుకున్నంతగా వ్యవసాయ రంగం పుంజుకోకపోవడం ఆందోళన కలిగించే అంశం. అధిక మొత్తంలో పండిన పంటను రైతులు నిలువ చేయడానికి అనుకూలంగా గిడ్డంగులు లేనందున, ఒకవేళ ఉన్నా వాటి రోజువారీ నిర్వహణ ఖర్చులు వ్యయ ప్రయాసలతో కూడుకున్నవి కాబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే ధాన్యం కొనుగోలు చేయాలి. రైతులు పండించిన తమ పంటలను అమ్మడానికి ముందు కనీస మద్దతు ధర హామీ లభించినట్లయితే నష్టానికి అమ్ముకోవలసిన అవసరం ఉండదు. వ్యవసాయం అనేది రైతు కష్టంగా భావించకుండా ఇష్టంతో చేసే పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించినప్పుడు మాత్రమే ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా కూడా అప్పు చేసైనా సరే వ్యవసాయం కొనసాగిస్తూ, ఆర్థికంగా లాభ సాటిగా లేకున్నా ప్రజలందరికీ ఆహారాన్నందిస్తూ తాను కూడా తిండికి లోటు లేకుండా జీవించగలుగుతాడు.**

నరేందర్ రాచమల్ల

వ్యవసాయం చరిత్ర మానవ చరిత్రలోనే అతిపెద్ద అంశం. ప్రపంచవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ అభివృద్ధి ఒక కీలకమైన అంశం కూడా. మన భారతదేశం వ్యవసాయాధారిత దేశం. భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోంది. ఒక విధంగా చెప్పాలంటే వ్యవసాయం లేకపోతే మానవ మనుగడ లేనేలేదు. అయితే గత చరిత్రను ఆధారంగా చేసుకొని, మన పూర్వీకుల అనుభవాలను నెమరవేసుకుంటూ ఆనందంగా జీవితం గడపడానికి ఉత్సవాలను చేసుకోవడం పరంపరగా కొనసాగుతూవస్తోంది. మన సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకునేందుకే ఈ పండగలు జరుపుకుంటాం. సాధారణంగా ఏదైన ఒక దినోత్సవాన్ని జరుపుకునేటప్పుడు ప్రత్యేకంగా వాళ్ల కోసం ఆలోచించి మన బాధ్యతను గుర్తు చేసుకోవడం పరిపాటి. నేల తల్లిని నమ్ముకొని పలు రకాల ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటూ ఆరుగాలం శ్రమించి పంటలు పడించి దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషించే రైతులందరికి ప్రతి ఒక్కరు రుణపడి ఉండాల్సిన సందర్భం. ఎందుకంటే రైతులే దేశ సంపదకు వెన్నెముక కాబట్టి. మనదేశ జనాభాలో 50 శాతం పైగా వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఒకానొక సమయంలో ఇంతటి కీలకమైన వ్యవసాయరంగం సంక్షోభంలో ఉండి వ్యవసాయం రైతన్నకు గిట్టుబాటు కాకపోవడం, రుతుపవన ఆధారిత దేశమైన మన భారతదేశంలో తొలిదశలో నిర్మించిన ప్రాజెక్టులు రైతులకు మేలు చేసినా నదులపై పెరిగిన ఆనకట్టలు, తగ్గిన నదీజలాల ప్రభావంతో రైతాంగం నీటి చుక్కలకోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడం, ఒకటి,రెండు సంవత్సరాలు వరుసగా ప్రతికూల పరిస్థితులు ఎదురైతే రైతు కోలుకోని సందర్భం. ఆరుగాలం శ్రమించి పండించిన పంట సరిగా చేతికందక, అందిన పంటకు గిట్టుబాటు ధర లభించక, విద్యార్హతలు అంతగా లేని అమాయకత్వంతో నిండిన రైతులకు తమ డిమాండ్లను తెలియచెప్పే మార్గం కూడా తెలియని రైతన్నలను సంఘటిత పరిచి వారి తరపున నిలబడి జీవితకాలమంతా రైతు సమస్యలు, వ్యవసాయరంగ ఇబ్బందుల గురించి ఆలోచించి, రైతుల కోసం ప్రత్యేక ఉద్యమాలు నిర్మించి రైతుల మద్దతుతో సొంతంగా రాజకీయ పార్టీని ప్రారంభించి ఉత్తరప్రదేశ్‌లో శక్తివంతమైన నాయకుడిగా ఎదిగిన వ్యక్తి చౌదరి చరణ్‌సింగ్. 1977లో జనతాపార్టీ విజయంలో చరణ్‌సింగ్ పాత్ర చాలాకీలకం. దేశానికి ఉప ప్రధానిగా, ఆ తరువాత ఆరు నెలలపాటు ప్రధానిగా పనిచేసిన వీరు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఒకే ఒక బడ్జెట్. కాగా అది రైతుల కలల బడ్జెట్‌గా నిలిచిపోయింది. వ్యవసాయరంగానికి పెద్దపీట వేసిన బడ్జెట్ అది. మన దేశంలో రైతులకు కూడా ఒక ప్రత్యేక దినోత్సవం కావాలనుకున్నప్పుడు చౌదరి చరణ్‌సింగ్ అందుకు తగిన వ్యక్తి అని అప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ప్రతి సంవత్సరం డిసెంబరు 23 కిసాన్ దివస్‌గా జరుపుకుంటున్నాం. చరణ్‌సింగ్ 1987 మే 29న మరణించగా ఆయన సమాధికి 'కిసాన్ ఘాట్' అని నామకరణం గావించారు.దేశ సామాజిక, ఆర్థిక, అభివృద్ధిలో రైతులు పోషిస్తున్న పాత్ర గురించి ప్రజలందరికి తెలియచేయడమే రైతు దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. రైతులకు వ్యవసాయంపై అవగాహన పెంచడం వ్యవసాయరంగంలో వస్తున్న నూతన విధానాలను



జాతీయ రైతు దినోత్సవం

తెలియచేయడం, తక్కువ పెట్టుబడులతో అధిక ఉత్పత్తిని సాధించేందుకు రూపొందించిన వైజ్ఞానిక వ్యవసాయం గురించి ప్రచారం చేయడం ముఖ్యమైన లక్ష్యంగా రైతులకు విస్తృత సేవలను అందించాల్సిన అవసరం మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. రైతులకు అందించే రుణాలు, వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేసే విధానం, వాటిని మార్కెటింగ్ చేసుకునే మెరుగైన మార్గాల మీద రైతులకు అవగాహన పెంపొందించడంతోపాటుగా సహకార వ్యవసాయ రంగం అవశ్యకతను కూడా తెలియచేయాల్సిన అవసరం ఉంది. హరిత విప్లవం వలన వ్యవసాయ ఉత్పత్తి పెరిగినప్పటికీ ఉత్పత్తుల్లో నాణ్యత తగ్గిపోయి వ్యవసాయానికి పెట్టుబడులు భారమైపోవడం, రుతుపవనాలు గతి తప్పడం,ప్రకృతిలో తరుచుగా సంభవిస్తుండే తుఫానులు, వర్షాభావ పరిస్థితులు, సాంప్రదాయ వ్యవసాయ విధానం, సహజ ఎరువులను వదిలి రసాయన ఎరువుల వినియోగానికి ప్రాముఖ్యతను ఇవ్వడంతో వ్యవసాయం గాడి తప్పినట్లయింది. మళ్లీ గాడిలో పడాలంటే వ్యవసాయరంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనించి వాటిని మన రైతులకు అవసరమయ్యే విధంగా అమలు చేసే పథకాలకు రూపకల్పన చేయాల్సి ఉంది. ఇటువంటి అవసరాలను ప్రభుత్వానికి, ప్రభుత్వరంగ సంస్థలు, అధికార యంత్రాంగానికి గుర్తు చేసేందుకు రైతన్నల సేవలకు పునరంకితం అయ్యేందుకు ఈ రైతుల దినోత్సవం ఉపయోగపడుతుంది. రైతులకు అందించే రుణాలు, వ్యవసాయ ఉత్పత్తులు, నిలువ చేసే విధానం, పంటను మార్కెటింగ్ చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలపై ఉంది. సహకార వ్యవసాయ రంగం అవశ్యకతను తెలియచేస్తూ రైతులందరూ ఒక వేదిక మీదికివచ్చి తన సమస్యలను చర్చించుకొని తమ డిమాండ్లను తెలియచేయడానికి ఇది ఒక అవకాశం. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయఉత్పత్తిలో మన భారతదేశం తొలి ఐదుస్థానాల్లో ఉంటుంది. వ్యవసాయం దానితోపాటు ముడిపడి ఉన్న చేపలపెంపకం, అడవుల పెంపకంవంటివి కలిపి భారతదేశ జిడిపి 16.6శాతం అందిస్తున్నాయి. పనిచేసే వయసులో ఉన్నవారిలో 60శాతం వ్యవసాయం మీదే ఆధారపడుతున్నారు. అయినా క్రమంగా దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం పాత్ర తగ్గుతూ ఉంది. ఇతర రంగాలు పుంజుకున్నంతగా వ్యవసాయ రంగం పుంజుకోకపోవడం ఆందోళన కలిగించే అంశం. అధిక మొత్తంలో పండిన పంటను రైతులు నిలువ చేయడానికి అనుకూలంగా గిడ్డంగులు లేనందున, ఒకవేళ ఉన్నా వాటి రోజువారీ నిర్వహణ ఖర్చులు వ్యయ ప్రయాసలతో కూడుకున్నవి కాబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే ధాన్యం కొనుగోలు చేయాలి. రైతులు పండించిన తమ పంటలను అమ్మడానికి ముందు కనీస మద్దతు ధర హామీ లభించినట్లయితే నష్టానికి అమ్ముకోవలసిన అవసరం ఉండదు. వ్యవసాయం అనేది రైతు కష్టంగా భావించకుండా ఇష్టంతో చేసే పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించినప్పుడు మాత్రమే ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా కూడా అప్పు చేసైనా సరే వ్యవసాయం కొనసాగిస్తూ, ఆర్థికంగా లాభ సాటిగా లేకున్నా ప్రజలందరికీ ఆహారాన్నందిస్తూ తాను కూడా తిండికి లోటు లేకుండా జీవించగలుగుతాడు. చైనా అమెరికాలో కంటే మనదేశంలోనే ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండే భూమి ఉంది. రైతుల సంక్షేమం విషయంలో మాత్రం ప్రపంచ దేశాలతో పోల్చినప్పుడు మనదేశం వెనుకబడి ఉండకుండా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను చట్టబద్ధతతో అమలు చేసి రైతులకు మేలు జరిగేలా చూడాలి. ఇప్పటికి మనదేశంలో 23రకాల పంటలకే కనీసమద్దతు ధర లభిస్తోంది. అలా కాకుండా దేశంలో పండించే ప్రతి పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర ప్రకటించి మన ప్రభుత్వాలు రైతన్నకు భరోసాను ఇవ్వాల్సిన అవసరం ఉంది. ●

# ఇంకా జ్ఞానోదయం కాని పాకిస్థాన్!

కనుమ ఎల్లారెడ్డి

పాకిస్థాన్‌కు భారత్‌తో పోరు సల్పాలని చాలా ఉబలాటంగా ఉన్నట్లు ఉంది. ఇప్పటికే భారత్‌తో పలు మార్లు చావు దెబ్బతిన్నా పాక్‌కు జ్ఞానోదయం కాలేదు. ఉగ్రదేశమని పలు దేశాలు నిందిస్తున్నా అవేమీ పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు భారత్‌పై ఆవాకు చెవాకులు పెడుతోంది. ఇటీవలే భారత ప్రధాని పై పాక్ విదేశాంగ మంత్రి భిలావల్ భుట్టో జర్దారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానికి తగ్గట్టుగా ఆ దేశ మంత్రి హాజియా మారి భారత్‌తో అణు యుద్ధానికి సిద్ధమని భారత్ అందుకు సిద్ధంగా ఉండాలని ఓపనికి మాలిన హెచ్చరికచేసింది. అసలు పాక్‌కు బుద్ధి,జ్ఞానం ఉందా! అనిపిస్తోంది.అణు యుద్ధం అంటే పాక్ ఏమనుకుంటుందో అర్థం కావడం లేదు. యుద్ధం అంటే అది పసిపిల్లలు ఆడుకునే ఆట అనుకుంటున్నారు కాబోలు. భారత్‌తో యుద్ధానికి అంత ఉబలాటమే ఉంటే రండి తేల్చుకుందాం అనే ధోరణిలో భారత్ కూడా స్పష్టమైన సమాధానం ఇవ్వాలి.అణుయుద్ధం సంభవిస్తే భూమి మీద ఏ జీవరాశి మనుగడ సాధించలేదు. ప్రస్తుత యుగం యుద్ధాలది కాదు. శాంతికి బాటలు వేయాలి.శాంతితో దేశాలు ముందుకు నడవాలి. శాంతితో లక్ష్యం సాధించాలి అనే మిషతో భారత్ ఉంది. భారత్ ఎప్పుడూ పాక్ మాదిరి రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడదు.భారత్ చేతిలో చావుదెబ్బలు తిన్నా పాక్‌కు బుద్ధివచ్చినట్లు లేదు. వారు చేసిన వ్యాఖ్యలు మతి భ్రమించేవిగా ఉన్నాయి. భారత ప్రధానిని కసాయి అని సంబోధించడం సహించరానిది. ఒక దేశ ప్రధానిని అలా అనటం పాక్‌కు తగదు. దీనిపై వారిరువురు క్షమాపణలు చెప్పాల్సిందే. ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వల్ల ప్రపంచం ప్రమాదంలో పడింది.ఒకవైపు కొవిడ్‌తో యుద్ధం చేసి, ప్రపంచ దేశాలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణం పాక్ అహంకార పూరిత వ్యాఖ్యలు చేయడం సబబుగా లేదు. భారత్ ప్రధానిని ఒసామా బిన్‌లాడెన్‌తో పోల్చి వ్యాఖ్యలు చేయడం భారతీయులకు ఆగ్రహం తెప్పించింది. లాడెన్‌కు పాక్



ఆశ్రయం ఇచ్చింది నిజం కాదా! దానికి పాక్ భారీ మూల్యమే చెల్లించుకుందని జైశంకర్ వ్యాఖ్యానిస్తే, భారత్‌తో యుద్ధానికి మేము ఎల్లవేళలా సిద్ధమేనని భుట్టో, హాజియా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్ దాడి చేస్తే ప్రతి దాడి తప్పదని ధీటుగా పాక్ ఎదుర్కొంటుందని హాజియా పేర్కొనడం చూస్తే భారత్ అందించే శాంతి పాక్‌కు చేదుగా అనిపించిదేమో! ఇప్పటికిప్పుడు పాక్, భారత్ యుద్ధం వస్తే విశ్వం చిత్రమే మారిపోతుంది. ఎందుకంటే రెండు దేశాలకు భయంకరమైన అణు బాంబులు ఉన్నాయి.ఇకవేళ అణుయుద్ధమే జరిగితే ఇరుదేశాలకు నష్టమే.మాకు చైనా, ఉత్తరకొరియా అండ ఉంటుంది అని పాక్ నమ్ముతోంది. ఆ దేశాల నుంచి భారీ ఆయుధాలు,మందుగుండు సామాగ్రి పాక్‌కు చేరవచ్చు. ఇక్కడ ఏ మాత్రం భయం, ఆందోళన చెందనవసరం లేదు. పాక్‌కు తగిన శాస్తి జరుగుతుంది. ఎన్నో అంతర్జాతీయ వేదికలపై పాక్ తెస్తున్న కశ్మీరు అంశం భారత్ తీవ్రంగా నిరసించింది. కశ్మీర్ విషయం చర్చల ద్వారానే సాధ్యం. అణు యుద్ధాలతో కాదు. అసలు అణు యుద్ధమే ఓ భయంకరమైన రూపం. మరి ఏమి ఆశించి భుట్టో, హాజియా ఈ ప్రకటన చేశారో అర్థం కావడం లేదు. ప్రపంచం ఇప్పుడు రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ఎంతో నష్టపోయింది.ఇదిలా ఉంటే దక్షిణ ఆసియాలో ఉన్న రెండు పొరుగుదేశాలు.యుద్ధానికి కాలు దువ్వుతున్న సమయం.పాక్ రెచ్చగొట్టే సమయం మంచిదికాదు. ఈసారి యుద్ధమే వస్తే భారత్, పాక్‌ను నామరూపాలు లేకుండా చేస్తుంది. పాక్ చేసే వితండవాదం అలా ఉంది మరి, రెచ్చగొట్టే ధోరణులతో పాక్ మాట్లాడుతోంది. భారత్ ఎంత సంయమనం పాటిస్తున్నా పాక్ అది అలుసుగా చేసుకుని రెచ్చిపోతోంది. అనవసరమైన సొల్లు మాటలు మాట్లాడక, దేశాల మధ్య ఐక్యతా, సహకారం, అభివృద్ధి గురించి మాట్లాడితే మేలు. దానికి భారత్ సహాయ సహకారాలు అందిస్తుంది.విశ్వయవనికలో 'శాంతి దేశమని ఏ దేశానికి లేని పేరు భారత్ సొంతం' ఇప్పటికైనా కళ్లు తెరచి మాట్లాడండి. యుద్ధం అంటే ఆట కాదు. అది దేశాలను తొక్కేస్తుంది. పౌరుల చీదరింపులకు గురిస్తుంది. ●

# బహుముఖ ప్రజ్ఞాశాలి మన పివి



రమాప్రసాద్ ఆదిభట్ల

రాజకీయ వ్యవస్థల కంటే దేశం పెద్దదని నమ్మే దేశభక్తి గల రాజ నీతిజ్ఞుడు పి.వి నరసింహారావు అని కొనియాడేరు మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కాలం. భారత అణు కార్యక్రమానికి నిజమైన పితామహుడు పి.వి. 'ఢిల్లీకి ప్రభువైనా తల్లికి బిడ్డే' ఈ వాక్యం వినగానే టక్కున మాజీ ప్రధాని పివి గుర్తొస్తారు. ఈ వాక్యంలో పివి ముద్ర కనిపిస్తుంది. నిండైన వ్యక్తిత్వం, ఔచిత్యం, వృత్తిధర్మం పట్ల ఆయనకున్న నిబద్ధత, భాష మీద పట్టు, విలువల పట్ల ఉండే అభినివేశం, నమ్రత, మాటకారితనం, స్వచ్ఛమైన నిజాయితీ వగైరా గొప్ప లక్షణాలన్నీ పివిలో నిబిడీకృతమై ఉన్నాయి. పాములపర్తి వెంకట నరసింహారావు బహుభాషా కోవిదులు. రాజకీయ దురంధరుడు. స్వామిభక్తి పరాయణులు. తొణకని బెణకని లోతు మనిషి, స్థితప్రజ్ఞతకు మరో పేరు. నిరాడంబరుడు. నిగర్వి. తన బలాలు బలహీనతలు తెలిసిన మేధావి. తనకంటూ ఓ వర్గం లేకపోయినా, ఆ బలహీనతనే బలంగా చేసుకున్న నేత. వివాదరహితుడు. అధిష్టానం ఏ బాధ్యతను అప్పగిస్తే ఆ బాధ్యతను సమర్థవంతంగా చేసి చూపిన ప్రతిభాశీలి. అందుకే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఇద్దరూ ఆయనకు అంతటి విలువను, గౌరవాన్ని ప్రాముఖ్యతను ఇచ్చేరు. 1991లో రాజీవ్ గాంధీ ఎన్నికల ప్రచారానికి హైదరాబాద్ వచ్చినప్పుడు పివి సాబ్‌ని రాష్ట్రపతిగా అత్యున్నత స్థానంలో చూడాలనేది నా కోరిక అని, పివి గారి పెద్ద అబ్బాయి రంగారావుతో, రాజీవ్ ఏకాంతంగా అన్నారని, అప్పటిలో పత్రికలలో వార్తలొచ్చాయి.పివి గారికి అధిష్టానం దగ్గర ఉన్న స్థాయికి, గౌరవానికి నిదర్శనంగా దీనిని చెప్పుకోవచ్చు. ఇందిరా రాజీవుల మరణాంతరం ఇటు కాంగ్రెస్ పార్టీ, అటుప్రభుత్వ బాధ్యతలను రెండింటినీ, సమర్థవంతంగా నిర్వహించడంలో, నిర్ణయాలు తీసుకోవడంలోనూ ఆయన నాయకత్వ పటిమ కనిపిస్తుంది. ఆయన సమర్థతకు ఉన్న మరో కోణం ద్యోతకమవుతుంది. వ్యూహాలు ఎత్తుగడలు వేయడంలో బహు నేర్పరి పివి. అందుకే అపర చాణక్యుడు అని అనేవారు పివిని. మైనార్టీ ప్రభుత్వాన్ని కూడా ఐదేళ్లు సమర్థవంతంగా నడిపిన ప్రతిభావంతుడు. దివాలా తీసిన ఆర్థిక వ్యవస్థను సంస్కరణల పథంతో గాడినపెట్టి, భారత్‌ను అభివృద్ధిపథంలో నిలపడంలో పివిని చారిత్రక విజయుడుగా చెప్పవచ్చు. ఈవిషయంలో దేశ ప్రజలందరం పివి గారికి ఎంతో రుణపడి ఉన్నాం. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఓ సభలో తన 'వేయి పడగలు'ను హిందీలో అనువాదం చేసేందుకు చాలామంది అడుగుతున్నారని, అనువాదం చేసేందుకు అవసరమైన అన్ని సామర్థ్యాలు ఒక్క పివి మహాశయునికే ఉన్నాయని,అందుకే నేను నిరీక్షిస్తూ ఉన్నాననీ చెప్పేరు.విశ్వనాథవారు పివిని అంత గొప్పగా ప్రశంసించేరంటే



నేడు పివి నరసింహారావు వర్ధంతి

పివి సమర్థతను వేరే చెప్ప క్కర్లేదు.తర్వాతి కాలంలో'సహస్ర ఫణ్' పేరిట 'వేయి పడగలు'ని హిందీలో ధీటుగా పివి అనువదించేరు. విశ్వనాథ పివి మీద పెట్టుకున్న నమ్మకం వమ్ము కాలేదని ఆ అనువాదం చదివిన అందరికీతెలిసే విషయమే.అంతటి రచనా ప్రావీణ్యం, హిందీ భాషమీద పివి కున్న పట్టు అర్థంఅవుతుంది. దటీజ్ పివి.ప్రముఖ కవయిత్రి'జయప్రభ' కవిత్వాన్ని ఏ మాత్రం బిగి,వాడి తగ్గకుండా, ఆంగ్లంలోకి అనువదించేరు పివి. ఒసారి తెలుగుభాష చచ్చిపోకుండా ఉండాలంటే మనం ఏం చేయాలి?అనే ఓ భాషాభిమాని ఆవేదనకు 'మనం ఏదో చేయాల్సి నంతటి బలహీనమైనది కాదు తెలుగుభాష. దానంతట అదే బతికి బట్టకట్టగలిగే ఛావ తెలుగు భాషకు ఉంది అన్నారు పివి. మరో సందర్భంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులతో ఓ ఆరడుగుల అందమైన ఆకారం బేగంపేటలో విమానం దిగు తూనే చిరునవ్వుతో చేయి ఊపగానే ఓట్లు జలజలా రాలే రోజులు పోయేయి' అంటూ రాజీవ్ లాంటి ప్రజాకర్షక చరిష్మా గలవారు లేరని పరోక్షంగా చెప్పేరు పివి. ఇప్పుడు మనం పనులు చేసి సత్తా చూపాల్సిందే అనే చేదు నిజాన్ని, చాలా అందంగా చెప్పిన ఘనత పివిది. ప్రజలను మాటలతో ఊపి, ఉగ్రూతలూగించే ఉపన్యాసకులు కారు పివి. విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా సూటిగా చెప్పుతారు. ఓసారి రాయలసీమలో ఎన్నికల బహిరంగ సభలో మాట్లాడుతూ శీతాకాలంలో చలి దంచి కొడుతుంటుంది. రాత్రి పడుకుని దుప్పటి కప్పుకుంటారు.తలమీద కప్పుకుంటే కాళ్లు చలిలో ఉండిపోతాయి. కాళ్లకు బాగా కప్పుకుంటే చలిలో తల ఉండిపోతుంది. అప్పుడు నువ్వు ఏం చేస్తావు?దుప్పటి చాలని భాగాన్ని, పక్కనున్న తుండు గుడ్డతో కప్పుకుంటావు అవునా?మనం తెస్తున్న,మనం చేస్తున్న అప్పులు కూడా అలాం టివే. మన అవసరం తీర్చుకోవడానికి నువ్వు వాడే తుండు గుడ్డ లాంటివే.సరళంగా అతి క్లిష్టమైన ఆర్థిక విషయాలను కూడా వారిజీవితాలలో వాళ్లఅనుభవించే ఉదాహరణలతో గ్రామీణ ప్రజలకు కూడా అర్థమయ్యే రీతిన చెప్పేరు పివి. అంతేకాకుండా నువ్వు వెళ్లబోయే తోవ,బలమైన బండలతో వెళ్లేందుకు కష్టంగాఉందనుకో. ఏం చేస్తావు? కొన్ని సులువైన పద్ధతులను ఆచరించి తోవను సరి చేసుకుంటావు అవునా? ఇప్పుడు మనం చేసిన ఆర్థిక సరళీకరణ సంస్కరణలు కూడా అంతే. అని చెప్పడం ఒక్క పివికే సాధ్య మేమో!ఆధునిక టెక్నాలజీని స్వాగతించే హృదయం పివిది. 17 భాషలలో ప్రావీణ్యంతోపాటు, ఆ రోజులలోనే కోబాల్, బేసిక్, యునీక్స్ లాంటి కంప్యూటర్ మెషీన్ లాంగ్వేజ్‌లలో ప్రావీణ్యం ఉండే పాతతరం నేత బహుషా పివి ఒక్కరేఏమో! కంప్యూటర్ వాడకంలో ముందంజలోఉంటూనే, తనని తాను కంప్యూటర్ ఓల్డుమెన్‌గా చెప్పుకుని సంబరపడేవారు పివి. చరమాంకంలో కోర్టు కేసులనే కారు మేఘాలలో చిక్కుకున్నా అన్ని కేసుల్లోను నిష్కళంకితులుగా పివి బయటపడ్డారు. అపురూపమైన సేవలెన్నిటినో కాంగ్రెసు పార్టీకి చేసిన పివిని కాంగ్రెస్ ఆయన కష్టకాలంలో నిర్లక్ష్యం చేయడం నిజంగా శోచనీయం. అలాగే అధికార పార్టీ సభ్యులకే సాధారణంగా కేటాయించే కేబినెట్ హోదా కలిగిన 'లేబర్ స్టాండర్స్ అండ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్' ఛైర్మన్‌గా ప్రతిపక్ష పార్టీ సభ్యుడు సుబ్రహ్మాణ్య స్వామిని నియమించేరు పివి. నిజానికి ప్రతిపక్ష పార్టీ సభ్యుడికి కేబినెట్ హోదా పదవిని కట్టబెట్టిన ఏకైక ఉదాహరణ ఇదొక్కటే. దటీజ్ పివి నరసింహారావు. అంతేకాకుండా భారతదేశ ఉత్తమ ప్రధానులలో పివి కూడా ఒకరని ఢంకాపథంగా చెప్పొచ్చు. ●

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న మహమ్మారి వైరస్

# 65.98 కోట్లకు పెరిగిన బాధితులు


## 66.78 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, డిసెంబరు 22:** ప్రపంచదేశాల్లో కరోనా విజృంభిస్తున్నట్లు ఆధారాలు ఎక్కువకనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గురువారం నాటికి 65.98 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.78 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 63.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.19 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.75 లక్షలమందిచనిపోయారు. మరో 7814 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.08 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.75 లక్షలమంది చనిపోయారు. మరో 9342 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 11.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.73 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.45 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.07 లక్షలమందిచనిపోయారు. మరో 10,017 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.04కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతూ ఆసుపత్రుల్లో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.39 లక్షలమంది చనిపోయారు. మరో 10,195 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.03లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,321 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,43,689 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశా ల్లో మొత్తం 1.34 కోట్లమందికి పైగా బాధితులుంటే వారిలో 23,012 మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లవరకూ ఉన్నాయి. మరో 5,62,753 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తూ ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు.

# చైనాతో వాణిజ్య యుద్ధం మనకే నష్టం

## పనగారియా





వల్ల మనకే నష్టమని నీతి ఆయోగ్ మాజీ వైస్ చైర్మన్ అరవింద్ పనగారియా తెలిపారు. ఈ తరుణంలో అలాంటి నిర్ణయం తీసుకుంటే భారత ఆర్థిక వృద్ధి పణంగా పెట్టినట్లే అవుతుందని హెచ్చరించారు. దానికి బదులుగా భారత్ ఐరోపా సమాఖ్య, యుకేతో స్వేచ్ఛావాణిజ్య యుద్ధం అంటే మనం మన ఆర్థిక వృద్ధిని త్యాగ చేసినట్లే. ఆర్థికపరంగా చూస్తే అలాంటి నిర్ణయం పూర్తిగా అవివేకమైన చర్య. సరిహద్దుల్లో చొరబాట్లకు ప్రతీకారంగా చైనాను వాణిజ్యపరమైన ఆంక్షలతో శిక్షించాలని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. అలా చేస్తే ఆ దేశం ఊరికే కూర్చోదు. అమెరికా వంటి అగ్రదేశాలు ఆంక్షలు విధించినప్పుడు దాని స్పందన ఎలా ఉంటుందో ప్రపంచానికి చాటిచెప్పింది. రష్యాపై ఆంక్షలు విధించినందుకు ఐరోపా సమాఖ్య భారీ మూల్యమే చెల్లించు కుంటోంది అని పనగరియా అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో వాస్తవాధీన రేఖ వెంట డిసెంబరు 9న భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణ తలెత్తిన విషయం విదితమే. ఈ ఘటనలో భారత సైనికులకు స్వల్ప గాయాలయ్యాయి. గతంలో గల్వాన్ లోయలోనూ ఈ తరహా ఘటన జరిగిన విషయం విదితమే. అప్పుడు భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిణామాల నేపథ్యంలో చైనాతో వాణిజ్య సంబంధాల్ని వదులుకోవాలని, ఆ దేశ ఉత్పత్తుల్ని నిషేధించాలన్న డిమాండ్ పలు వర్గాల నుంచి వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే దాని పర్యవసానాలు ఎలా ఉంటాయో పనగరియా వివరించారు. ఇరు దేశాలు వాణిజ్య యుద్ధానికి దిగితే నష్టం భారత్‌కే అధికంగా ఉంటుందని పనగరియా అన్నారు. చైనా ఆర్థిక వ్యవస్థ 17 లక్షల కోట్ల డాలర్లనీ, అదే భారత ఆర్థిక వ్యవస్థ మూడు లక్షల కోట్ల డాలర్లని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో చైనాపై భారత్ విధించే ఆంక్షల కంటే భారత్‌పై చైనా విధించే ఆంక్షల ప్రభావమే తీవ్రంగా ఉంటుందని తెలిపారు. పైగా అమెరికా వంటి పెద్ద దేశమే, చైనా, రష్యాపై విధించిన ఆంక్షల నుంచి పెద్దగా ఫలితం పొందలేదని పేర్కొన్నారు. ఈ యేడాది ఏప్రిల్-అక్టోబర్ మధ్య చైనాతో భారత వాణిజ్య లోటు 51.5 బిలియన్ డాలర్లు. ఎగుమతులు 60.27 బిలియన్ డాలర్లు. దీనిపై వివరణ ఇస్తూ, భారత్ దిగుమతి చేసుకునే చాలా వస్తువుల్ని చైనాయే అత్యంత తక్కువ ధరకు ఇస్తోందని పనగరియా అన్నారు. అదే భారత్ ఎగుమతులకు మాత్రం చైనా సరైన ధరను ఇవ్వడం లేదని పేర్కొన్నారు. దీంతో ఆయా వస్తువులను అమెరికా వంటి ఇతర వాణిజ్య భాగస్వామ్య దేశలకు సరఫరా చేస్తున్నామన్నారు. అయితే చైనాతో వాణిజ్య లోటు, అమెరికాతో మిగులు వల్ల ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 185, ఒకరు మృతి

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,76,515

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 185 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,515కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,432 మంది కోలుకోగా 3402మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,681కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,398కి చేరగా,79,87,851 మంది వరకు కోలుకున్నారు. 1,48,412 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,819కి చేరింది. అందులో 67,54,841మంది కోలుకున్నారు. 71,540 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,727కి చేరింది. అందులో 40,30,157మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులు 35,94,328చేరువైనారు.

# భారత్ టెక్కీలు, నర్సులకు ఫిన్‌ల్యాండ్ రెడ్‌కార్పెట్

హెల్సింకి, డిసెంబరు 22: అభివృద్ధిచెందిన దేశం అయినా ఫిన్‌ల్యాండ్‌కు ఇపుడు కార్మికశక్తి కొరత ఎక్కువ ఎదురవుతోంది. దీనికోసం భారత్‌లోని సాంకేతిక పరిజ్ఞానం ఉన్న కార్మికులు, నర్సులను అత్యధికంగా నియమించుకునేందుకు సిద్ధం అవుతోంది. ఇందుకోసం ఫిన్‌లాండ్ ఉపాధి కల్పనశాఖ మంత్రి తూలా హాతైనెన్ భారత విదేశాంగశాఖతో వలస విధానంపై ఒప్పందంచేసుకుంది. 2030నాటికి విదేశీ విద్యార్థుల సంఖ్యను కూడా మూడురెట్లుపెంచుకునేందుకు యోచిస్తోంది. ఫిన్‌ల్యాండ్ ఆర్థిక వ్యవహారాల మంత్రి సమాచారం మేరకు కార్యికులు, సాంకేతిక వర్కర్లు, నర్సులను అత్యధికంగా తీసుకునేందుకు సిద్ధం అవుతోంది. టెక్నాలజి, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ(ఐసిటి)రంగంలోని వారికోసమే ఎక్కువ ఎదురుచూస్తోంది. వీరితోపాటు నర్సులను కూడా ఎక్కువశాతం తీసుకునేందుకు నిర్ణయించింది. భారత్‌లో ఇలాంటి మేధోసంపతి ఉన్న వర్కర్లు, కార్మికులు అత్యధికంగా ఉన్నారని అలాంటివారే ఫిన్‌లాండ్‌కు అవసరమని, వృత్తినిపుణులు, నైపుణ్యం ఉన్న సిబ్బంది మాకు ఎంతో అవసరం అని భారత్‌లో ఎక్కువశాతం ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువతకు ఫిన్‌ల్యాండ్ స్వర్గధామంగా మారుతున్నదని ఆమంత్రి హాతైనెన్ పేర్కొన్నారు. ఈమేరకు భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి వి మురళీధరన్‌తో కలిసి జాయింట్ డిక్లరేషన్ ఇచ్చారు. అయితే వారికి పౌరసత్వంపై ఎలాంటి హామీ ఇవ్వలేదు. భారత్‌నుంచి వచ్చే మేధావులు, వృత్తినిపుణులు ఫిన్‌ల్యాండ్‌కు వస్తే ఇరుపక్షాలకుమేలు జరుగుతుందని, వారికి నేర్చుకోవడం, చదువుకోవడం సంపాదించుకోవడం కూడా వీలవుతుందని అన్నారు. కార్మిక కొరతతో ఫిన్‌ల్యాండ్ ప్రభుత్వం ఇమ్మిగ్రెంట్ వర్క్ వీసాలను రెట్టింపుచేసింది. ప్రస్తుతం 5.5 మిలియన్ల



జనాభా ఉన్న ఫిన్‌ల్యాండ్‌లో 2.5 మిలియన్లమ ంది మాత్రమే ఉపాధిరంగంలో ఉన్నారు. అంతేకాకుండా రిటైర్‌మెంట్ వయసు కూడాపెరుగుతోంది. ఫిన్‌ల్యాండ్‌లోని 70శాతం కంపెనీలు ఇపుడు నిపుణులైన కార్మికుల కొరతతో ఉన్నాయి. ప్రభుత్వం ఆర్‌అండ్‌డివిబాగంలో దేశ జిడిపిలో నాలుగుశాతం వ్యయం చేయాలని నిర్ణయించింది. దీనివల్ల డేకేర్; విద్యా, హెల్త్‌కేర్ రంగాల్లోను ఎక్కువ ఉపాధి లభిస్తుంది. అంతేకాకుండా వారికి స్థానిక భాషల్లో బోధన కూడా ఉంటుంది. అలాగే పర్యాటకం, హాస్టళ్లు, రెస్టారెంట్ల రంగంలోకూడా నిపుణులైన సిబ్బంది అవసరమని ఆర్థిక వ్యవహారాలు ఉపాధి కల్పనమంత్రి హాతైనెన్ వెల్లడించారు.

ప్రస్తుతం ఫిన్‌ల్యాండ్‌లో 1500 మంది విద్యార్థులు, 15వేలమందికిపైగా భారతీయులు నివసిస్తున్నారు. ప్రభుత్వం ఈ వలస సిబ్బందిని 2030 నాటికి మూడురెట్లు పెంచుకోవాలని లక్ష్యంగా విధించినట్లు ఫిన్‌లాండ్‌మంత్రి తెలిపారు.



# రాజస్థాన్‌లో బిజెపి 'జన్ ఆక్రోశ్‌యాత్ర' తాత్కాలిక నిలిపివేత

### కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా రాజస్థాన్‌లో 'జన్ ఆక్రోశ్ యాత్ర'ను బిజెపి నిలిపేసిందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ గురువారం చెప్పారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన రాజస్థాన్‌లో వచ్చే యేడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 1న రైతులు, ప్రభుత్వ సంబంధ సమస్యలపై అశోక్ గెహ్లాట్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకుగాను 'జన్ ఆక్రోశ్ యాత్ర'ను బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రారంభించారు. కొవిడ్ కేసులు పెరుగుతున్న కారణంగా రాజస్థాన్‌లో నిర్వహిస్తున్న 'జన్ ఆక్రోశ్ యాత్ర'ను బిజెపి తాత్కాలికంగా ఆపేసిందని అరుణ్‌సింగ్ అన్నారు. తమ పార్టీకి రాజకీయాల కన్నా ప్రజల బాగోగులే ముఖ్యమని, తమకు కూడా ప్రజల భద్రత, వారి ఆరోగ్యమే ముఖ్యమని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ చేస్తున్న భారత్ జోడో యాత్ర ఉదయం, సాయంత్రం వేళల్లో సాగించే నడక వంటిదని, అంతేకాకుండా ఆ పార్టీ రాజకీయాల కోసం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని అరుణ్‌సింగ్ విమర్శించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విషయానికి వస్తే అది ఓ ఫ్లాప్ షో అని ఆయన అన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చేసే నడక వంటిదే తప్ప మరేమి కాదని, కాంగ్రెస్ పార్టీ తమ చిల్లర మల్లర రాజకీయాల కోసం ప్రజానీకం జీవితాల్లో ఆడుకోవద్దని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతుండటంపై కేంద్ర వైద్య, ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ కూడా గురువారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా అప్రమత్తంగా ఉండటంతోపాటు ప్రజలు మాస్కులు ధరించేలా వారి చైతన్యవంతం చేయాలి ్రందిగా కేంద్ర ఆరోగ్యమంత్రి మన్‌సుఖ్‌మాండవీయ రాష్ట్రాలను కోరారు. ముఖ్యమంత్రి త్వరలో రానున్న కొత్త సంవత్సర వేడుకలు, పర్వదినాల్లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండటంతోపాటు మాస్కులు ధరించడం, చేతులను శానిటైజర్లతో శుభ్రపరుచు కుంటూ ఉండాలని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతూ నిరంతరం కొవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా దాని ప్రభావం వాస్తవంగా ప్రతి దేశంపైనా ఉంటుంని కేంద్రమంత్రి లోక్‌సభలో ఓ ప్రకటన చేశారు.

ఇదిలా ఉండగా ప్రపంచవ్యాప్తగా రోజుకు 5.87 లక్షల మంది కరోనా బారిన పడుతుండగా దేశంలో సరాసరి రోజుకు 153 కొత్త కేసులు నమోదు అవుతున్నాయని కేంద్ర ఆర్యోమంత్రి మన్‌సుఖ్ మాండవీయ అన్నారు.

# ఫిజీ దీవుల్లో రాజకీయ అస్థిరత

## తిరుగుబాటు సమాచారంతో మిలిటరీ ప్రవేశం

**సువా(ఫిజీ),డిసెంబరు 22:** ఫిజీ దీవుల్లో రాజకీయ అశాంతిపెరుగుతోంది. మరో తిరుగు బాటుకు యత్నాలు జరుగు తున్నా యన్న సమాచారంతో దేశంలో శాంతి భద్రతలను మరింత కట్టుదిట్టం చేసేందుకు మిలిటరీని పిలిపించారు. 16 ఏళ్లపాటు ఏకఛ్ఛత్రాధిపత్యంగా ఏలిన నాయకుడిని తొలగించేందుకు జరిగిన ఎన్నికల్లో సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పాటవుతున్న నేపథ్యంలో మరోసారి రాజకీయ అశాంతి పెరిగింది. ప్రధాని ఫ్రాంక్ బైనిమరామాకు విధేయులుగా ఉన్న ఆర్మీ కమాండర్లు కొందరు అతివాదులు తిరుగుబాటు చేయవచ్చున్న నిఘా సమా చారం అదిందని, దీనివల్ల ప్రజల్లో అశాంతి, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని చెప్పారు. పోలీస్ కమిషనర్ సితివేణి ఖ్యలిహో మాట్లాడుతూ ఏకాభిప్రాయంతో నిర్ణయం జరిగిందని, ప్రధానిమైనిమరామా మిలిటరీ కమాండర్లతో జరిగిన సమావేశం అనంతరం భద్రతకోసం మిలిటరీని మొహరిస్తున్నట్లు తెలిపారు. 2006లో జరిగిన తిరుగుబాటుతో బైనిమరామా అధికారంలోకి వచ్చారు. రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో గెలిచి ఇప్పటివరకూ అధికారంలోకొనసాగారు. అయితే ఈనెల 14వ తేదీ ఎన్నికల్లో ప్రతిపక్షం కూటమి దీర్ఘకాలిక ప్రత్యర్థి సితివేణి రబూకా పార్లమెంటులో మెజార్టీ స్థానాలు గెలుచు కున్నారు. దీనితో ఫిజీ ప్రజలు దీర్ఘకాలంగా కొనసాగిన నియంతపాలన అంతం



అవుతున్నదన్న ఆనందోత్సాహాలు వ్యక్తం చేసారు. అయితే ప్రస్తుత ప్రధాని ఓటమిని అంగీకరించడానికి తిర స్కరించారు. తనకు అనుకూలం అయిన అధ్యక్షుడు విలియమ్ కోటోనివేరే ఇంకా కొత్తప్రధానిని నామినేట్‌చేసేందుకు ప్రస్తుత ప్రధాని రాజీనామా అవసరం అయితే అందుకు బేనిమరామా తిరస్కరించడంతో ఇపుడు బాల్ అధ్యక్షుని కోర్టులో ఉంది. గడచిన 35 ఏళ్లగా ఫిజిలో నాలుగుసార్లు తిరుగుబాటుజరిగింది. ఈ ఏడాది ఓటుతో ఇక మిలిటరీ ప్రమేయం ఉంటుందని అందరూ భావించారు. ఎన్నికల అనంతరం కొన్ని హింసాత్మక సంఘటనలు కూడా జరిగాయి. ఎక్కువగా ఇండోఫిజీ మైనార్టీ ప్రజలపైనే దాడులు జరుగుతున్నాయి. ఇందుకుకారణం వీరంతా కూడా బైనిమరామాకు మద్దతివ్వడమేనని తెలుస్తోంది. ఫిజీలోని మైనార్టీ గ్రూపులపై దాడులు పెరిగే అవకాశం ఉందన్న సమాచారం వచ్చిందని ఫిజీ కమిషనర్ క్విలిహో అంగీకరించారు. అదేపనిగా ఇండోఫిజీ మైనార్టీ జాతులపై దాడులుచేస్తుండటంతో మిలిటరీ ప్రవేశం అనివార్యం అయింది.



### చైనాలో భారీగా పెరుగుతున్న కేసులు

### ఉచితంగా ఔషధాలందిస్తున్న స్థానిక ప్రభుత్వాలు

**బీజింగ్, డిసెంబర్ 22:** చైనాలో కొవిడ్ 19 కేసులు భారీ సంఖ్యలో నమోదవుతున్నాయి. మంగళవారం ఒక్కరోజే 3,89,306 కేసులు నమోదయ్యాయి. కొవిడ్ పరీక్షలు తక్కువగా ఉన్న సమయంలోనే ఈ కేసులు నమోదు కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో అక్కడి పలు నగరాల్లో స్థానిక ప్రభుత్వాలు ఉచితంగా జ్వరం మందులు పంపిణీ చేస్తున్నాయి. ఆ దేశంలోని కొన్ని నగరాల్లో కొవిడ్ వల్ల మరణించినవారి అంత్యక్రియల నిర్వహణకు సమయం పడుతోందని మీడియా సంస్థల్లో కథనాలు వస్తున్నాయి. అక్కడి పరిస్థితి చేజారిపోతోందని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆర్థిక రాజధాని షాంఘై నగరంలోని దేజి హాస్పిటల్ విచాట్ ఖాతాలో చేసిన ఓ పోస్టు వైరల్ అయింది. ఆ నగరంలోని 54 లక్షల 30 వేలమందికి కొవిడ్ సోకిందని, ఈ ఏడాది చివరినాటికి ఆ సంఖ్య కోటీ 25 లక్షలు దాటుతుందని అంచనా వేసింది. ఈ భయానక యుద్ధంలో షాంఘై మొత్తం కుప్పకూలుతుందని పేర్కొంది. వచ్చే ఏడాది చైనాలో కొవిడ్ వల్ల 10 లక్షలకుపైగా మరణిస్తారని నిపుణులు అంచనా వేశారు. కరోనా వ్యాప్తి అధికం కావడంతో చైనాలో ఇప్పటికే ఔషధాల కొరత ఏర్పడింది. దాంతో, స్థానిక ప్రభుత్వాలే ఔషధాల పంపిణీ ప్రారంభించాయి. దక్షిణ చైనాలోని డాంగ్వ్యాన్ నగరంలో దాదాపు లక్ష ఇబుప్రోఫెన్ మాత్రలను పంచిపెట్టారు. ఈ వారం అక్కడ ఉన్న 41 ప్రభుత్వరంగ ఔషధ దుకాణాల్లో కూడా వీటిని అందుబాటులోకి తెస్తామని తెలిపారు. డిసెంబర్ 17 నుంచే వుహాన్ నగరంలో రోజుకు 30 లక్షల మాత్రలను ఆసుపత్రులు, ఔషధ దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. సనయా, దక్షిణ హైనాన్ ద్వీపం, ఝౌకో, షెంజన్, తదితర ప్రాంతాల్లో పలు రకాల ఔషధాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. మరోవైపు చైనాలో ఉన్న తమ పౌరుల కోసం బయో ఎన్‌టెక్ ఎంఆర్‌ఎన్ఎ టీకాలను పంపిస్తున్నామని జర్మనీ తెలిపింది. ఇతర దేశాలకు చెందినవారు కూడా వీటిని తీసుకోవచ్చని పేర్కొంది.

# చైనా పరిస్థితి ఒక హెచ్చరిక

## కరోనాపై లోక్‌సభలో ఆరోగ్య మంత్రి కీలక ప్రకటన

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** కరోనా పరిస్థితిపై లోక్‌సభలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మాన్సుక్ మాండవియా కీలక ప్రటకన చేశారు. పొరుగుదేశం చైనాలో శరవేగంగా వ్యాప్తి చెందుతున్న వేరియంట్, మరణాలపైనా ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని గురువారం ఆయన లోక్‌సభలో ప్రసంగించారు. పొరుగు దేశం చైనాలో కేసుల పెరుగుదల, ప్రపంచానికి ఒక హెచ్చరికలాంటిది. అక్కడి కేసుల పెరుగుదల, మరణాలను చూస్తున్నాం. పరిస్థితి ముందు ముందు మరింత ఘోరంగా అక్కడ మారే అవకాశాలు ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే మన దగ్గర రద్దీ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ మాస్క్ కచ్చితంగా వాడేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను ఆయన కోరారు. ముఖ్యంగా కొత్త కరోనా వేరియంట్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని రాష్ట్రాలు జీనోమ్ సీక్వెన్సింగ్ చేయాలని, కరోనా ముప్పు ఇంకా తొలగిపోలేదని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా ప్రపంచంలో చాలా దేశాల్లో కేసులు పెరిగిపోతున్నాయి. కానీ భారత్‌లో మాత్రం ఆ ప్రభావం కనిపించడం లేదు. కాబట్టి ఈ సమయంలోనే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా చైనాలో కరోనా కేసులు, పెరుగుతుండడం చూస్తున్నట్లు తెలిపారు. మహమ్మారి పరిస్థితిని అదుపు చేసేందుకు ఆరోగ్య శాఖ అన్ని రకాలుగా సన్నద్ధంగా ఉందని, గతంలో రాష్ట్రాలకు ఆర్థికంగానూ సహకరించిందని ఆయన గుర్తుచేశారు. దేశంలో 220 కోట్ల వ్యాక్సిన్ షాట్స్ అందించినట్లు ఆయన ప్రకటించారు. పండుగలు, న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో కొవిడ్ జాగ్రత్తలు పాటించేలా చూడాలని, ప్రికాషనరీ డోసులు విషయంలో తగిన సూచనలు పాటించాలని కోరారు. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలకు వచ్చే ప్రయాణీకులలో ఆర్‌టి-పిసిఆర్ టెస్టులు ప్రారంభించినట్లు చెప్పారు.

## కావాలనే కరోనా అంటించుకున్న చైనా లేడీ సింగర్

**బీజింగ్, డిసెంబర్ 22:** కరోనా మరోసారి విజృంభిస్తుండటంతో ప్రపంచమంతా ఆందోళన చెందుతుండగా..జేన్ ఝాంగ్ అనే చైనా సింగర్ మాత్రం ఉద్దేశపూర్వకంగానే కరోనా వైరస్‌ను అంటించుకున్నారు. త్వరలో జరిగే నూతన సంవత్సర వేడుకల్లో తాను పాల్గొనాల్సి ఉన్నదని, ఆ సమయంలో కరోనా వస్తే ఇబ్బంది అవుతుందని, అందుకే ముందస్తుగా వైరస్‌ను అంటించుకున్నానని ఆమె చెబుతున్నారు. ఈ విషయాన్ని జేన్ స్వయంగా వెల్లడించడం గమనార్హం. నూతన సంవత్సర వేడుకల్లో ప్రదర్శన ఇచ్చే సమయానికి కరోనా బారిన పడ్తానేమోనని ఆందోళన చెందా..నాతోపాటు సహచరులకూ ఇబ్బంది కలుగుతుందని భావించా..అందుకే పాజిటివ్ వచ్చిన కొందరు వ్యక్తుల ఇళ్లకు వెళ్లా..దాంతో నాకూ వైరస్



సోకింది. నూతన సంవత్సర వేడుకలనాటికి వైరస్ నుంచి కోలుకునేందుకు సమయం దొరికింద్ని అంటూ జేన్‌ఝాంగ్ పేర్కొన్నారు. బాధితులను కలిసి వచ్చిన తర్వాత జ్వరం, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులులాంటి కొవిడ్ లక్షణాలు కనిపించాయని జేన్ తెలిపారు. అయితే, ఆ లక్షణాలు ఒక్కరోజు మాత్రమే ఉన్నాయన్నారు. ఓ రోజంతా విశ్రాంతి తీసుకున్న తర్వాత లక్షణాలు తగ్గిపోయాయని తెలిపారు. ఈ కథనాన్ని సౌత్‌చైనా మార్నింగ్ పోస్ట్ ప్రచురించింది. చైనాలో బిఎఫ్ 7 వేరియంట్ ఆందోళన కలిగిస్తున్నవేళ సింగర్ ఈ ప్రకటన చేయడం సోషల్ మీడియాలో వైరల్ అయింది.



## జనాభాలో చైనాను దాటుతున్న భారత్

**చైనా, డిసెంబరు 22:** ప్రపంచ దేశాల్లో జనాభా ఎక్కువగా ఉన్న దేశం ఏదంటూ చైనా అని వెంటనే జవాబు చెబుతుంటారు. కానీ త్వరలోనే చైనా స్థానంలో భారత్ అని జవాబు చెప్పాల్సి వస్తుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. మరో నాలుగు నెలల్లో అంటే 2023 ఏప్రిల్ నాటికి జనాభాలో మన దేశం ప్రపంచంలోనే నంబర్ వన్‌గా మారనుందని పేర్కొంటున్నాయి. చైనా జనాభా ప్రస్తుతం సుమారు 145 కోట్లు కాగా మన దేశ జనాభా 141 కోట్లుగా ఉంది. ఇటీవలి కాలంలో చైనాలో జననాల సంఖ్య పడిపోయింది. గతేడాది కేవలం 1.6 కోట్ల జననాలు మాత్రమే నమోదయ్యాయి. చైనాలో మరణాల సంఖ్యతో పోలిస్తే ఇది పెద్ద సంఖ్య కాదని నిపుణులు చెబుతున్నారు. 1983లో చైనా జనాభా వృద్ధి రేటు 2శాతంగా ఉండగా, ప్రస్తుతం 1.1 శాతం ఉంది. అంటే జననాల రేటు దాదాపు సగానికి పడిపోయింది. జననాల సంఖ్య పడిపోవడంతో చైనా ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల యువత జనాభా తగ్గి వృద్ధుల సంఖ్య ఎక్కువవుతోందని కలవరపడుతోంది. ఇటు భారత్‌లోనూ అదే పరిస్థితి. 1950లో భారత సంతానోత్పత్తి రేటు సగటున 5.7 శాతంగా ఉండగా, అది ఇప్పుడు రెండుకు తగ్గింది. అయితే సగటు ఆయుర్దాయం పెరగడంతో మరణాల సంఖ్య జననాలతో పోలిస్తే తక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. మరణాల రేటు తగ్గిపోవడం ఉంటుందన్నారు.

## పంజాబ్ పాక్ సరిహద్దుల్లో డ్రోన్ల కదలికలు

**అమృత్‌సర్, డిసెంబరు 22:** పంజాబ్ సరిహద్దులను దాటుకుని తరచుగా పాకిస్థాన్‌కు చెందిన డ్రోన్లు గగనతలంలో విహరిస్తుండటంపై సరిహద్దుల్లోని బిఎస్‌ఎఫ్‌దళాలు మరింత గస్తీని తీవ్రతరంచేసాయి. పాకిస్థాన్ సరిహద్దునుంచి తరచూ ఇటీవలికాలంలో ఉధృతంగా కురుస్తున్న మంచును అడ్డంపెట్టుకుని పాక్‌డ్రోనులు భారత్‌లో ప్రవేశిస్తున్నట్లు బిఎస్‌ఎఫ్ గుర్తించింది. ఈ డ్రోన్లద్వారా ఆయుధాలను జారవిడుస్తున్నాయి. అంతేకాకుండా గంజాయి వంటి మత్తు పదార్థాలను కూడా భారత ప్రాదేశికప్రాంతంలోకి విడిచిపెడుతున్నట్లు తెలుస్తోంది.ఈప్రాంతంలో దట్టంగా కురుస్తున్న మంచును ఆసరాగాచేసుకుని భద్రతా దళాలకు కనిపించకుండా డ్రోన్లు చక్కర్లు కొడుతున్నట్లు కూడా బిఎస్‌ఎఫ్ గుర్తించి ఈప్రాంతంలో పెట్రోలింగ్‌ను పెంచింది. అలాగే చెక్‌పాయింట్లుకూడా పెంచింది. స్మగ్లర్ల కార్యకలాపాలను కఠినంగా అణిచివేయాలని సరిహద్దులోని సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు బిఎస్‌ఎఫ్ సీనియర్ అధికారులు చెపుతున్నారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఈ ఏడాది ఇప్పటివరకూ 200కిపైగా పాకిస్థాన్‌డ్రోన్లు చక్కర్లు కొట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన మంచు దుప్పటితో ఈప్రాంతం మొత్తంకప్పుకోవడంతో స్మగ్లర్లకు ఈ అంతర్జాతీయ సరిహద్దు హబ్‌గా మారుతోంది. ఈ మంచుకారణంగానే ఎవ్వరికీ ఏం జరుగుతుందో కూడా కనిపించే పరిస్థితి ఉండదు. బిఎస్‌ఎఫ్ దలాలు కేవలం శబ్దాలుచేయడంద్వారా వీటిని గుర్తించి కట్టడిచేస్తున్నారు. ఒక్కనెలరోజుల్లోనే ఎనిమిది డ్రోన్లను బిఎస్‌ఫ్ జవాన్లు కూల్చివేసారు. వాటిలో ఆరు రోఆటార్లతో ఉన్న హెక్సాకాప్టర్లు కూడా ఉన్నాయి. అమృత్‌సర్, తరన్‌తరన్, ఫజిల్లాక జిల్లాల్లోనే తరచూ డ్రోన్ల విహారం కనిపిస్తోందని తెలుస్తోంది. రాత్రిసమయాల్లోను, తెల్లవారురుఝాము సమయాల్లోను ఈ రాకపోకలు ఎక్కువ ఉన్నాయి. సమ్మగ్లర్లు డ్రోన్లకు ఉన్న లైట్లు కనిపించకుండా వాటికి స్టిక్కర్లు వేయడంతో వాటినుంచి వెలుతురు కూడా కనిపించడంలేదు. ఇదే నెలలోనే బిఎస్‌ఎఫ్ దళాలు 25 కిలోల గంజాయి ఒక పిస్తోలు, 50 రౌండ్ల సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పాకిస్తానీ డ్రోన్‌నుంచివీటిని ఫాజిల్కా ప్రాంతంలో జారవిడిచారు. ఈజిల్లాలోని వ్యవసాయ క్షేత్రంలో రాత్రి రెండుగంటలప్రాంతంలో బిఎస్‌ఎఫ్ 25 కిలోల గంజాయినా స్వాధీనంచేసుకుంది.

గట్టిఅజైబ్‌సింగ్‌గ్రామం పరిధిలో పాక్, భారత్ సరిహద్దులకు ఇరువైపులా కూడా చట్టవ్యతిరేక కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు బిఎస్‌ఎఫ్ గుర్తించింది. బిఎస్‌ఎఫ్‌దళాలు తరచూ సరిహద్దు వెంబడి కంచె ఉన్నప్పటికీ వాటికి సమీపంలో స్మగ్లర్లు తమ అక్రమ కార్యకలాపాలను ముమ్మరంచేస్తున్నారు. ఇందుకోసం దట్టంగా కురుస్తున్న మంచు వారికి వరంగా లభిస్తోంది. తనిఖీల్లో ఇటీవలే పివిసి పైప్, 25 ప్యాకెట్ల గంజాయి లభించినట్లు బిఎస్‌ఎఫ్ అధికారులు తెలిపారు.

## మార్చిలో సెట్ పరీక్ష

### 30వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్)-2022ను మార్చి, 2023లో నిర్వహించనున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులకు అర్హత గల ఈ సెట్ పరీక్షను వచ్చే యేడాది మార్చిలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 30 నుంచి స్వీకరించనున్నట్టు టీఎస్ సెట్-2022 మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ సి మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెట్-2022కి సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించారు. పరీక్షను కంప్యూటర్ బేస్డ్‌గా నిర్వహించనున్నారు. పరీక్షలను 2 పేపర్లతో నిర్వహించనున్నట్టు మెంబర్ సెక్రటరీ ప్రకటనలో పేర్కొన్నారు. పేపర్-1లో 50 ప్రశ్నలు.. 100 మార్కులు ఉండగా.. పేపర్-2లో 100 ప్రశ్నలు.. 200 మార్కులు ఉంటాయని తెలిపారు. 3 గంటలపాటు పరీక్షను నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈ నెల 30 నుంచి స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలంగాణ సెట్ అధికారిక వెబ్‌సైట్‌లో చూడవచ్చని.. అలాగే ఉస్మానియా యూనివర్సిటీ అధికారి వెబ్‌సైట్‌లోనూ పొందుపర్చినట్టు తెలిపారు.




## జనవరి నుండి మారుతి కార్ల ధరల పెంపు

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ద్రవ్యోల్బణం నేపథ్యంలో కొత్త ఏడాది నుండి కార్ల ధరలను పెంచాలని మారుతీ సుజుకి యోచిస్తోంది. ఎలక్ట్రానిక్ విడి భాగాల కొరత ప్రధానంగా దేశీయ మోడళ్లలో వాహనాల ఉత్పత్తిపై స్వల్ప ప్రాభావం చూపింది. ద్రవ్యోల్బణం, నియంత్రణ వంటి కారణాలతో వ్యయం ఒత్తిడిని పేర్కొంటూ జనవరి నుండి మోడళ్ల వారీగా ధరలను పెంచాలని ఆలోచన చేస్తున్నట్లు వాహన తయారీ సంస్థ మారుతీ సుజుకి ఇండియా గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. కంపెనీ ఖర్చును తగ్గించడానికి, పెరుగుదలను పాక్షింగా భర్తీ చేయడానికి గరిష్ట ప్రయత్నం చేస్తున్న సందర్భంలో ధరల పెరుగుదల ద్వారా కొంత ప్రభావాన్ని చూపడం తప్పనిసరి అవుతోందని వెల్లడించింది. ఆటోమేకర్ నంబరులో దాని మొత్తం అమ్మకాలలో 14 శాతం పెరుగుదలను నివేదించిందని పేర్కొంది. మారుతీ సుజుకి గత నెలలో 1,59,044 యూనిట్లను విక్రయించిందని వివరించింది. గత ఏడాది ఇదే సమయానికి 1,39,184 యూనిట్లను విక్రయించినట్లు తెలియచేసింది. అమ్మకాలు పెరుగుతున్నప్పటికీ ఎలక్ట్రిక్ కాంపొనెంట్స్ కొరత ప్రధానంగా దేశీయ మోడళ్లలో వాహనాల ఉత్పత్తిపై స్వల్ప ప్రభావం చూపింది. దీన్ని తగ్గించడానికి కంపెనీ అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. కంపెనీ దేశీయ విక్రయాలు గత ఏడాది నవబరు నెలలో 1,17,791 యూనిట్ల నుండి 18 శాతం పెరిగి 1,39,306 యూనిట్లకు చేరుకున్నట్లు చెప్పింది. ఆల్టో, ఎస్ ప్రెస్సో వంటి మినీ కార్ల విక్రయాలు గత ఏడాది ఇదే నెలలో 17,473 యూనిట్ల నుండి 18,251 యూనిట్లకు పెరుగుదల నమోదైనట్లు పేర్కొంది. ఇక స్విఫ్ట్, సెలెరియో, ఇగ్నిస్, బాలెనో, డిజైనర్ అమ్మకాలు గత ఏడాది నవంబరు నెలలో 57,019 యూనిట్ల నుండి 72,844 యూనిట్లకు పెరుగుదల చోటు చేసుకున్నట్లు వివరించింది. మిడ్ సైజ్ సెడాన్ సియాజ్ అమ్మకాలు 1,554 యూనిట్లగా ఉండగా, విటారా బ్రెజ్జా, ఎస్ క్రాస్, ఎర్టిగా అమ్మకాలు ఈ ఏడాది నవంబరులో 32,563 యూనిట్లకు పెరిగినట్లు వెల్లడించింది. మరోవైపు ఎగుమతులు గత ఏడాది ఇదే నెలలో 21,393 యూనిట్ల నుండి 19,738 యూనిట్లకు పడిపోయాయని పేర్కొంది. కాగా మారుతీ సుజుకి ఇండియా షేర్లు బిఎస్ఇలో 1.58 శాతం తగ్గి 8,815 వద్ద ట్రేడవుతున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది.

# కృష్ణా జలాల వాటా తేల్చండి!

- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి
- కేంద్రం 157 మెడికల్ కళాశాలలు ఇచ్చినా రాష్ట్రానికి ఒక్కటీ లేదు
- రాష్ట్ర పథకాలను కాపీ కొడుతున్న బిజెపి
- మెడికల్ హబ్‌గా పాలమూరు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, డిసెంబరు 22, ప్రభాతవార్త :** కేంద్రంలోనీ బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఇక్కడి నేతలకు చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇచ్చేలా కృషి చేయాలని మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. పాలమూరుకు వచ్చిన మోడీ ఎన్నికల సందర్భంగా మాట్లా డుతూ గత యూపీఏ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కట్టలేదు అన్నారని, మరి మీరు ఎందుకు కట్టలేదో చెప్పాలని ప్రశ్నించారు. నికర జలాలు కేటాయిస్తే కేసులు ఉండవు, ట్రిబ్యునల్ ఉండదు ఎందుకు ఆలస్యం చేస్తున్నారో చెప్పాలన్నారు. కేసీఆర్ ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా పట్టించుకోవడం లేదో చెప్పాలన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ స్థలంలో రూ300 కోట్లతో 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. తెలంగాణ ప్రాంతానికి సమైక్య పాలనలో 70 ఏళ్లలో 3 మెడికల్ కళాశాలు మాత్రమే ఉంటే స్వరాష్ట్రంలో 8 ఏళ్లలోనే 12 మెడికల్ కళాశాలలు ప్రారంభించుకున్నామని అది సీఎం కేసీఆర్ చిత్తశుద్ధి అని తెలిపారు.

### పాలమూరు పచ్చబడ్డది

పల్లెపల్లెలో పల్లేర్లు మొలిచే పాలమూరులోనే అంటూ పాటలు పాడుకునే పరిస్థితి నుంచి పాలమూరు పచ్చని పైట కప్పుకొన్న పరిస్థితికి మనం చేరుకున్నామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కరువు ప్రాంతంగా పేరొందిన పాలమూరు నేడు జల వనరులతో కళకళలాడుతున్నదని పేర్కొన్నారు. ఉపాధి లేక వలసలు పోయిన ఈ ప్రాంతం ఉపాధికి కేరాఫ్‌గా మారిందన్నారు. తెలంగాణపై అందులోనే పాలమూరుపై కేసీఆర్‌కు అమితమైన ప్రేమ ఉందని అందుకే రాష్ట్రంలో తొలి మెడికల్ కళాశాలను మహబూబ్‌నగర్‌లోనే ప్రారంభించారని మంత్రి హరీశ్‌రావు గుర్తుచేశారు. ఒకే జిల్లాలో మూడు మెడికల్ కళాశాలు ఉన్న జిల్లా దేశంలోనే ఏది లేదని, ఆ ఘనత మహబూబ్‌నగర్‌కు దక్కిందన్నారు.

### యుపి మంత్రి మనకు చెబుతున్నాడు..

ఇటీవల గద్వాల జిల్లాలో పర్యటించిన కేంద్రమంత్రి మహేంద్రనాథ్ దవాఖానలో వసతులు బాగా లేవని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దవాఖానల తీరు, రోగులకు వసతుల కల్పన విషయంలో కేంద్రంలోని నీతి అయోగ్ సంస్థలో ఇచ్చిన ర్యాంకింగ్‌లో తెలంగాణకు 3వ స్థానం ఉంటే యూపీ 25వ స్థానంలో ఉందన్నారు. 25వస్థానంలో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన కేంద్రమంత్రి మనకు నీతులు చెబితే వింటామా అంటూ ఎద్దేవా చేశారు.

157 మెడికల్ కాలేజీల్లో తెలంగాణకు ఒక్కటటి కూడా ఇవ్వకున్నా సొంత నిధులతో 12 కళాశాలలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. పాలమూరుకు మంత్రి హరీశ్‌రావు వరాల జల్లు కురిపించారు. నర్సింగ్ కళాశాలకు రూ.50కోట్లు కేటాయించారు. జనవరి నెలలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీంతోపాటు పారామెడికల్ కోర్సులను ప్రారంభించాలని ఆదేశించారు. కేంద్రంలోని బీజేపీ తెలంగాణ పథకాలను కాపీ కొడుతున్నదన్నారు. రైతుబంధు, రైతుబీమా, మిషన్ కాకతీయలాంటి పథకాలను పేర్లు మార్చి కాపీ కొడుతుందన్నారు.



సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, కశిరెడ్డి నారాయణరెడ్డి

ఇటీవలే 969 వైద్య పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ బీజేపీ పాలనను వైద్య విద్యార్థులు అర్థం చేసుకోవాలంటూ ఉదాహరణతో వివరించారు.

### మెడికల్ హబ్‌గా పాలమూరు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఒకప్పుడు వైద్యం కోసం హైదరాబాద్‌లాంటి ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వచ్చేదని కొన్ని సార్లు దారిలోనే ప్రాణాలు పోయే సంఘటనలు ఎన్నో చేశామని అలాంటి దుస్థితి రావొద్దని సకల వసతులతో 1000 పడకల ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. విదేశాలు, ఇతర ప్రాంతాల నుంచి మహబూబ్‌నగర్‌కు వైద్యం కోసం తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం మెడికల్, ఐటీ హబ్‌గా పాలమూరు రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద బ్యాటరీ కంపెనీ అమర్ రాజాకు చెందిన రూ.9500కోట్లతో అతి పెద్ద రానున్నదన్నారు.

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చితే..

# తల నరుక్కోవడానికైనా సిద్ధం

- బిఆర్ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి : బండి సంజయ్

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చితే చెప్పుతో కొట్టించు కోవడంతోపాటు తల నరుక్కోవ డానికి తాను సిద్ధంగా ఉన్నానని బిజె పి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సవాల్ విసిరారు. సెస్ ఎన్నికల్లో భాగంగా గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కార్యకర్తల సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ ఇటీవల మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలకు ఘాటైన సమాధానం ఇచ్చారు. 'మంత్రి కెటిఆర్ నన్ను చెప్పుతో కొడుతాడట.. సిఎం కెసిఆర్ తల ఆరు ముక్కలుగా నరుకుతా అంటాడు.. కెసిఆర్ బిడ్డ.. ఎంపి ధర్మపురి అరవింద్‌ను చెప్పుతో కొడుతానని అంటది' అంటూ కెసిఆర్ కుటుంబానికి అహంకారం ఎక్కువైందని ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రైతుల రుణమాఫీ, అర్హులైన నిరుపేదలందరికి రెండు పడకగదుల ఇళ్లు, ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇస్తే చెప్పుతో కొట్టించుకుంటానని, తల నరుక్కుంటానని మంత్రి కెటిఆర్‌కు సంజయ్ సవాల్ చేశారు. దివాలా తీసిన కంపెనీలు పేరు మార్చినట్లు టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చాడని, ఢిల్లీలో కార్యాలయం ప్రారంభించినా ఎవరు పట్టించుకోలేదని తెలిపారు. బిఆర్ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి అని ఆరోపించారు. బిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే నెత్తిన చెప్పులు పెట్టుకునిపోయే పరిస్థితి వస్తుందన్నారు. సెస్ ఎన్నికల్లో గతంలో అవినీతికి పాల్పడిన వారిని కెటిఆర్ సంకన పెట్టుకుని తిరుగుతున్నారని ఆరోపించారు. సెస్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిం చాలని ఆయన కోరారు. ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేస్తూ ప్రజలకు సెస్‌పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు రాణి రుద్రమ, బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవునూరి రమాకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, పట్టణ అధ్యక్షుడు అన్నల్‌దాస్ వేణు, నాయకులు గాజుల వేణు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్

## ఫిలింనగర్‌లో కోటి విలువైన బంగారం, డైమండ్స్ చోరీ

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫిలింగనర్ సైట్2లో భారీ చోరి జరిగింది. 4 ఆభరణాల తయారీ సంస్థలో విలువైన వజ్రాలు, బంగారం చోరీకి గురైంది. ఫిలింనగర్‌లోని పవన్ కుమార్ అనే వ్యక్తి శమంకత డైమండ్స్ షాపు నిర్వహిస్తున్నారు. గుజరాత్‌లోని సూరత్ నుంచి బంగారం ముడిసరుకు తీసుకువచ్చి ఆర్డర్స్‌పై ఆభరణాలు తయారుచేయించి ఇస్తుంటారు. యజమాని పవన్ మంగళవారం ముడి సరుకును లాకర్‌లో పెట్టి వెళ్లారు. బుధవారం షాప్‌నకు వచ్చిన లాకర్‌ను తెరిచి చూసేసరికి బంగారం కనిపించలేదు. దీంతో కంగారుపడిన పవన్.. షాపులో అన్నిచోట్లా వెతికాడు. చివరకు బంగారం చోరీ అయ్యిందని గుర్తించి వెంటనే బంజారాహిల్స్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనలో కోటి రూపాయల విలువ చేసే డైమండ్స్, ముడిసరుకు చోరీకి గురైనట్లు పవర్‌కుమార్ పోలీసులకు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి నుంచి గ్రూప్-4 దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 9,168 గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి నేటి(శుక్రవారం) నుంచి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) దరఖాస్తులను స్వీకరించనుంది. దరఖాస్తులను జనవరి 12 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనుంది. రాష్ట్రంలోని 9,168 గ్రూప్-4 పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ఈ నెల 1న నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 25 ప్రభుత్వ శాఖల్లో ఉన్న 9,168 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ నంబర్ 19/2022ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నేటి నుంచి జనవరి, 12, 2023 వరకు స్వీకరించనున్నారు. పరీక్షను ఏప్రిల్ లేదా మే నెలలో నిర్వహించనున్నట్టు కమిషన్ ప్రకటన విషయం తెలిసిందే. గ్రూప్-4 ఉద్యోగాల్లో 6,859 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 1,862 వార్డ్ ఆఫీసర్ పోస్టులు, 429 జూనియర్ అకౌంటెంట్ పోస్టులు, మరో 18 జూనియర్ ఆడిటర్ పోస్టులు ఉన్నాయి.

# 32 జిల్లాల్లో 32 పెట్రోలు బంకుల ఏర్పాటు

- పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** పౌరసరఫజాల సంస్థ ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేశించాలని సంస్థ చైర్మన్ సర్ధార్‌రవీందర్‌సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో ఎండి వి.అనిల్‌కుమార్‌తో కలిసి చైర్మన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్రకార్యాలయంలోని హెచ్ఐడిలో పాటు జిల్లా మేనేజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మాట్లాడుతూ హైదరాబాద్ మినహా 32 జిల్లాలో 32 పెట్రోల్ బంకులను ఏర్పాటుకు యుద్ద ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. 30 రోజులలో లక్ష్యాన్ని చేరుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఆ తరువాత ప్రతి జిల్లాలో ఎల్‌పిజి సెంటర్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీని ద్వారా ప్రజలకు ప్రభుత్వం తరుపున మంచి సేవలు అందించడమే కాకుండా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయన్నారు.

ప్రస్తుతం మూడు బంకులు, 11 ఎల్‌పిజి సెంటర్లతో సంస్థకు రూ.5కోట్ల రూపాయల ఆదాయం వస్తుందన్నారు. రానున్న రోజుల్లో రూ.20కోట్లకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంస్థ గోదాములలో, రైసు మిల్లులో విధిగా 10 నుంచి 50 మొక్కలు నాటించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ వేలకోట్ల రూపాయల సబ్సిడీ భారాన్ని భరించి పేదలకు ప్రజాపంపిణీ ద్వారా రూ.1కే కిలోబియ్యాన్ని అందిస్తున్నారు. ఈ బియ్యం అర్హులకే అందేలా చర్యలు తీసుకోవాలని, పక్కదారి పట్టకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బియ్యం అక్రమరవాణా, రీ సైక్లింగ్‌లకు చెక్ పెట్టేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో మధ్యాహ్న బోజనానికి అందించే బియ్యం నాణ్యతను పరిశీలించి అక్కడి విద్యార్థులతో భోజనం చేయాలని జిల్లా మేనేజర్లకు సూచించారు.

## అసెంబ్లీలో టిఆర్ఎస్ పేరు బిఆర్ఎస్‌గా మార్పు

### బులెటిన్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 22:** భారత రాష్ట్ర సమితిగా టిఆర్ఎస్ పరివర్తనం నేపథ్యంలో శాసనసభ, మండలిలోనూ పార్టీ పక్షం పేర్తు అధికారికంగా మారాయి. ఇక నుంచి భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్షంగా వ్యవహరించనున్నాయి. పార్టీ పేరు మారిన తరుణంలో శాసనసభ, మండలి రికార్డుల్లోనూ పేరు మార్చాలని టిఆర్ఎస్ శాసనసభా పక్ష నేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కౌన్సిల్ చైర్మన్, అసెంబ్లీ స్పీకర్‌లకు లేఖ రాశారు. పార్టీ పేరు మారుస్తూ కేంద్ర ఎన్నికల సంఘం రాసిన లేఖను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఆ విజ్ఞప్తికి అనుగుణంగా టిఆర్ఎస్ శాసనసభా పక్షం పేరును బిఆర్ఎస్ శాసనసభా పక్షంగా మారుస్తూ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుగుణంగా రికార్డుల్లో మార్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. పేరు మార్పునకు సంబంధించి శాసనసభ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు గురువారం సాయంత్రం బులెటిన్ జారీ చేశారు. దాదాపు 9 ఏళ్లుగా తెలంగాణను ఏలుతోన్న తెలంగాణ రాష్ట్ర సమితి(టిఆర్ఎస్) ఇటీవల జాతీయ రాజకీయాలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే దసరా పండుగ రోజు సిఎం కెసిఆర్ భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) పార్టీని ప్రకటించారు.

## చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ : సిఎస్ సోమేశ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** జీవకోటికి ప్రాణవాయువును అందించే చెట్లను నాటడం మనందరి బాధ్యత అని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ అన్నారు. గురువారం సిఎస్ తన పుట్టిన రోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా నెక్లెస్ రోడ్డులోని సంజీవయ్య పార్కులో మొక్కలు నాటారు. అనంతరం సోమేష్‌కుమార్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత, భవిష్యత్తు తరాల బాగుకోసం, ప్రకృతి పట్ల అవగాహనతో ఎంపి జోగినిపల్లి సంతోష్‌కుమార్ ప్రారంభించిన ఈ మొక్కల యజ్ఞం గ్రీన్ ఇండియా చాలెంజ్ అద్భుతమైన కార్యక్రమం అన్నారు. ప్రతి ఒక్కరు హరితహారం, అదేవిధంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొని మొక్కలు నాటాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి, వెంకటేష్, మంజూలారెడ్డి తదితరులు

## పిఎసిఎస్ చైర్మన్లకు గౌరవ వేతనం పెంచడం హర్షణీయం

### వ్యవసాయ సహకార సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర వాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్) చైర్మన్లకు గౌరవ వేతనం పెంచుతూ జీవో విడుదల చేయడం హర్షనీయమని పిఎసిఎస్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఏసురెడ్డి దయాక్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి సందెల వెంకటేష్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ చైర్మన్లకు గౌరవేతనం కొరకు గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కార్యవర్గాలను ఏర్పరచుకుని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళామన్నారు. గతంలో చైర్మన్ల వేతనం రూ.1250గా ఉండేదని ప్రస్తుతం స్థాయిని బట్టి 5వేలనుంచి 15వేలవరకు పెంచుతూ ప్రభుత్వం జీవో ఇచ్చిందిందన్నారు. ఇందుకు సహకరించిన మంత్రులు కెటిఆర్, నిరంజన్‌రెడ్డి, ప్లానింగ్ కమిషన్ అధ్యక్షులు వినోద్‌కుమార్, టిఎస్‌సిఏబి చైర్మన్ కోదూరి రవీందర్, వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, కమిషనర్ రఘునందన్‌రావు, ఎండీ మరళీధర్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పిఏసిఎస్ అధ్యక్షులు రైతుల వెంట ఉంటూ అన్ని రకాల రైతు సేవలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కంకంటి మంజులారెడ్డి, అధికార ప్రతినిధి ఆవుల రామారావు, వైస్ ప్రెసిడెంట్ నల్లచంద్రశేఖర్‌రెడ్డి, అలీబిన్ అహ్మద్, బుచ్చిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, అంగన్న, సుదర్శన్‌గౌడ్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం!

- పోలీసులు, విద్యా శాఖ సమన్వయంతో పని
- వర్సిటీల్లో డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ జరగకుంగా చర్యలు
- మార్గదర్శకాల అనంతరం చట్టం
- వాటి రూపకల్పన కోసం విసిలు, పోలీసు అధికారులతో విద్యా మంత్రి సబిత సమావేశం



**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో చదువుతున్న పాఠశాల నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఉన్న విద్యార్థుల రక్షణ కోసం తీసుకోవల్సిన చర్యలపై రాష్ట్ర సర్కార్ దృష్టి పెట్టింది. విద్యార్థుల రక్షణ కోసం చట్టం తీసుకురావాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా విద్యార్థినులకు విద్యా సంస్థల్లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడటానికి చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఈ నెల 19 నుంచి 21 వరకు పాఠశాల స్థాయి అధికారులు, ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలతో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ సమావేశం నిర్వహించారు.

గురువారం యూనివర్సిటీల్లోని విద్యార్థుల రక్షణ కోసం తీసుకోవల్సిన చర్యలపై విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డినే పోలీసు ఉన్నతాధికారులు, తెలంగాణ ఉన్నత విద్యా మండలి, యూనివర్సిటీల వీసీలతో సమావేశం నిర్వహించింది. సమావేశంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్, డీజీపీ మహేందర్‌రెడ్డి, అడిషనల్ డీజీపీ స్వాతిలక్రా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనందర్, షీ టీమ్ డీఐజీ సుమతి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థల్లోని విద్యార్థుల రక్షణ చర్యల కోసం సమావేశం నిర్వహించిన ఉన్నత విద్యా మండలికి, హాజరైన పోలీసు ఉన్నతాధికారులను అభినందించారు. పోలీసులు, విద్యా శాఖ అధికారులు కలిసి సమన్వయంతో పనిచేసి విద్యార్థుల రక్షణ కోసం మంచి చర్యలు తీసుకురావాలని సూచించారు.

యాంటి ర్యాగింగ్ చట్టం తీసుకురావడానికి పోలీసు శాఖ వారితో చర్చించి అవసరమైన మార్గదర్శకాలను రూపొందించాలన్నారు. యూనివర్సిటీల్లో స్టూడెంట్ కౌన్సిలర్స్‌ను ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. యూనివర్సిటీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉన్నత విద్యా శాఖ రాష్ట్రంలోని ప్రైవేటు హాస్టల్స్, ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై పర్యవేక్షణ చేయాలని సూచించారు.

విద్యార్థులకు కేవలం విద్యనే కాకుండా సమాజంలో మంచి పౌరుడిగా ఎదగడానికి సరైన మార్గనిర్దేశనం చేయాలని డీజీపీ మహేందర్‌రెడ్డి సూచించారు. ర్యాగింగ్ నివారణతోపాటు సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాల్లో విద్యా శాఖతో కలిసి పోలీస్ శాఖ కూడా పనిచేయనున్నట్లు తెలిపారు. యూనివర్సిటీల్లో సేఫ్టీ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని డీజీపీ మహేందర్‌రెడ్డి సూచించారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మాట్లాడుతూ ప్రస్తుతం యూనివర్సిటీల్లో కొనసాగుతున్న లింగవివక్ష, లైగింకవేధింపులు వంటి సమస్యలే కాకుండా కొత్తగా డ్రగ్స్ వాడకం, సైబర్ క్రైమ్స్ చేసే ఆలోచనలు విద్యార్థుల్లో రావడం జరుగుతోందన్నారు. అటువంటి వాటిని ముందుగానే పసిగట్టి వాటిని లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం యూనివర్సిటీలు, పోలీసులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోని వివిధ యూనివరిసటీల్లో ఉపయోగిస్తున్న అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి విద్యార్థులకు ఎలా రక్షణ ఇవ్వాలనే అంశాలను కూడా పరిశీలిస్తున్నట్టు తెలిపారు. గురువారం జరిగిన సమావేశం లాంటి సమావేశాలు మరో రెండు, మూడు జరిగితే అప్పుడు విద్యార్థుల రక్షణ కోసం తీసుకోవల్సిన మార్గదర్శకాలను రూపొందించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.



# కొండపై రాజకీయాలు మాట్లాడను

## తెలంగాణ మంత్రి జగదీశ్

**తిరుమల, డిసెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడాలని, ప్రజలకు మెరుగైన సంక్షేమపథకాలు అమలుచేసి సేవలందించాలని తెలంగాణా మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. అంతేతప్ప రాజకీయంగా ప్రజలకు ఇబ్బంది పెట్టబోమ న్నారు. తిరుమలలో భక్తులకు గదుల డిపాజిట్‌లకు సంబంధించి చాలావరకు భక్తులు గదులు ఖాళీచేసినా డిపాజిట్ రావడం లేదని ఫిర్యాదులు ఉన్నాయని, ఈ సమస్యను టిటిడి పరిష్కరించాలన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్న దర్శనార్థం కుటుంబంతో కలసి వచ్చామని, స్వామివారి దర్శనం ఆనందంగా జరిగిందని, స్వామివారి ఆశీస్సులందుకున్నామన్నారు. ఇక్కడ రాజకీయాలు గురించి మాట్లాడటం మంచిదికాదని, మాట్లాడబోమని తెలంగాణా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, ప్రకాశ్‌గౌడ్, వివేకానందరెడ్డి, సుభాష్‌రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వెటర్నరీ, హార్టికల్చర్ శాఖల్లో ఉద్యోగాల భర్తీ

## నోటిఫికేషన్లను జారీ చేసిన టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మరో రెండు ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడ్డాయి. వెటర్నరీ శాఖలోని అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు, హార్టి కల్చర్ శాఖలోని హార్టికల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) గురువారం నోటిఫికేషన్లను జారీ చేసింది. వెటర్నరీ శాఖలోని 185 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్(క్లాస్-ఏ అండ్ బి) పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ నంబర్ 23-2022ని టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. దరఖాస్తులను డిసెంబర్ 30 నుంచి స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో జనవరి 19 వరకు స్వీకరించనున్నట్టు కమిషన్ కార్యదర్శి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హార్టి కల్చర్ శాఖలోని 22 హార్టి కల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ నంబర్ 24-2022ను కమిషన్ జారీ చేసింది. దరఖాస్తులను జనవరి 3 నుంచి స్వీకరించనున్నారు. జనవరి 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు.

## మాజీమంత్రి వెంకటస్వామి వర్ధంతి..

# నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** లోకసభ మాజీ ప్రతిపక్ష ఉపనాయకులు, మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. సిడబ్ల్యుసి సభ్యులు దిగ్విజయ్ సింగ్ ఆయన చిత్రపటానికి పూలుచల్లి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, సీనియర్ నేతలు వి.హనుమంతరావు, హర్కర వేణుగోపాల్, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, నాయకులు కుమార్‌రావు, సుధీర్‌రెడ్డి, మెట్టు సాయికుమార్‌లు పాల్గొన్నారు.

## పాలమూరు, డిండి ప్రాజెక్టులకు అనుమతులు లేవంటూ

# ప్రభుత్వానికి రూ.920 కోట్ల జరిమానా

## మూడు నెలల్లో చెల్లించాలని హరిత ట్రిబ్యునల్ తీర్పు

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** అనుమతులు లేకుండానే పామూరు రంగారెడ్డి, డిండి సాగు నీటి ప్రాజెక్టులకు నిర్మాణాలు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ జాతీయ హరిత ట్రైబ్యునల్, చెన్నై బెంచ్ తెలంగాణ ప్రభుత్వానికి భారీగా జరిమానా విధించింది. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం జాతీయ హరిత ట్రైబ్యునల్ ఈ తీర్పునిచ్చింది. ఇందులో భాగంగా ప్రాజెక్టు వ్యయంలో 1.5 శాతం అంటే సుమారు 920 కోట్ల రూపాయల వరకూ జరిమానా విధించింది. ఈ జరిమానాను మూడు నెలల్లో చెల్లించాలని, ఈ మొత్తాన్ని కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ (కేఆర్ఎంబీ) వద్ద జమ చేయాలని ఆదేశించింది. పర్యావరణంతో సహా పలు అనుమతులు లేవని ప్రాజెక్టు నిర్మాణాలు నిలుపుదల చేయాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలు అమలు చేయడం లేదని జాతీయ హరిత ట్రైబ్యునల్‌లో కోస్గి వెంకటయ్య అనే వ్యక్తి పిటీషన్ దాఖలు చేశారు. ఇదే అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు, కర్నూలుకు చెందిన చంద్రమౌలేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన అనుబంధ పిటీషన్లపై చెన్నై బెంచ్ విచారణ చేపట్టింది. పర్యావరణ అనుమతులు లేకుండా నిర్మించిన పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాల వ్యవహారంలో అనుసరించిన విధానాన్ని పాలమూరు రంగారెడ్డి, డిండి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం విషయంలోనూ అమలు చేస్తున్నట్లు జాతీయ హరిత ట్రైబ్యునల్ తీర్పులో పేర్కొంది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన కేసులో పర్యావరణ అనుమతులు లేకుండా ప్రాజెక్టు నిర్మించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి రూ. 300 కోట్లు జరిమానా విధించింది. దీంతో పాటు పర్యావరణ నష్ట పరిహారం కింద పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో రూ. 528 కోట్లు, డిండి ప్రాజెక్టులో రూ.92 కోట్లు జరిమానా వేసినట్లు ఎన్జీటీ తన తీర్పులో పేర్కొంది. కాగా పాలమూరు రంగారెడ్డి సాగు నీటి ప్రాజెక్టు పర్యవేక్షణకు కేంద్ర ప్రభుత్వ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది.

# గుజరాత్ పిసిసి చీఫ్ రాజీనామాకు డిమాండ్

## ఎన్నికల పనితీరుపై మాజీ ఎమ్మెల్యేలు, నేతల తిరుగుబాటు

**అహ్మదాబాద్, డిసెంబరు 22:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా ఓటమి పాలయిన కాంగ్రెస్ ఇపుడు అంతర్గత తిరుగుబాటును ఎదుర్కొంటోంది. ఓటమి పాలయిన 16 మంది మాజీ ఎమ్మెల్యేలు రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ థాకర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పాదయాత్ర కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో అనేకమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు పార్టీ అధ్యక్షుడు రాజీనామాచేసిన తర్వాతనే తాము పార్టీకోసం పనిచేస్తామని అల్టిమేటమ్ ఇచ్చారు. ఇందుకోసంశుక్రవారం ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను కూడా కలవాలనినిర్ణయించారు. అయితేపార్టీ వర్గాలప్రకారం గుజరాత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు కూడా తన రాజీనామాను ఢిల్లీ హైకమాండ్‌కు పంపించనున్నట్లు తెలుస్తోంది. గుజరాత్ పిసిసి అధ్యక్షుడు జగదీష్ థాకర్ అధ్యక్షతన ముందురోజు నిర్వహించిన సమావేశంలో



ఎక్కువ మంది నాయకులు పార్టీ ఓటమిపై ఆగ్రహం వ్యక్తంచేయడంతోపాటు థాకర్ పనితీరును కూడా దుయ్యబట్టారు. ఫిబ్రవరిలోనిర్వహించనున్న పాదయాత్రకోసం పార్టీశ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ యాత్రను అన్ని అసెంబ్లీ స్థానాలు, తాలూకాల్లోకూడా నిర్వహించాలనినిర్ణయించారు. అయితేకొందరునేతల నిరసనతో ఈ అజెండాకు బ్రేక్‌పడింది. సమావేశంలో మొత్తం 16 మంది ఎమ్మెల్యేలు, జిల్లా నగర అధ్యక్షులు పార్టీనేతల తీరుపై నిప్పులు కురిపించారు. ప్రత్యేకించి పిసిసిచీఫ్‌ను మార్చాలని పట్టుబట్టారు. సూరత్ కాంగ్రెస్ అధ్యక్షుడుహస్‌ముఖ్‌దేశాయి మాట్లాడుతూ 15 మందికిపైగా మాజీ ఎమ్మెల్యేలు పిసిసిచీఫ్ రాజీనామా డిమాండ్‌చేసారని తెలిపారు. పార్టీ ఓటమికి ఆయనే బాద్యతవహించాలని కోరినట్లు తెలిపారు. ఎన్నికలకోసం వచ్చిన నిధులను కూడా పంపిణీచేయలేదని, రాష్ట్రనాయకత్వం సమానపంపిణీచేయలేదని కొందరు అభ్యర్థులకు ఎక్కువ వస్తే మరికొందరికి తక్కువ వచ్చిందని, కొందరికి అసలు రానేలేదని వెల్లడించారు. గడచిన 25 ఏళ్లుగా అనుసరించిన వ్యూహాన్ని అమలుచేయడంలో కాంగ్రెస్ రాష్ట్రంలో విఫలం అయిందని మాజీలు పేర్కొన్నారు. ఆరునెలల వయసున్న పార్టీ గుజరాత్‌లో తన స్థాయిని మెరుగుపరుచుకుందని, కాంగ్రెస్ పార్టీ ఇపుడు తన నాయకత్వ పటిమపై పునరాలోచనచేయాలన్నారు.

## ఉపాధి హామీ పనులపై కేంద్ర దుష్ప్రచారానికి వ్యతిరేకంగా

# నేడు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ ఆందోళనలు

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఉపాధి హామి పథకంలో భాగంగా రైతుల నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెండ్ మంత్రి కెటిఆర్ ఆరోపించారు. రైతులకు అనేక విధాలుగా ఉపయోగపడే ఈ కల్లాల నిర్మాణాన్ని కావాలనే కేంద్ర ప్రభుత్వం రాద్దాంతం చేస్తుందన్నారు. ఇతర మంచి కార్యక్రమం కోసం రైతులకు తెలంగాణ ప్రభుత్వం చేసిన సహాయాన్ని ఉపాధి హామి నిధుల మళ్లింపు అంటూ దుష్ప్రచారం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందుకు, రాష్ట్రంపై అసత్య ప్రచారం చేస్తుందుకు శుక్రవారంన అన్ని జిల్లాల కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు.

ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయ కార్యక్రమాలకు అనుసంధానం చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పదుల సార్లు విజ్ఞప్తి చేసిన విషయాన్ని కెటిఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు ప్రభుత్వం తరుపున పలుమార్లు కేంద్రానికి లేఖలు రాశామన్నారు. పార్టీ తరుపున కూడా తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించామన్నారు. వ్యవసాయ అనుబంధ పనులను ఉపాధి హామికి అనుసంధానం చేయడం పక్కనపెట్టి మొత్తం పథకాన్ని నీరు కార్చేలా అనేక షరతులు, కోతలను కేంద్ర ప్రభుత్వం కొత్తగా చేర్చిందన్నారు. గ్రామాలలో కోవిడ్ కష్టకాలం తరువాత ఉపాధి అవకాశాలు తగ్గాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుంటున్న కేంద్రం మాత్రం ఉపాధి హామికి నిధులు తగ్గిస్తూ వస్తుందని విమర్శించారు. మరోవైపు పెరిగిన ఎరువులు, పెట్రో ధరలు, ఇతర ఖర్చుల పెరుగుదల వలన వ్యవసాయరంగం పంట పెట్టుబడులు పెరుగుతున్నాయన్నారు. కనీసం ఇప్పడైనా రైతులను ఆదుకునేందుకు వ్యవసాయంతో ఉపాధి హామిని అనుసంధానం చేయాలన్నారు.

మన రైతుల కోసం బావుల కాడ వడ్లు ఆరబెట్టుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం కల్లాలు నిర్మించాలని అనుకోవడం నేరమా అంటూ ప్రశ్నించారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి చేసిన బిజెపి కేంద్ర ప్రభుత్వం, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించలేదని మరో కుట్రకు తెరలేపిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కల్లాలు నిర్మిస్తే ఆ నిధులను వెనక్కి ఇవ్వమని అడగడం ఇదేనా బిజెపి కేంద్ర ప్రభుత్వానికి రైతుల మీద ఉన్న ప్రేమ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై చూపిస్తున్న ఈ వివక్షపూరిత వ్యతిరేక వైఖరికి నిరసనగా అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# భాషా పండితుల పదోన్నతులపై చొరవ చూపాలి



**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భాషా పండితులకు పదోన్నతులు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్(ఎస్ఎల్‌టీఏ టీఎస్) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ నాయకులు గురువారం విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని కలిసి ఇదే అంశంపై విజ్ఞప్తి చేశారు.

## కోర్టులో సరైన ఆధారాలతో వాదనలు వినిపించాలి

## విద్యా శాఖ మంత్రికి ఎస్ఎల్‌టిఏ విజ్ఞప్తి

అసోసియేషన్ రాష్ట్ర అధ్యఓఉలు చక్రవర్తుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కె గౌరీ శంకర్‌రావులు విద్యాశాఖ మంత్రిని కలిసి సంవత్సరాల తరబడి వరుసగా వాయిదాలకు లోనవుతున్న భాషా పండితుల కోర్టు కేసుల విషయంలో ప్రభుత్వపరంగా చొరవ తీసుకోవాలని కోరారు. వాయిదాల వలన రాష్ట్రంలోని భాషా పండితులు రోజు రోజుకు నిర్వేదానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పక్షాన అడ్వకేట్ జనరల్, ప్రభుత్వ తరపు న్యాయవాదులు సరైన ఆధారాలతో కోర్టుకు వాదనలను వినిపించేలా చర్యలు తీసుకోవాలని వారు మంత్రిని కోరారు. సీఎం కేసీఆర్ భాషా పండితులకు ఇచ్చిన హామీని నెరవేర్చేలా చూడాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి సీఎం కార్యాలయం నుంచి వెంటనే అడ్వకేట్ జనరల్ ఇతర అధికారులకు ఆదేశాలు ఇప్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారని అసోషియేషన్ నాయకులు తెలిపారు.

# బిజెపితో పొత్తు కోసమే చంద్రబాబు వెంపర్లాట

## ఖమ్మం సభకు ఎపి నుంచి జనాలను తరలించారు

## చంద్రబాబుపై మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 22:** తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు విమర్శలు గుప్పించారు. టిడిపి హయాంలో తెలంగాణకు ఒరగబెట్టిందేమీ లేదని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని చంద్రబాబు పాలనలోనేనని మంత్రి హరీశ్‌రావు ఆక్షేపించారు. ఏపీలో చెల్లని రూపాయి తెలంగాణలో చెల్లుతుందా అని ఎద్దేవా చేశారు. గురువారం బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఆయన మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, పువ్వాడ అజయ్, కొప్పుల ఈశ్వర్, ప్రభుత్వ విప్ ఎం.ఎస్.ప్రభాకర్‌రావులతో కలిసి మీడియాతో మాట్లాడారు. బుధవారం ఖమ్మంలో నిర్వహించిన టిడిపి బహిరంగ సభలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దోపిడికి గురైందని ఆయన ఆరోపించారు. చంద్రబాబు మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తున్నారని, తెలంగాణ ప్రజలు వాటిని నమ్మరని పేర్కొన్నారు. తెలంగాణలో తమకు బలం ఉందని చూపించి బిజెపితో పొత్తు కోసమే ఆయన ఈ విధంగా డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమి పేరుతో కుట్ర చేసిన చంద్రబాబు... ఇప్పుడు ఖమ్మం సభతో మరో మోసానికి తెరలేపుతున్నారని ధ్వజమెత్తారు. సాగునీటి ప్రాజెక్టులు కట్టకుండా తెలంగాణను ఎండబెట్టారని మంత్రి ఆరోపించారు. అయితే గతంలో తెలంగాణ ప్రయోజనాల కోసం గతంలో టిడిపితో పొత్తు పెట్టుకున్నామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయలేని చంద్రబాబు... తెలంగాణను ప్రగతి పథాన తీసుకెళ్తానని మాయ మాటలు చెబుతున్నాడని విమర్శించారు. తెలంగాణలో అన్ని వర్గాల వారిని చంద్రబాబు మోసం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లోని బిజెపి పొత్తు పెట్టుకునేందుకే చంద్రబాబు తెలంగాణలో కొత్త మోసాలకు తెరలేపుతున్నారని దుయ్యబట్టారు. ఏపీని అభివృద్ధి చేయలేక... తెలంగాణలో అభివృద్ధి చేస్తా అంటున్నాడని, ఏపిని అప్పుల పాలు చేసి ఇక్కడకు వచ్చారని, చంద్రబాబు పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దోపిడికి గురైందని, అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు.

# భారత్-థాయిలాండ్ సాంస్కృతిక సంబంధాలు మరింత బలోపేతం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** భారత్-థాయిలాండ్ మధ్య సాంస్కృతిక సంబంధాలు మరింత బలంగా మారనున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈమేరకు గురువారం ఇరు దేశాల మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. న్యూఢిల్లీలో వర్చువల్ కార్యక్రమంలో కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి మీనాక్షి లేఖకితో కలిసి కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, థాయిలాండ్ సాంస్కృతిక శాఖ మంత్రి హెచ్‌ఈ ఇత్తిఫోల్ కున్‌ఫ్లోములు పరస్పరం ఇండియా-థాయిలాండ్ కల్చరల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ ఎంఓయుపై వర్చువల్‌గా సంతకం చేశారు. కాగా ఈ ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు 2022-27 మధ్యకాలంలో సాంస్కృతిక సంబంధాలను పరస్పరం ఎక్స్ఛేంచ్ చేసుకుంటారు. భారత్ థాయిలాండ్ మధ్య సిఈపి పురాతన సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని, బహుముఖ భాగస్వామ్యాలను మరింతగా పెంచుతుందని ఇరు దేశాల మంత్రులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# సరిహద్దు ఉద్రిక్తతలపై చర్చకు డిమాండ్

## ఛైర్మన్ తిరస్కృతితో రోజంతా విపక్షం బాయ్‌కాట్



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** భారత సరిహద్దుల్లోచైనా ఉద్రిక్తతలపై చర్చించేందుకు చేసిన ప్రతిపాదనను రాజ్యసభ ఛైర్మన్ అనుమతించక పోవడంతో రోజుమొత్తం రాజ్యసభలో ప్రతిపక్షం బాయ్‌కాట్‌చేసింది. అంతేకాకుండా బీహార్ రాష్ట్రంపై రాజ్యసభ అధికార పక్షనేత పియూష్‌గోయల్ బీహార్ రాష్ట్రంపై చేసిన వ్యాఖ్యలకు ప్రతిపక్షనేతలు అభ్యంతరం వ్యక్తంచేసారు. గురువారం ఉదయం జీరో అవర్‌లో ప్రతిపక్షం లేచి నిలుచుని నిరసన ప్రదర్శనచేసింది. అంతేకాకుండా సభలోని వెల్‌లోనికి వచ్చి సరిహద్దు వివాదాలు ఘర్షణలపై చర్చలు చేపట్టాలని గోయల్ వ్యాఖ్యలు బీహార్‌ను అవమానించడమేనని పేర్కొన్నారు. సభాఛైర్మన్ జగదీప్‌థంకర్ నిరసన తెలుపుతున్న ఎంపిలను వారివారి స్థానాల్లోకి వెళ్లాలని కోరినప్పటికీ ఎంపిలు నిరసన కొనసాగించారు. మొదటిరోజునుంచి చైనా జొరబాట్లు, ఉద్రిక్తతలపై చర్చించాలని డిమాండ్‌చేస్తున్నామని ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. మొత్తం ప్రతిపక్షం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ రోజుమొత్తం సమావేశాలను బాయ్‌కాట్‌చేస్తున్నట్లు కాంగ్రెస్‌నేత కెసి వేణుగోపాల్ వెల్లడించారు. రాజ్యసభపక్షనేత కూడా బీహార్‌ను, రాష్ట్రంలోని మిలియన్ల జనాభాను అవమానించారని ఆయన విమర్శించారు. ఇతర విపక్ష సభ్యులుకూడా కాంగ్రెస్‌తో జతకలిసి బ్యాక్‌కాట్‌చేసారు. దీనితో కేంద్రమంత్రి పియూష్‌గోయల్ తాను రాష్ట్రాన్ని అవమానించలేదని వివరణ ఇచ్చుకున్నారు. ఆర్‌జెడి ఎంపి మనోజ్‌ఝా అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడుతూ అదనపు వ్యయంపై పార్లమెంటు ఆమోదం తీసుకోవాలని చెపుతున్న సమయంలోనే గోయల్ అభ్యంతరకరంగా మాట్లాడారని ప్రతిపక్షం పేర్కొంది. ప్రభుత్వం నిరుపేదలు, కార్పొరేట్‌సంస్థలకు సమానంగా వ్యవహరించాలని ఝా అన్నారు. వెంటనే గోయల్ జోక్యంచేసుకుని ఇదేవిధంగా కొనసాగిస్తే వారు దేశాన్ని మరో బీహార్‌గా మారుస్తారని వ్యాఖ్యానించడంతో విపక్షం పెద్ద ఎత్తున నిరసన తెలిపింది.

# సమాజాన్ని మార్చే శక్తి పుస్తకాలకు ఉంది

## 35వ జాతీయ పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), డిసెంబరు 22, ప్రభాతవార్త:** సమాజాన్ని మార్చే శక్తి పుస్తకాలకు ఉంటుందని సాంస్కృతిక, టూరిజం శాఖా మంత్రి శ్రీనివాసగౌడ్ అన్నారు. గురువారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో 35వ జాతీయ పుస్తక ప్రదర్శన ఆయన తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణతో కలసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చరిత్ర తెలియాలంటే పుస్తకాలు



హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాసగౌడ్ తదితరులు

చదవాలని, మన తెలంగాణ చరిత్ర పుస్తకాలలో చదివి, తెలుసుకున్నందువల్లనే ఆనాడు కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి సారథ్యం వహించి, రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. నేడు సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోవటం వల్ల పుస్తకాలు కనుమరుగు అవుతున్నాయని, కానీ సాంకేతిక విజ్ఞానం చెడు మార్గంలో వెళ్తోందని, దీనివల్ల కొన్ని జీవితాలు వృధా అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నుముక విద్యార్థులని, అటువంటి విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటుచేసుకుని, మన తెలంగాణ చరిత్ర భారత దేశ చరిత్ర తెలుసుకోవాలని సూచించారు.

హైదరాబాద్ బుక్ ఫెయిర్ ద్వారా ఉచితంగా జ్ఞాన సంపదను జాతికి అంకితం చేసే అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ పుస్తకం లేకుండా పోతున్న కాలంలో ఇటు వంటి పుస్తక ప్రదర్శన ద్వారా పుస్తక విలువను విద్యార్థులకు, యువతకు తెలియచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. చరిత్ర చదివిన వారు చరిత్రలో నిలిచిపోతారని, గత చరిత్ర పైనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రముఖ సంపాదకులు కే.శ్రీనివాస్ మాట్లాడుతూ పుస్తకాలు చదవటం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, వృద్ధాప్యంలో సైతం జ్ఞాపక శక్తి మెండుగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివి, చదివిన పుస్తకాల గురించి వేరే వారితో చర్చించాలని, అప్పుడే ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినట్లు జ్ఞానం ఒకరి నుండి మరొకరికి పెరుగుతూ ఉంటుందని పేర్కొన్నారు. వార్త బ్యూరో ఛీఫ్ డాక్టర్ వై.నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకోవాలని, విజ్ఞానం పెంచుకునేందుకు ఈ బుక్‌ఫెయిర్ ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ ప్రారంభ సభలో తెలంగాణ సాహిత్య అకాడమీ మరియు బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్, వివిధ పత్రికల సంపాదకులు తిగుళ్ల కృష్ణమూర్తి, సుధాభాస్కర్, శ్రీనివాసరెడ్డి, పి.అంజయ్య, బుక్ ఫెయిర్ మేనేజర్ కోయ చంద్రమోహన్, ప్రతినిధి ఆర్.వాసు, కార్యదర్శి శృతికాంత్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# మహాభారతంలోనే ప్రపంచమంతా ఉంది



మహాభారతోపన్యాస లహరి బ్రోచర్, ఆహ్వానపత్రిలను ఆవిష్కరిస్తున్న రమణాచారి, ఫణీంద్ర, విశ్వనాథం, రవీంద్ర తదితరులు

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి

## 8 రోజులపాటు 'మహాభారతోపన్యాస లహరి'

## యువభారతితో తెలుగుభాషా ప్రేమికులనెందరో ప్రభావితం

**హైదరాబాద్ (నాంపల్లి), డిసెంబరు 22, ప్రభాతవార్త :** ప్రపంచంలో ఉన్నదంతా మహాభారతంలో ఉంది.. మహాభారతంలో ఉన్నదే ప్రపంచంలో ఉన్నది... మహాభారతంలో లేనిది ప్రపంచంలో లేవని, మహాభారతం మనుషులకు ఎలా ఆదర్శంగా ఉందో చెప్పడానికి మహోన్నతమైన పండితోత్తములు తెలుగు మహాభారత సహస్రాబ్ది ఉత్సవాల సందర్భంగా, తెలుగు భాషా ప్రేమికులను ప్రభావితం చేస్తున్న యువభారతి 60 వసంతాల వజ్రోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ఈ నెల 24 శనివారం నుండి 31 శనివారం వరకు 8రోజులపాటు ప్రతీరోజూ సాయంత్రం 5.30నుండి హైదరాబాద్ మోతీనగర్‌లోని శ్రీ శృంగేరి శంకరమఠంలో యువభారతి 'మహాభారతోపన్యాస లహరి' పేరిట నిర్వహించనున్న ప్రసంగాల పరంపరలో విశదీకరిస్తారని, నేటితరం ముఖ్యంగా యువత వీటిని వినాల్సిన, తెలుసుకోవాల్సిన, నేర్చుకోవాల్సిన అవసరమే కాకుండా ఆచరించడానికి తమ జీవితాలను మలచుకోవాల్సిన మరింత అవసరముందని, తద్వారా జీవితంలో ఎదురయ్యే సమస్యలను సులువుగా అధిగమించవచ్చునని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి గురువారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ముందుగా రమణాచారి యువభారతి అధ్యక్షుడు ఆచార్య ఫణీంద్ర, కార్యదర్శి జీడిగుంట వెంకట్రావు, కోశాధికారి ఎ.రవీంద్ర, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, వ్యవస్థాపక సమావేశకర్త వంగపల్లి విశ్వనాథం, అశ్వినీకుమార్ తదితరులతో కలిసి 'మహాభారతోపన్యాస లహరి' ప్రసంగాల బ్రోచర్, ఆహ్వానపత్రికలను ఆవిష్కరించి ప్రసంగిస్తూ తెలుగు భాషాభివృద్ధి లక్ష్యంగా వంద సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాంధ్ర భాషానిలయం ప్రారంభించి తెలుగుభాషను కాపాడేందుకు, 80ఏళ్లక్రితం మహానుభావులు ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపించి అప్పటి దుస్థితిలో తెలుగుభాషను రక్షించేందుకు, 60ఏళ్లక్రితం సాహితీమూర్తులందరూ కలిసి యువభారతి సంస్థలు ప్రారంభించి ఎంతోమంది తెలుగు భాషాప్రేమికులను, అభిమానులను, సాహిత్యవేత్తలను ప్రభావితం చేశారన్నారు. యువభారతి చేసే ప్రతీ కార్యక్రమాన్ని మనందరం తప్పకుండా ప్రోత్సహించి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువభారతి అధ్యక్ష కార్యదర్శులు మహాభారతోపన్యాస లహరి వివరాలను తెలియజేస్తూ 24న ముఖ్యఅతిథిగా డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథిగా తనికెళ్ల భరణి తదితరులు కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించిన అనంతరం మహాభారతం-ధర్మశాస్త్రం అంశంపై ఆచార్య శలాక రఘునాథశర్మ; 25న మహా భారతం- ఇతిహాసంపై డా. మైలవరపు శ్రీనివాసరావు; 26న మహాభారతం-వేదాంతంపై సామవేదం షణ్ముఖశర్మ; 27న మహాభారతం-నీతిశాస్త్రంపై ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి; 28న మహాభారతం-మహాకావ్యంపై డా. గరికపాటి నరసింహారావు; 29న మహా భారతం-బహుపురాణ సముచ్ఛయంపై డా. ఎన్.అనంతలక్ష్మి; 30న మహాభారతం-సర్వలక్ష్య సంగ్రహంపై డా. కడిమిళ్ల వరప్రసాద్; చివరిరోజు 31న మహాభారతము-భగవద్గీత అంశంపై ఎల్.వి. గంగాధరశాస్త్రిలచే ప్రసంగంతోపాటు ముఖ్యఅతిథిగా డా. కె.వి.రమణాచారి విచ్చేసి ఇతర అతిథులతో కలిసి పై ఉపన్యాసాలన్నింటితో వెలువరించే గ్రంథాన్ని ఆవిష్కరిస్తారని వివరించారు. చివరిగా విశ్వనాథం 60ఏళ్ల యువభారతి చేసిన కార్యక్రమాలను, రవీంద్ర, అశ్వినీకుమార్, నాగేశ్వరరావులు యువభారతి ప్రచురణలు తదితర విషయాలను సవివరపరిచారు.

**మాస్ మహారాజా రవితేజ,కమర్షియల్ మేకర్ త్రినాధరావునక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధమాకా'.. రవితేజ సరసన టాలీవుడ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందిన ఈచిత్రానికి వివేక్ కూచిభొట సహనిర్మాత.. భారీ అంచనాల మధ్య ఈచిత్రం డిసెంబర్ 23న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో రవితేజతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**

# ప్రతి క్షణాన్ని ఎంజాయ్ చేస్తా

**ధమాకా ప్రమోషన్స్‌లో కొత్తగా కన్పిస్తున్నారు. ఫ్యాన్ మీట్ జరిగింది కదా?**
ఫ్యాన్స్‌తో కలవటం జరుగుతూనే ఉంటుంది.. ఫ్యాన్ మీట్‌ని చాలా ఎంజాయ్ చేశాను. అన్నిచోట్లా పాజిటివ్‌గా ఉంది.. ఆ పాజిటివిటీనే మనల్ని ముందుకు తీసుకెళ్తుంది.

**ఏసినిమా ప్రమోషన్లలోనూ సినిమా గురించి పెద్దగా మాట్లాడరు. హైప్ ఇవ్వరు కదా?**
ఇపుడే కాదండీ.. మొదటి నుంచి నేనింతే.. మనం మాట్లాడకూడదు.. సినిమానే మాట్లాడుతుంది.. సినిమా విడుదలైన తర్వాత ఆటోమేటిక్‌గా సినిమానే మాట్లాడుతుంది కదా..

**ధమాకా ఎలాంటి సినిమా?**
ధమాకా మంచి ఎంటర్‌టైనరన..రాజాది గ్రేట్ తర్వాత అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ చేయలేదు.. ధమాకా ఫుల్ ఎంటర్‌టైనర్.. జనాలు బాగా ఎంజాయ్ చేస్తారు.



**ఈ మధ్య మీనుంచి సీరియస్ సినిమాలు వచ్చాయి కదా. అటువైపు వెళ్లటానికి కారణం?**
అన్నీ ప్రయత్నించాలి కదా.. ఫలితం మాకు పక్కన పెడితే ప్రయత్నం జరుగుతూనే ఉండాలి

**ధమాకా..సినిమాను రౌడీ అల్లుడుతో పోలుస్తున్నారు?**
మా రచయిత ఈ మాట చెప్పే ఉంటారు. తెలుగులో ఎంటర్‌టైన్‌మెంట్ సినిమాలు మొదలుపెట్టింది చిరంజీవిగారు తర్వాత మేమంతా ఫాలో అయ్యాం.. ధమాకా, రౌడీ అల్లుడు లాంటి ఎంటర్‌టైనర్‌మెంట్ సినిమాలే.అందులో ఎలాంటి సందేహం లేదు.



నాకు ఊహ తెలిసినప్పటి నుండీ ఇలానే ఉన్నాను. నెగిటివిటీ పక్కన పెట్టేసి ఆనందంగా పాజిటివ్‌గా ఉండటమే తెలుసు.. నా స్ట్రగుల్‌ను కూడ ఎంజాయ్ చేశాను.. నా లైఫ్‌లో ఎలాంటి రిగ్రేట్ లేదు.. నేను ఎలాంటి ఒత్తిడి తీసుకోను

**ఈ మధ్య కొత్త రచయితలతో ఎక్కవ పనిచేస్తున్నారు కదా?**
ఈ మధ్య కాదు. ఎప్పటి నుంచో ఉంది.. నాకు కొత్త దర్శకులతో పనిచేయటం ఇష్టం. వాళ్లలో ఒక ఆకలి, తపన ఉంటుంది.. నేను అలా వచ్చినవాడినే కదా..

**మీ ఎనర్జీ భీమ్స్‌కి ఇచ్చినట్టు ఉన్నారు?**
రెచ్చిపోతున్నాడు (నవ్వుతూ).. ధమాకా ఆల్బమ్ ఇరగదీశాడు.. తను చాలా మంచి ట్యూన్ మేకర్.. ధమాకా సౌండ్ అదిరిపోయింది.. అన్నిపాటలూ అద్భుతంగా చేశాడు..

**దర్శకుడు త్రినాధరావు నక్కిన గురించి?**
త్రినాధరావునక్కినతో చాలా సరదా సరదాగా ఉంటుంది. తనతోపనిచేయటం అందరికీ కంఫర్ట్‌బుల్‌గా ఉంటుంది.

**రచయిత ప్రసన్న గురించి?**
ప్రసన్న అద్భుతంగా రాశాడు.. ఈసినిమాలో డైలాగులు చాలా ఎంజాయ్ చేస్తారు. ప్రసన్న, త్రినాధరావు కాంబో చక్కగా కుదిరింది.. వాళ్ల కాంబినేషన్‌లో అన్నీ వర్కవుట్ అయ్యాయి. ఇదీ అలాగే ఉంటుంది.

**శ్రీలీల పెద్దస్టార్ అవుతుందని చెప్పారు కదా?**
కచ్చితంగా పెద్ద స్టార్ అవుతుంది. అందం, ప్రతిభ రెండూ ఉన్నాయి.. మంచి డ్యాన్సర్,వాయిస్, ఎనర్జీ అన్నీ ఉన్నాయి. పైగా తెలుగమ్మాయి. తప్పకుండా పెద్దస్టార్ అవుతుంది..

**కథల ఎంపికలో మీ జడ్జిమెంట్ ఎలా ఉంటుంది?**
కత నచ్చితే ఒకే చేస్తాను. ఇంకాస్త పక్కాగా చేసుకుని రమ్మంటాను.. ముందు కథ నచ్చాలి. కథ నచ్చకుండా కాంబినేషన్ గురించి చేసే ప్రసన్తే లేదు. నేనేకాదు ఎవరూ కథ నచ్చకుండా చేయరు.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో మళ్లీ మళ్లీ పనిచేస్తానని చెప్పార?**
పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు అద్భుతం.. నాకు చాలా నచ్చారు. వ్యక్తిగతంగా కూడ చాలా ఇష్టం.. చాలా పాజిటివ్‌గా ఉంటారు. అలాంటి వారికి విజయాలు వస్తే చాలా మందికి ఉపాధి కలుగుతుంది.. అలాంటి వారికి హిట్లు రావాలి.. వారితో ఎన్నిసార్లయినా పనిచేస్తాను.

**ఓటిటి మీ ఆలోచనా ధోరణిని మార్చిందా?**
లేదు. ఓటిటి వేరు, థియేటర్‌వేరు. ఓటిటికి నేను ప్రభావితం కాను.

**మీ బ్యానర్‌లో సినిమాలు చేస్తున్నారు కదా.. కథలు వింటారా?**
తప్పకుండా వింటాను. నిర్మాతకు కథ తెలియాలి.. పెట్టుబడి పెడుతున్నాం. గుడ్ బ్యాడ్ అగ్లీ అన్నీ తెలుసుకుంటాం.. మా బ్యానర్‌లో వచ్చేసినిమాలు గురించి త్వరలో చెబుతాం..

**మీ అబ్బాయినిహీరోగా ఎపుడు లాంచ్ చేస్తున్నారు?**
దానికి చాలా టైమ్ ఉంది.. ప్రస్తుతానికి ఆలోచనే లేదు.. చదువుకుంటున్నాడు.

**'వాల్తేరు వీరయ్య' గురించి ?**
పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నా. పండక్కి చూసి మీరు చెప్పండి.. చిరంజీవిగారంటే నాకు చాలా ఇష్టం. అన్నయ్యతో సినిమా చేయటం గొప్ప అనుభవం.. కథ, క్యారెక్టర్ అద్భుతంగా కుదిరాయి.. పైగా బాబీ దర్శకుడు.

**పాన్ ఇండియా సినిమాల గురించి?**
కథలో పాన్‌ఇండియా కంటెంట్ ఉండాలి. ప్రస్తుతం పాన్‌ఇండియా ప్రాజెక్ట్ టైగర్ నాగేశ్వరరావు చేస్తున్నాను. అది చాలా బాగుంటుంది. అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది.

**వరుగా సినిమాలు చేస్తున్నారు కదా.. ఈ పేజ్‌ని ఎంజాయ్ చేస్తున్నారా?**
నేను జీవితంలో ప్రతి క్షణాన్నిఎంజాయ్ చేస్తాను. షూటింగ్ అంటే పండగ నాకు. నాకు ఏ రోజు బోర్ కొట్టదు.. బోర్ అనే పదం నా డిక్షనరీలో లేదు.

**మీ ప్లానింగ్స్ ఏంటి?**
నేను పెద్దగా ప్లాన్‌చేసుకోను.. ఫ్యూచర్ గురించి పెద్దగా ఆలోచించను, ప్రజంట్‌ను ఎంజాయ్ చేస్తాను.

# సంక్రాంతి బరిలోకి అజిత్ 'తెగింపు'



కోలీవుడ్, టాలీవుడ్‌లో స్టార్ హీరోగా అజిత్‌కుమార్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే.. అజిత్ నటించే సినిమాలు తెలుగులో డబ్ అవుతూ ఉన్నాయనే సంగతి తెలిసిందే.. డబ్బింగ్ సినిమాల ద్వారా తెలుగు వారికి దగ్గరైన అజిత్ తన కొత్త సినిమాతో సందడి చేసేందుకు రెడీ అయ్యారు. సంక్రాంతి బరిలోకి అజిత్‌కుమార్ 'తెగింపు' అంటూ రాబోతున్నారు. తునివు అంటూ తమిళంలో సందడి చేయనున్న అజిత్, రెండు తెలుగు రాష్ట్రాల్లో తెగింపు అనే టైటిల్‌తో రాబోతున్నారు. తలా అంటూ ముద్దుగా పిలుచుకునే అజిత్‌కుమార్ సినిమాలకు కోలీవుడ్‌లో మంచి డిమాండ్ ఉంటుంది.. తెలుగులోనూ అజిత్ సినిమాకు ఫుల్‌క్రేజ్ ఉంటుంది.. ఇపుడు సంక్రాంతి బరిలోకి తెగింపు అంటూ అజిత్ రాబోతున్నాడని తెలియటంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈసినిమాను బోనీ కపూర్ , జీస్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. హెచ్ వినోద్ తెరకెక్కిం చారు.. ఈ సినిమాకు జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. రాధాకృష్ణ ఎంటర్‌టైన్ మెంట్స్, ఐవీఐ ప్రొడక్షన్ సంయుక్తంగా తెగింపు చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేస్తోంది.. సంక్రాతి బరిలోకి రాబోతున్నట్టు మేకర్స్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఈచిత్రంలో మంజు వారియర్, జాన్ కొక్కెన్, సముద్రఖని ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.

# అందరూ ఫ్రెష్ ఫీల్ అవుతారు

**కార్తికేయ2 వంటి బ్లాక్‌బస్టర్ చిత్రం తర్వాత యంగ్‌హీరో నిఖిల్ సిద్దార్ధ నటించిన చిత్రం '18 పేజెస్'.. జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు బన్నీ వాసు నిర్మాత. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈసినిమాను మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 23న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరో నిఖిల్ మీడియాతో సినిమా విశేషాలు పంచుకున్నారు. ఆయన మాటల్లోనే..**



కార్తికేయ వంటి అడ్వెంచర్ సినిమా తర్వాత చేస్తున్న 18 పేజెస్ సినిమా చాలా ఇంటెన్సివ్ క్రేజీ లవ్‌స్టోరీ చేయటం చాలా హ్యాపీగా ఉంది.. నాకు క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు అంటే చాలా ఇష్టం. అయితే నేను మొదటిసారి ఎమోషనల్ ఫిలిం చేశాను. సుకుమార్ గారి రైటింగ్స్ కాబట్టి బాగా ఇన్వాల్వ్ అయ్యి నా క్యారెక్టర్‌నుచాలా బాగా డిజైన్ చేశారు. అలాగే సినిమా కూడచాలా బాగా వచ్చింది.. ఈ సినిమాలో ఉన్న నా క్యారెక్టర్‌లో ఫ్యామిలీ ఎమోషన్స్ బాగా ఉన్నందున పేరెం ట్స్ కూడ కనెక్ట్ అవుతారని అనుకుం టు న్నాను.. ఈ సినిమా చేసేటపుడు మొదట తెలుగు మాత్రమే చేద్దామనుకున్నాం. కానీ పాన్‌ఇండియా సిని మా చేద్దాం అనుకోలేదు.. ఇపుడు ఈ రషెస్ చూసిన తర్వాత హిందీకి వెళ్లాలా? లేదా? అనేది ప్రొడ్యూసర్స్ డిసైడ్ చేస్తారు.. ఈ సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు చాలా హ్యాపీగా ఫీలవుతారు. 18పేజెస్ చిత్రం ప్యూర్ లవ్‌స్టోరీ.. స్టూడెంట్స్‌కు యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుంది. బ్రేకప్ అయినా సరే, మళ్లీ కలుసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఎందుకు బ్రేకప్ ఎందుకు అయ్యారు ఎలా అయ్యారు. వారు రీ కనెక్ట్ఎలా అయ్యారు అనే విధంగా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది.. ఇది సోషల్ మెసేజ్ కాదు కానీ ఇపుడున్న స్టూడెంట్స్ అందరూ బాగా ఎంజాయ్ చేస్తారు. ఒక్క యూత్ మాత్రమే కాకుండా ఫ్యామిలీ అందరూ కూడ కనెక్ట్ అవుతారు.. సుకుమార్‌గారు మార్క్ లవ్‌స్టోరీ కాబట్టి ఆయన మార్క్‌కు తగ్గట్టే రాసిన లవ్‌స్టోరీ ఉంటుంది. అనుపమతో కార్తికేయ సినిమా చేసే టైమ్‌లో ఆ సినిమాకు చాలా రోడ్ జర్నీ చేశాం.. అపుడే తనతోమంచి బాండింగ్ ఏర్పడింది.. మళ్లీ తనతో రెండో సినిమా చేయటం చాలా హ్యాపీగా ఉంది.ఈసినిమాలో ఎమోషన్స్ బాగా ఉంటాయి.. తనునందిని క్యారెక్టర్ కోసం చాలా కష్టపడింది.. నెక్స్ట్ వచ్చే సినిమాల్లో కూడ కార్తికేయ2 తర్వాత నాకు ఐడియా వచ్చింది.. దాని ప్రకారంగా ఇక ముందు సెలక్షన్ చేసే ప్రతి కథలో నేషనల్ వైడ్‌కు టచ్ ఉండేలా చూసుకుంటూ అన్ని భాషలకు ఉపయెగాపడేలా జాగ్రత్త లు తీసుకుంటాం.. నెక్స్ట్ చేసే సినిమాలు కూలా అలాగే చేస్తాను. ఈసినిమా తర్వాత వచ్చే స్పై తర్వాత వచ్చే రెండు సినిమాలు కూడ అన్ని భాషలకు ఉపయోగపడేలా ఉంటాయి.

# 'టాప్ గేర్' 30న రిలీజ్




విలక్షణ నటనతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్న హీరో ఆది సాయికుమార్. 2011లో ఇండస్ట్రీలో అడుగుపెట్టి వైవిధ్యమైన కథలతో అలరిస్తున్నారాయన.. రోల్ ఎలాంటిదైనా సరే అందులో లీనమవుతూ ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించారాయన.. అంచెలంచెలుగా ఎదుగుతూ, క్లాస్, మాస్ ఆడియెన్స్ మెప్పు పొందుతున్నారు.ఇదిలా ఉండగా 2022 మొత్తం కూడ బాక్సాఫీసు వద్ద ఆది సాయికుమార్‌ట్రెండ్ కన్పించింది. వరుస ఆఫర్లు అందుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుననఆనరు. టాలీవుడ్‌లో రాణిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం తెలుగులో టాప్‌గేర్ చేస్తున్నారాయన.. కె.శశికాంత్ దర్శకత్వంలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాణ సారధ్యంలో రూపొందుతున్న ఈసినిమాకు నంబంధించి ఇప్పటి వరకు వదిలిన అన్ని అప్‌డేట్స్ విశేష స్పందన తెచ్చుకోవటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.. డిసెంబర్ 30న ఈసినిమాను గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. తాజాగా ఈసినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని యు బైఎ సర్టిఫికెట్ అందుకుంది. గ్లిప్పింగ్ థ్రిల్లర్ మూవీగా ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారని సెన్సార్ బోర్డు సభ్యుల అభినందనలు వచ్చాయని మేకర్స్ తెలిపారు. కాగా డిసెంబర్23 ఆది సాయి కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు మేకర్స్..




## ఘనంగా సంతోషం ఓటిటి అవార్డులు

ప్రముఖ నిర్మాత, సంతోషం అధినేత సురేష్ కొండేటి.. 21 ఏళ్లుగా సంతోషం సౌత్ ఇండియన్‌ఫిల్మ్‌య అవార్డులను అందిస్తూ వస్తున్నారు. తొలిసారిగా సంతోషం ఓటిటి అవార్డుల ఒకటో ఎడిషన్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. అలాగే సంతోషం 21వ సౌత్ ఇండియా ఫిల్మ్‌అవార్డుల కర్టెర్ రైజన్‌ను కూడ ఘనంగా నిర్వహించారు. ప్రముఖుల సమక్షంలో సినిమాలు, వెబ్‌సిరీస్‌ల ద్వారా 2021-22 ఏడాదులకు ప్రేక్షకులను అలరించిన నటీనటులు, టెక్నీషియన్లను సంతోషం అవార్డులతో సత్కరించారు.. ఈసందర్భంగా ఈనెల 26న జరగనున్న సంతోషం గ్రాండ్ ఈవెంట్‌కు సంబంధించిన కర్టెన్ రైజర్‌ను ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, శ్రీలీల విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, శ్రీలీల, విజయేంద్రప్రసాద్, ప్రముఖ నటుడు సాయికుమార్, అచ్చిరెడ్డి, తుమ్మల రామసత్య నారాయణ, బెక్కెంవేణుగోపాల్, మురళీమోహన్, రాజేంద్రప్రసాద్, ఎస్వీ కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడారు.



## 'ఎస్ 5 నో ఎగ్జిట్' ట్రైలర్

తారకరత్న, ప్రిన్స్, సునీల్, ఆలీ, సాయికుమార్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న సినిమా ఎస్5 నో ఎగ్జిట్... భరత్ కోమలపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. శౌరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అదూరి ప్రతాప్‌రెడ్డి, దేవు శామ్యూల్, షైక్ రెహీమ్, మొల్కిరెడ్డి గాదె, గౌతమ్ కొండెపూడి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఈనెల 30న థియేటర్లలో విడుదల కాబోతోంది ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు..



## హర్షవర్ధన్‌చే 'కవితా చిత్రమ్' ఆవిష్కరణ

నటుడు, రచయిత బాసంగి సురేష్ రచించిన 'కవితా చిత్రమ్' పుస్కకావిష్కరణ, బాసంగి సురేష్ ప్రధానపాత్రలో నటించిన మట్టి మనిషి చిత్రం ప్రివ్యూను రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా నిర్వహిం చారు.ముఖ్యఅతిథిగా నటుడు, రచయిత,దర్శకుడు హర్షవర్ధన్, గౌరవ అతిథిగా పద్మశ్రీ పురస్కార గ్రహీత చింతల వెంకటరెడ్డి హాజరయ్యారు.. ఈ కవితా చిత్రమ్ పుస్తకావిష్కరణ , మట్టి మనిషి చిత్రం ప్రివ్యూ లో నటుడు, రచయిత హర్షవర్ధన్ చేతులమీదుగా జరిగింది.. సినీ గీత రచయిత తుంబలి శివాజీ, సినీ దర్శకడు ఎస్ఎస్ పట్నాయక్, కర్రి బాలాజీ, కాళీచరణ్, మధుసూదనరావు, సంగీత దర్శకుడు సాహిణి శ్రీనివాస్, మట్టి మనిషి చిత్రం దర్శకుడు విరాజ్ పద్మ, నటులు నవీన్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# గుండె లయకు అండగా..



లబ్ డబ్ లబ్ డబ్.. ఇది మన జీవన లయ. అందులో ఉన్నంతవరకు సరే.. కానీ వివిధ ఆరోగ్య సమస్యలు, ఇతరత్రా కారణాల వల్ల ఒక్కోసారి ఇది దెబ్బతింటుంది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు.. పరిస్థితి చేయి దాటాక పరిష్కారం కోసం చూస్తే ఏం ప్రయోజనం? అందుకు క్షణక్షణం గుండె కొట్టుకునే వేగాన్ని పర్యవేక్షించే పరికరాన్ని తమ స్టార్టప్ ద్వారా అభివృద్ధి చేశారు హైదరాబాద్‌కు చెందిన అపర్ణ భోగు దంపతులు.

మాది హైదరాబాద్. ముంబయిలో ఇంజినీరింగ్ పూర్తిచేశాక.. యూఎస్‌లోని కార్నగీ మెలన్ యూనివర్సిటీలో ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో మాస్టర్స్ చదివాను. ఏడేళ్ల పాటు అక్కడే వివిధ కంపెనీల్లో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా పని చేశాను. అయితే నాకు చిన్న వయసు నుంచే వ్యాపారం ప్రారంభించాలన్న తపన ఉండేది. ఉద్యోగం బిజీలో పడిపోయి నా లక్ష్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నానేమో అనిపించింది. అందుకే ఉద్యోగానికి రాజీనామా చేసి కుటుంబంతో కలసి భారత్‌కు తిరిగొచ్చేశా.

**ఆలోచన పుట్టిందలా..** అవసరమే ఆలోచనకు బీజం వేస్తుందంటారు. మా విషయంలోనూ అదే జరిగింది. ఓ రోజు మావారి తాతగారు వాకింగ్ చేస్తూ కళ్లు తిరిగి పడిపోయారు. గుండె లయ దెబ్బతినడమే ఇందుకు కారణమని పరీక్షల్లో తెలిసింది. కొంతమంది విషయంలో సకాలంలో చికిత్స అందకపోతే ఇది ప్రాణాంతకం కూడా కావచ్చు. పైగా ఈ రోజుల్లో చాలామందికి వయసుతో సంబంధం లేకుండా ఇలాంటి హృద్రోగ సమస్యలొస్తున్నాయి. కాబట్టి గుండె లయను నిరంతరం పర్యవేక్షించే పరికరం అందుబాటులో ఉన్నట్లయితే ఇలాంటి సమస్యలను గుర్తించి సకాలంలో చికిత్స అందించచ్చన్న ఆలోచన మా మదిలో మొదలైంది. ఈ క్రమంలోనే– 'మోనిత్రా హెల్త్‌కేర్' సంస్థ నెలకొల్పి, గుండెలయను పర్యవేక్షించే 'అప్ బీట్' అనే పరికరాన్ని అభివృద్ధి చేశాం. మా సంస్థకు సంబంధించి ప్రత్యేకంగా ఆపరేషన్స్, క్లినికల్ రీసెర్చ్.. వంటి విభాగాల్లో నేను కీలక పాత్ర పోషిస్తున్నాను. గత రెండేళ్లుగా హైదరాబాద్‌లోని పలు ప్రముఖ ఆస్పత్రుల్లో మా అప్ బీట్ పరికరాన్ని వాడుతున్నారు.

**ఎలా పనిచేస్తుందంటే..?** ఇది బ్యాటరీ సహాయంతో నడిచే బ్యాండ్ ఎయిడ్‌ను పోలిన ప్యాచ్ లాంటి పరికరం. దీనిపై ఎలక్ట్రానిక్ కాంపొనెంట్ ఉంటుంది. ఈ ప్యాచ్‌ను సర్జికల్ టేప్ సహాయంతో ఛాతీ మీద అమర్చుతారు. అప్పట్నుంచి గుండె కొట్టుకునే వేగాన్ని ఇది నిరంతరం పర్యవేక్షిస్తుంది. గుండె లయలో వచ్చే మార్పులను పసిగడుతుంది. ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి పేషెంట్ తన ఫోన్లో అప్ బీట్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇది బ్లూటూత్ ద్వారా ప్యాచ్‌తో సంధానమై గుండె లయకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సంగ్రహిస్తుంది. దాన్ని విశ్లేషించి భద్రపరచడానికి మా వద్ద ప్రత్యేకమైన నిపుణుల బృందం ఉంది. గుండె సమస్యల్ని బట్టి ఈ పరికరాన్ని ఎన్ని రోజులు (కనిష్ఠంగా 24 గంటలు, గరిష్ఠంగా 72 రోజులు) అమర్చుకోవాలో డాక్టర్లు సూచిస్తారు. ఈ క్రమంలో గుండె లయను ఒక క్రమపద్ధతిలో పర్యవేక్షించడం ద్వారా నిర్దిష్ట చికిత్స చేయడం సులభతరం అవుతుంది.

**ప్రతి అడుగూ ఓ సవాలే...** వ్యాపారం ప్రారంభించాలనుకోవడం సులభమే కావచ్చు.. కానీ దాన్ని ఆచరణలో పెట్టడం, అభివృద్ధి చేయడంలో అడుగడుగునా సవాళ్లే ఎదురవుతుంటాయి. ప్రత్యేకించి వైద్య పరికరాల రూప కల్పనకు సంబంధించి తయారీ, క్లినికల్ రిపోర్టింగ్, ఆపరేషన్స్.. ఇలా ఎన్నెన్నో విభాగాలుంటాయి. ఇలా ప్రతి విభాగంలో అత్యుత్తమ నైపుణ్యాలున్న మానవ వనరులను గుర్తించి.. ఎంపిక చేసుకోవడం కాస్త కష్టమైన ప్రక్రియే! దీనికి తోడు పరికరం తయారీ కోసం ఎంచుకునే ముడి సరుకులు, ఆయా మెటీరియల్ నాణ్యతను గుర్తించడమూ సవాలనే చెప్పాలి. అందులోనూ మా పరికరం కోసం మన దేశంలో తయారైన మెటీరియల్‌నే వాడలనుకున్నాం. అయితే ఇలా పరికరం తయారీ పూర్తి చేయడం ఒకెత్తయితే.. దాని పనితీరును పర్యవేక్షించడం మరో ఎత్తని చెప్పాలి. ఎందుకంటే ప్యాచ్ చర్మానికి ఎంత బాగా అతికి ఉంటే అంత కచ్చితమైన ఫలితం వస్తుంది. అలాగే ఈ క్రమంలో ప్యాచ్ కోసం వాడిన మెటీరియల్ వల్ల చర్మ అలర్జీలు రాకుండా నాణ్యత విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే గుండె లయను రికార్డ్ చేయడంలో ఇది సక్సెసైందా? లేదంటే ఏవైనా సమస్యలు తలెత్తుతున్నాయా? అన్న విషయాలు సునిశితంగా పరిశీలించాలి. సంస్థ ప్రారంభం లో ఎదురైన ఇలాంటి సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగలిగామంటే.. అందులో మా నిపుణుల సహకారం ఎంతో అని చెప్పాలి.

**వాళ్ల నమ్మకమే నడిపిస్తోంది ..** మనం తయారుచేసే ఏ ఉత్పత్తైనా క్లిక్కవ్వాలంటే.. వినియోగదారులకు దానిపై పూర్తి నమ్మకం కలగాలి. ఆ విషయంలో మేము అనుకున్న లక్ష్యాలను చేరుకోగలిగామని చెప్తా. ఎందుకంటే ప్రస్తుతం మా పరికరానికి డాక్టర్లు, పేషెంట్ల నుంచి సంతృప్తికరమైన స్పందన వస్తోంది. అలాగే మా ఉత్పత్తిని మార్కెటింగ్ చేసే క్రమంలో నగరంలోని పలు ఆస్పత్రులకు వెళ్లాం. అక్కడికొచ్చిన పేషెంట్స్‌కి దీని గురించి వివరించాం. కార్డియాలజిస్టులనుకలిసి ఈ పరికరం పనితీరు గురించి వివరించాం. గుండెకు సంబంధించిన సమస్యలపై అవగాహన కల్పించే ఐహెచ్ఆర్ఎస్ వంటి పలు సదస్సుల్లోనూ పాల్గొని పరికరం గురించి వివరించాం. ఇవన్నీ మా పరికరం వినియోగదారులకు చేరువ కావడానికి ఎంతగానో దోహదం చేశాయి. ఏడాదిలో సగటున 5000 పేషెంట్స్‌కు సంబంధించిన హార్ట్‌బీట్స్ కలెక్ట్ చేశాం.

**పోటీ ఉన్నా....** మా ఉత్పత్తిని వినియోగదారులకు అందించడం తోనే మా బాధ్యత తీరిపోదు. ప్యాచ్ పెట్టినప్పట్నుంచి దాని పనితీరును నిరంతరం పరిశీలిస్తుంటాం. దీనికి సంబంధించి ఏవైనా సమస్యలుంటే పరిష్కరించడానికి మా దగ్గర ప్రత్యేకమైన మానిటరింగ్ నిపుణుల బృందం ఉంది. ప్యాచ్ వాడకం విషయంలో వినియోగదారులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ కూడా ఇస్తాం. ఈ ప్రత్యేకతలే మేము మార్కెట్లో పోటీని తట్టుకొని నిలదొక్కుకునేలా చేస్తున్నాయి. ❑

# 8వ పాశురం



కీళ్‌వానమ్ వెళ్లెన్ఱు ఎరుమై శిరువీడు
మేయ్‌వాన్ పరన్దనకాణ్ మిక్కుళ్ల
పిళ్లైకళుమ్
పోవాన్ పోకిన్ఱారై ప్పోగామల్ కాత్తు, ఉన్నై
క్కూవువాన్ వందు నిన్ఱోమ్, కోదుకలముడైయ
పావాయ్! ఎళున్దిరాయ్ పాడిప్పఱై కొండు
మావాయ్ పిళన్దానై మల్లరై మాట్టియ
దేవాదిదవేనై చ్చెన్ఱు నాం శేవిత్తాల్
ఆవావెన్ఱారాయ్‌న్దు అరుశేలో రెమ్బావాయ్॥

## తిరుప్పావై

ఎనిమిదవ పాట

వెండి వెలుగుల తూర్పు వెడలుచుండ
నాల్గుదిక్కుల పశులుగ్రాసాలు
మేయుచుండ
గోవర్ధనుని గొల్ల గోపికలు వెడల
నిను పిల్వ వచ్చితివి, కృష్ణప్రియురాలా!
కేశినే చంపిన కేశవుని కొల్చి
మల్లులను చంపిన మాధవుని కొల్చి
దేవాది దేవతల దేవుడై వెలుగు
కృష్ణావతారుని కీర్తించుదాము
దయచూపు మనపైన దామోదరుడు
కరమెత్తి దీవించి కనికరించు.

**భావం:** ఆకాశము తూర్పు దిక్కున తెల్ల బడుచున్నది. గోపాలురు మేత మేయుట కొరకు గేదెలను వదిలినారు. పిల్లలు పనులు చేయడానికి పోతున్నారు. వారిని నీ ఇంటి ముందు నిన్ను పిలుచుటకు ఆపినాము. కేశియను రాక్షసుని నోటిని చీల్చిన, చాణూర మల్లుల జంటను చంపిన, సర్వదేవతలకు దేవుడైన వానిని, కృష్ణాకృష్ణా అని పాటలు పాడి వ్రతమునకు కావలసిన 'పర'యను సాధనమును పొంది, మన మంతా కలిసి సేవించుదాం. అప్పుడు కృష్ణుడు అయ్యో, మీరే వచ్చి తిరని మనపై జాలిపడి మన మంచి చెడ్డలు ఆలోచించి మనపై కృప చూపు తాడు. అనుచు వెలుపలిగోపికలు లోపల నిదురించు చున్న మరొక గోపికను మేల్కొలుపుతున్నారు. **ఫలం:** పరజ్ఞానం కలుగుతుంది. ❑

# గొంతునొప్పికి చిట్కాలు



**గొంతు వాపు**, నొప్పికి కొన్ని ఇంటి చిట్కాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. చలి కాలం కారణంగా గొంతులో జలుబు, ఫ్లూ, నొప్పి, వాపు సాధారణం. వీటి నుండి బయట పడటం కోసం హోం రెమెడీ. తేనె, అల్లం మిశ్రమం క్రిమి, అంటు వైరస్‌తో పోరాడటం, గొంతువాపును తగ్గించడంలో అల్లం మంచి ఫలితాన్నిస్తుంది. రోగనిరోధక లక్షణాలు ఉన్న తేనె, కుంకుమ పువ్వు కఫం, గొంతులోని చికాకును కలిగించే అంశాలను తొలగిస్తుంది. తేనె పసుపుని కలిపి, దానికి తురిమిన అల్లాన్ని జోడించి, అందులో రెండు మూడు చుక్కల ఆలివ్ నూనె వేయాలి. దీనిలో ఒక పలుచని వస్త్రాని తడిపి ఛాతీపై పట్టిలా వేసుకోవాలి. రాత్రి పడుకునే ముందు ఇలా వేసుకుంటే చర్మాన్ని రక్షిస్తుంది. గొంతువాపుకు వేడి నీటితో పుక్కిలించడం చేస్తే కూడా మంచిది. వేడి నీటిలో ఉప్పు వేసుకుని పుక్కిలించాలంటారు. ఇలా చేయడం వల్ల గొంతువాపును, గొంతులోని చికాకును తగ్గిస్తుంది. ఇది హై డ్రేటెడ్‌గా ఉండటానికి మంచి మార్గం. అందువల్ల జలుబు, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్ల సమస్యను నివారిస్తుంది. ఉప్పు కలిపిన నీటితో గార్గిలింగ్ చేస్తే గొంతునొప్పి తగ్గుతుంది. అయితే ఆ నీటిని మింగకూడదు. ములాటిని చాలా ఆయుర్వేద చికిత్సల్లో ఉపయోగిస్తారు. ఇన్ఫెక్షన్లు తగ్గించడానికి దీన్ని టీతో పాటు తీసుకోవచ్చు. ఇది వ్యాధి కలిగించే వ్యాధికారక క్రిములను నశించచేయడమే కాకుండా వాపును కూడా తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్ రోగనిరోధక శక్తిని దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది. ఆపిల్ సెడార్ వెనిగర్ ఆల్కలీన్ లక్షణాలతో రోగనిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. జలుబు, దగ్గు నుండి ఉపశమనానికి ఉపయోగించే సాంప్రదాయ ఆక్సిమెల్స్‌లో దీనిని ఉపయోగిస్తారు. దానిలోని బ్యాక్టీరియా, తాపజనక బ్యాక్టీరియా, ఆమ్ల లక్షణాలను తొలగించడం ద్వారా గొంతు వాపును తొలగిస్తుంది. ❑

# కొత్తిమీర వడలు..



కొత్తిమీర వడలు కరివేపాకు, కొత్తిమీరను దాదాపు అన్ని కూరల్లో వేస్తాం. బిర్యానీ అంటే పుదీనా ఉండాల్సిందే. అయితే కాస్త భిన్నంగా ఈసారి కొత్తిమీరతో వడలు వేసుకుని కరివేపాకు చట్నీతో బ్రేక్‌ఫాస్ట్ చేయండి. సాయంత్రం వేళ పుదీనా పరోటా రుచి చూడండి.

**కావలసినవి :** శనపిండి–రెండు కప్పులు, కొత్తిమీర–రెండు కప్పులు, బియ్యపిండి–ఒక టేబుల్‌స్పూన్, పసుపు–ఒక టీస్పూన్, జీలకర్ర–రెండు టీస్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు–ఎనిమిది, అల్లం– అంగుళం ముక్క, పచ్చిమిర్చి–నాలుగైదు నూనె–పరిపడా. ఉప్పు–రుచికి తగినంత.

**తయారీ విధానం :** అల్లం, వెల్లుల్లి రెబ్బలు, పచ్చిమిర్చిని మిక్సీలో వేసి పేస్టులా తయారుచేసుకోవాలి. ఒక బౌల్‌లో శనగపిండి తీసుకుని అందులో బియ్యపిండి, తగినంత ఉప్పు, కొద్దిగా నీళ్లుపోసికలుపుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి నూనె వేసి కాస్త వేడి అయ్యాక జీలకర్ర, పసుపు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమర్చి పేస్టు వేసి వేగించాలి. కాసేపు వేగిన తరువాత కొత్తిమీర వేయాలి. ఒకనిమిషం పాటు వేగిన తరువాత శనగపిండి మిశ్రమం వేసి కలుపుకోవాలి. మిశ్రమం చిక్కగా అయ్యేంత వరకు ఉంచి దింపుకోవాలి. ఒక ప్లేట్‌లో సిల్వర్ ఫాయిల్ పేపర్ తీసుకుని దానిపై ఈ మిశ్రమం ఒయాలి. అంతటా సమంగా పరుచుకునేలా చేతితో ఒత్తాలి. చల్లారిక తరువాత ముక్కలుగా కట్ చేసుకోవాలి. ❑

# చాక్‌పీస్‌ని ఇలా కూడా..



చిన్న చిన్న వస్తువులే ఒక్కోసారి పెద్ద సమస్యలు తీరుస్తాయి. అలాంటిదే చాక్‌పీస్కూడా.. ! కేవలం బోర్డు మీద రాయడానికో, ముగ్గులు వేయడానికో కాకుండా దీన్ని చాలా రకాలుగా వాడొచ్చు. అదెలాగో తెలుసుకుదాం.

- దుస్తుల మీద, లెదర్ వస్తువుల మీద నూనె మరకలు పడ్డప్పుడు చాక్‌పీస్‌తో రుద్ది, ఒక పది నిమిషాల తర్వాత దులిపేయాలి. చాక్‌పీస్ నూనెను పూర్తిగా పీల్చుకుని మరకని మాయం చేస్తుంది.
- వెండి, రాగి, ఇత్తడి వస్తువులు నల్లబడుతున్నాయా? అయితే వాటిని తిరిగి మెరిపించాలంటే చాక్‌పీస్ పొడితో శుభ్రపరిస్తు సరి.
- అతి ముఖ్యమైన పేపరు మీద నీళ్లు ఒలికిపోయాయా..? ఫర్వాలేదు. ఆ తడి మీద చాక్‌పీసును దొర్లించండి. నీరంతా మాయమౌతుంది.
- చాక్‌పీస్ పొడిని గుడ్డలో కట్టి తడిగా ఉన్న లేదా చెమట వాసన ఉన్న షూలలో రెండు గంటపాటు (రాత్రంతా ఉంచితే మరీ మంచిది) ఉంచాలి. ఇలా చేస్తే తడి, వాసన పోయి షూలు శుభ్రంగా ఉంటాయి.



- పెన్నుతో రాసేటప్పుడు తప్పు దొర్లిందా.. అందుబాటులో వైట్‌నర్ లేకపోతే కంగారు పడకండి. చాక్‌పీస్ వైట్‌నర్‌గా ఉపయోగించి చూడండి. సమస్య ఇట్టే పరిష్కారమౌతుంది.
- తాళపు చెవి తరచూ తాళంలో ఇరుక్కుపోతుంటే ఆ తాళానికీ తాళపు చెవికీ చాక్‌పీస్ను రుద్దండి సమస్య పరిష్కారమౌతుంది.
- చీమలు పోవాలంటే ఇలా చేయండి. చాక్‌పీసుని కాస్త గ్యాసోలిన్ నూనెలో తడపాలి. లేదంటే దానిపై నాలుగు లెమన్ గ్రాస్ ఎసెన్షియల్ ఆయిల్ చుక్కలు వేయాలి. ఆ చాక్‌పీస్ను గోడ వెంబడి గీస్తే ఇక చీమలు ఆ ప్రదేశానికి



- తెల్లని గోడలపై పగుళ్లను మేకులు కొట్టిన మరకలను, ఆక్‌పీస్తో రుద్ది కవర్ చేయొచ్చు.
- పాత దుస్తులు, దుప్పట్లు పెట్టే ప్రదేశంలో చాక్‌పీస్లని ఒక పల్చని గుడ్డలో కట్టి ఉంచితే ముతక వాసన రాదు. ❑

## చెలి చిట్కా

కూరగాయలు వడిలినట్లయితే.. వాటిని నిమ్మరసం కలిపిన నీటిలో కాసేపు ఉంచండి. తాజాగా మారతాయి.



# మనకు మనమే పోటీ !



మహిళలు గాజు తెరలను బద్దలుకొట్టుకుని పైపైకి దూసుకుపోవాలంటే ప్రయాణంలో అలసి పోకూడదు. అందుకే ముందు మనతో మనం పోటీ పడాలి అంటారు కెరియర్ నిపుణులు. అందుకోసమే ఈ సూచనలు.

- జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే.. కాలంతోపాటు మనమూ మారాలి. మార్పుని అంగీకరించాలి. నిర్వహణా సామర్థ్యాలు పెంచుకోవలి. నిజానికి మహిళలకు ఈ విషయం తెలిసినా.. సరైన ప్రణాళిక లేక సమన్వయ లోపం వారిని ఇబ్బంది పెడుతుంది. పెద్ద పెద్ద లక్ష్యాలను చేరుకునేందుకే ప్రణాళికలు అనే అపోహ వీడి.. ప్రాధాన్యతా క్రమంలో వాటిని తయారు చేసుకోండి. మూస ధోరణులకు చెల్లు చీటీ చెప్పి.. ఆలోచనలో, ఆహార్యంలో, పనితీరులో.. మార్పు చేసుకోగలిగితే.. మీకు మీరే సాటి.
- కెరియర్‌లో ఓటమి ఎదురైతే ఇక ఏమీ చేయలేం అనుకోవద్దు. అలాగని ప్రతిసారీ జరిగిన తప్పుని పొరబాట్లని కప్పి పుచ్చుకోవద్దు. ప్రతి పనికీ ప్లాన్ బి ఉంచుకోగలిగితే.. వైఫల్యాలు తగ్గుతాయి.
- ఇతరులతో పోటీ పడటం వల్ల కొన్ని సార్లు అనారోగ్యకరమైన పోటీ, ప్రతికూల ఆలోచనలు, మానసిక ఆందోళన తలెత్తుతాయి. వీటిని అధిగమించాలంటే ఏ ఉద్యోగంలో అయినా తోటివారి నుంచి పోటీ తప్పదనే విషయాన్ని అంగీకరించాలి. అలాగని దాన్ని అసూయగానో, విద్వేషంగానో మార్చుకోవద్దు. ఎదుటివారి బలాల్ని అంగీకరించగలగాలి. అవి మనలో ఎందుకులోపించాయో సమీక్ష చేసుకోవాలి. అప్పుడే ముందుకు సాగిపోగలరు. ❑

# ఆ సమస్యకు చెక్ పెట్టాలంటే !

అసలే పెళ్లిళ్ల సీజన్.. సాధారణంగానే అందంగా మెరిసిపోవాలనుకునే అమ్మాయిలు ఈ సీజన్‌లో ప్రత్యేకంగా ఈ విషయంలో మరింత శ్రద్ధ వహిస్తుంటారు. కానీ చాలా మందికి నిద్రలేమి, సరైన ఆహార నియమాలు పాటించకపోవడం వల్ల ముఖం ఉబ్బిపోవడం ఓ పెద్ద సవాలుగా మారుతుంది. మరి, ఈ సమస్యకు కొన్ని సహజ సిద్ధమైన చిట్కాలతో చెక్ పెట్టచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..


- సీజన్‌ని బట్టి మార్చే సౌందర్య ఉత్పత్తులు శరీరానికి ఇసరిపడకపోవడం వల్ల వీటి దుష్ప్రభావాలు ముఖంలో కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. కాబట్టి అలాంటి వాటికి దూరం పెట్టడం మంచిది. అలాగే కాలాన్ని బట్టి ఆహారంలో మార్పులు చేసుకోవాలి. ఈ విషయాల్లో నిపుణుల సలహాలు తీసుకుంటే మరీ మంచిది. అలాగే వాడే ప్రతి సౌందర్య ఉత్పత్తినీ ముందుగా ప్యాచ్ టెస్ట్ చేసుకొని ఆపై ఉపయోగించాలి.
- . ఆహారంలో ఉప్పు ఎక్కువైనా.. శరీరం నీటిని నిలుపుకొంటుంది. ఫలితంగా ముఖంతో పాటు శరీర భాగాలు కాస్త ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. కాబట్టి రోజువారీ ఆహారంలో టీస్పూన్ ఉప్పును మించకుండా చూసుకోవాలి.
- ముఖాన్ని రోజూ మర్దన చేసుకోవడం వల్ల ఉబ్బు సమస్యను తగ్గించుకోవచ్చు. ఈ క్రమంలో జెడ్ రోలర్స్ చక్కగా ఉపయోగపడతాయి. అలాగే అత్యవసర నూనెలతోనూ ముఖాన్ని మర్దన చేసుకున్నా సమాన ఫలితం ఉంటుంది. అయితే ఈ క్రమలో కింది నుంచి పైకి, బయటి నుంచి లోపలి వైపుకి మర్దన చేయాల్సి ఉంటుంది.
- కార్డియో, బరువులెత్తె వ్యాయామాలు/కొన్ని రకాల ఫేషియల్ ఎక్సర్‌సైజులు కూడా ఉబ్బిన ముఖాన్ని సాధారణ స్థితికి తీసుకొస్తాయి. ఈ క్రమంలో శరీరంలో రక్తప్రసరణ మెరుగై చర్మ రంధ్రాలు తెరచు కుంటాయి. తద్వారా చర్మంలోని మలినాలు, ఇతర వ్యర్థాలు తొలగి పోతాయి.
- ఉబ్బిన ముఖాన్ని సాధారణ స్థితికి తీసుకు రావడంలో సహజ సిద్ధమైన ఫేస్‌ప్యాక్స్‌దీ ప్రధాన పాత్రే అంటు న్నారు నిపుణులు. ఈ క్రమంలో ముల్తానీ మట్టి, రోజ్ వాటర్‌తో తయారు చేసిన ఫేస్‌ప్యాక్‌ను తరచూ అప్లై చేసుకోవడం వల్ల సమస్య నుంచి విముక్తి పొందచ్చు.
- ఐస్ ముక్కలు/చల్లటి నీటిలో ముఖంపై మర్దన చేసుకున్నా చక్కటి ఫలితం ఉంటుంది.



- కీరా దోస ముక్కల్ని ముఖంపై పరచుకొని కాసేపు సేదదీరడం వల్ల కూడా ముఖంపై వచ్చిన ఉబ్బును తక్షణమే తగ్గించుకోవచ్చు. వీటికి బదులు వాడేసిన గ్రీన్ టీ బ్యాగుల్ని సైతం వాడుకోవచ్చు.
- నీరు ఎక్కువ తాగినా, డీహైడ్రేషన్‌కి గురైనా శరీరం నీటిని నిలుపుకొంటుంది. కాబట్టి బరువును బట్టి నీటి మోతాదును నిర్ణయించుకోవాలి. ❑

# ముగ్గులకు ఆహ్వానం

13 చుక్కలు
7వరకు
మధ్య





ఎ.శ్రీక్రాంతిక
బెంగళూర్

ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం. కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్: cheli@vaartha.com

# నేడే ఐపిఎల్ 2023 మినీ వేలం

## కొచీకి చేరుకున్న ఐపిఎల్ ఫ్రాంచైజీలు

## పార్క్‌హాయత్‌లో రెండు ఫ్లోర్లు బుక్‌చేసిన బిసిసిఐ

**కోచి:** ఐపిఎల్ మినీ వేలం కోసం అంతా సిద్ధం అయింది. కేరళలోని కోచి వేదికగా జరిగే ఈ వేలం కోసం బిసిసిఐ భారీ వ్యయంచేస్తోంది. ఇక్కడి బోల్‌గటీ ఐలాండ్‌లోని గ్రాండ్ హయత్ హోటల్‌లో ఐపిఎల్ వేలం జరుగుతుంది. ఇందుకోసం ఈహోటల్‌లోమొత్తం రెండుఫ్లోర్లను పూర్తిగా బిసిసిఐ బుక్‌చేసింది. వేలం ఏడు గంటలపాటు జరుగుతుంది. వేలానికిముందు ఫ్రాంచైజీ యజమానులు అందరూ కూడా ఐపిఎల్‌పాలకమండలిని కలిసి పలు అంశాలపై చర్చించారు. ఎవరెవరు



దూరం అయ్యారు. ఎవరు అందుబాటులోకి వచ్చారన్న అంశంపై ఫ్రాంచైజీలు పూర్తిసమాచారం సేకరించాయి. గురువారంబ్రాడ్‌కాస్ట్ భాగస్వాములు కూడా మాక్ ఆక్షన్ నిర్వహించారు. ఇప్పటికే ఐపిఎల్‌లోని పదిఫ్రాంచైజీలు 163 మంది ఆటగాళ్లను రిటైన్‌చేసుకున్నాయి. మిగిలి ఉన్న 87 స్థానాలకోసం వేలంజరుగుతోంది. వీటిలో 30స్థానాలు విదేశీ ప్లేయర్లకోసం ఉన్నాయి. ప్రస్తుతంఫ్రాంచైజీలవద్ద 206.5 కోట్ల నిధులు ఉండటంతో వేలంలో భారీగానే వ్యయంచేస్తాయని భావిస్తున్నారు. రిటైన్‌చేసుకున్న ఆటగాళ్లకోసం ఫ్రాంచైజీలు ఇప్పటివరకూ రూ.743.5 కోట్లు ఖర్చుచేసాయి. మినీవేలంలో 991 మంది ఆటగాళ్ళు రిజిస్ట్రేషన్‌చేసుకోగా వారిలో 405 మందివరకూ క్రోడీకరించినజాబితాలో చేరారు. ఈ సారి ఐపిఎల్ మినీ వేలాన్ని రెండు వేరువేరు సంస్థలు బ్రాడ్ కాస్ట్‌చేస్తున్నాయి. ఐపిఎల్‌వేలం మొత్తం స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రసారం జరుగుతుంది. అదేసమయంలో లైవ్‌స్ట్రీమింగ్ హక్కులను జియోసినిమా కొనుగోలుచేసింది. దీనితో వేలం నిర్వహణలో మార్పులు ఉంటాయని అంచనా. ఫ్రాంచైజీ యజమానులు, సిబ్బంది అందరూ ఇప్పటికే కోచి చేరుకున్నారు.



ఆట

## రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో

# బంగ్లా ఆల్‌ఔట్

## ఎనిమిది వికెట్ల నష్టానికి 227 పరుగులు

## జోష్‌మీదున్న భారత్ బౌలర్లు

**ఢాకా:** బంగ్లాజట్టుతో జరుగుతున్న రెండో టెస్టులో తొలిరోజు భారత్ ఆటగాళ్లు చెలరేగిపోయారు. ఉమేష్‌యాదవ్, రవిచంద్రన్ అశ్విన్ తలో నాలుగు వికెట్లు తీసారు. బంగ్లాదేశ్‌ను మొదటి ఇన్నింగ్స్‌లోనే 227 పరుగులకు ఆలౌట్‌చేసారు. తర్వాతబ్యాటింగ్‌ప్రారంభించిన భారత్‌మొదటిరోజు ఆటముగిసేసమయానికి వికెట్‌నష్టం లేకుండా 19 పరుగులుచేసింది. మొదటిరోజు ఆట చివరి ఓవర్‌లో కెఎల్‌రాహుల్ ఎల్బీగా ఔటైనట్లు అంపైర్‌ప్రకటించినప్పటికీ రివ్యూలో నాటౌట్‌గా తేలింది. టీమిండియా ఇప్పటికీ 208 పరుగులు చేయాల్సి ఉంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ తొలి గంటపాటు వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడింది. ఓపెనర్లు షంటో 57 బంతుల్లో 24పరుగులుచేసారు. జాకీర్ హసన్ 34 బంతుల్లో 15 తొలివికెట్‌కు 14.5 ఓవర్లలో 39 పరుగులుజోడించారు. ఈ జోడీ సెట్ అవుతున్న దశలో జాకీర్‌ను ఔట్‌చేసిన జయదేవ్ ఉనద్కత్ భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. కాసేపటికే షంటో కూడా అశ్విన్‌బౌలింగ్‌లో ఔట్ కావడంతో బంగ్లాదేశ్ 39 పరుగులకు రెండు వికెట్లు నష్టపోయింది. తర్వాత మోమినుల్ 157 బంతుల్లో 84 పరుగులుచేసాడు. షకీబ్ అల్‌హసన్ 39 బంతుల్లో 16 పరుగులుచేసాడు. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. దీనితో లంచ్ విరామసమయానికి బంగ్లాదేశ్ 82/2తో నిలిచింది. లంచ్‌బ్రేక్ తర్వాత ఆటమొదలైన కాసేపటికే షకీబ్‌ను ఉమేష్‌యాదవ్ ఔట్‌చేసాడు. దీనితో 43 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత ముష్పికర్ రహీమ్26, లిట్టన్‌దాస్ 25తోకలిసిమోమినుల్‌స్కోరును ముందుకు జరిపాడు. ఒక ఎండ్‌లో వికెట్లు పడుతున్నా మోమినుల్ నిలకడగా ఆడటంతో బంగ్లాదేశ్ 200 పరుగులుదాటింది. 84 పరుగులుచేసిన మోమినుల్ సెంచరీచేస్తాడని భావించినా అశ్విన్ క్యారమ్‌బాల్‌తో బోల్తాకొట్టించాడు. అదే ఓవర్‌లో ఖలీద్ అహ్మద్‌కూడా ఔట్‌కావడంతో బంగ్లాదేశ్ 73.5 ఓవర్లలో 227 పరుగులకు ఆలౌట్ అయింది. ఒదశలో ఐదు వికెట్లునష్టానికి 213 పరుగులుచేసిన బంగ్లాదేశ్ ఉమేష్‌యాదవ్, అశ్విన్ దెబ్బకు 14 పరుగులకే చివరి ఐదు వికెట్లు కోల్పోయింది. తొమ్మిది ఓవర్ల వ్యవధిలో ఐదు వికెట్లునష్టపోయి 227 పరుగులకే ఆలౌట్ అయింది. చివరిసెషన్‌లో 8 ఓవర్లు బ్యాటింగ్‌చేసిన భారత్ 19/0తో తొలిరోజు ఆటను ముగించింది. రాహుల్ 30 బంతుల్లో మూడు, గిల్ 20 బంతుల్లో 14 క్రీజ్‌లోనిలిచారు. భారత బౌలర్లలో ఉమేష్‌యాదవ్,చవిచంద్రన్ అశ్విన్ చెరినాలుగు వికెట్లుతీసారు. 12 ఏళ్ల విరామం తర్వాత టెస్ట్‌మ్యాచ్‌లోకి వచ్చి, ఉనద్కత్‌కు రెండు వికెట్లు దక్కాయి. తొలిరోజే బంగ్లాను ఆలౌట్‌చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లోభారీ స్కోరుసాధిస్తే ఢాకా టెస్టుపై పట్టుసాధించే అవకాశం ఉంది. తొలిటెస్టులో టీమిండియా 188 పరుగుల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే.

# వైట్‌బాల్‌కెప్టెన్సీకి హార్ధిక్ పాండ్యా

## బిసిసిఐ పరిశీలనలో టైటాన్స్ కెప్టెన్

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌లోనే ఇంటి దారిపట్టడంతో పొట్టిఫార్మాట్‌లో జట్టునుప్రక్షాళన చేయాలని బిసిసిఐ నిర్ణయించింది.యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వడంతోపాటు రోహిత్‌శర్మ స్థానంలో హార్ధిక్ పాండ్యకు టి20 కెప్టెన్సీ పగ్గాలు ఇవ్వాలనే యోచనలో బోర్డు ఉందన్న ప్రచారంజరుగుతోంది. రోహిత్‌శర్మ సైతం ఇందుకు సుముఖంగా ఉన్నాడని వచ్చే ఏడాది ఆరంభంలో శ్రీలంకతో సిరీస్‌కుముందు అధికారికప్రకటన వెలువడు తుందన్న వార్తలొచ్చాయి. రోహిత్‌స్థానంలో వైట్‌బాల్‌కెప్టెన్సీ పగ్గాలను హార్ధిక్‌పాండ్యకే అప్పగించాలని బిసిసిఐభావిస్తోంది. ఇప్పటికే బిసిసిఐ అధికారులు పాండ్యకు ఈసమాచారం కూడా ఇచ్చారట ఆతడు ఒకే అంటే రోహిత్‌స్థానంలో వన్డే, టి20ల్లో టీమిండియా కెప్టెన్‌గా పాండ్య నియామకంజరుగుతుంది. త్వరలోనే కొత్తసెలక్షన్ కమిటీ వస్తుంది. ఆ తర్వాతే బిసిసిఐ ఈ అంశం చర్చిస్తుంది. అయితే హార్ధిక్‌కు కొద్ది రోజులు మాత్రమే గడువు ఇచ్చారు. బిసిసిఐ పెద్దలు మాత్రం వైట్ బాల్‌కెప్టెన్సీ పాండ్యాకే ఇచ్చేందుకు ఆసక్తితో ఉందని కథనం వచ్చింది. రోహిత్‌శర్మకు వయసుమీద పడుతుండటం, భావి కెప్టెన్లుగా రిషబ్ పంత్, జస్‌ప్రీత్‌బుమ్రా, కెఎల్‌రాహుల్‌లను తీర్చిదిద్దాలని బిసిసిఐ గతంలోనే నిర్ణయించింది. 2022 ఐపిఎల్‌సీజన్‌లో కొత్తఫ్రాంచైజీ గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా పాండ్య వ్యవహరించి జట్టుకు ట్రోఫీని కూడా తెచ్చాడు. దీనితో టీమిండియా కెప్టెన్సీ రేసులోకి వచ్చాడు.



హార్ధిక్‌కు టి20 పగ్గాలు ఇచ్చి 2023లో జరిగే ప్రపంచకప్‌వరకూ వన్డేల్లో రోహిత్‌కెప్టెన్సీని కొనసాగించాలని, టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ముగిసే వరకూ టెస్టుల్లోనూ ఆతడే జట్టుకు నాయకత్వం వహిస్తాడని ప్రచారంజరిగింది.

కానీ హార్ధిక్‌కు వైట్‌బాల్‌కెప్టెన్సీ ఇస్తే రోహిత్‌ను పొమ్మనలేక పొగబెడుతున్నట్లే భావించాలి. విదేశాల్లోని ఒక్క టెస్టులోనూ రోహిత్ ఆడలేదు. చగాయంతో బంగ్లా టెస్ట్‌సిరీస్‌కు దూరం అయ్యాడు. వీటన్నింటిని చూస్తే 2023లో రోమిత్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించినా ఆశ్చర్యపడాల్సిందిలేదు. అదేజరిగితే టెస్టుల్లో రాహుల్, వైట్‌బాల్‌క్రికెట్‌లో పాండ్యాలకు కెప్టెన్సీ లభించవచ్చు.



## అర్జెంటీనా కరెన్సీపై మెస్సీ ఫొటో!

**బ్యూనస్ ఏరీస్:** అర్జెంటీనా సెంట్రల్‌బ్యాంకు చరిత్రలో ఎన్నడూలేని అనూహ్యనిర్ణయం తీసుకుంది. 36 ఏళ్ల తర్వాత తమ దేశానికి ఫుట్‌బాల్‌ప్రపంచకప్ అందించిన స్టార్ ఆటగాడు అర్జెంటీనా కెప్టెన్ లియోనల్‌మెస్సీ ఫోటోను తమ దేశ 1000వ పెసో కరెన్సీనోట్లపై ముద్రించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ఆదేశ ప్రముఖ దినపత్రిక ఎల్‌ఫినాన్సియరో ఒక ప్రత్యేకకథనం వెలువరించింది. ఫిఫా వరల్డ్‌కప్ 2022 విజయానికి గుర్తుగా అర్జెంటీనా సెంట్రల్ బ్యాంకు ఈనిర్ణయం తీసుకుంది. ఫ్రాన్స్‌తో ఫైనల్‌మ్యాచ్‌కు ముందే బ్యాంక్ అధికారులు ఇందుకు సంబంధించిన ప్రక్రియను మొదలుపెట్టినట్లు వివరించింది. అర్జెంటీనా 1978లో తొలిసారి ప్రపంచకప్ గెలిచినపుడు ఆదేశప్రభుత్వం నాటి ఫుట్‌బాల్ ఆటగాళ్లతోకూడిన కొన్ని స్మారక నాణేలను విడుదలచేసింది. తాజాగా సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ అర్జెంటీనా ప్రతిపాదనతో మెస్సీ ఫోటోను కూడా ఆదేశ కరెన్సీపై ముద్రించాలని ప్రపంచవ్యాప్తంగామెస్సీ ఫాన్స్ డిమాండ్‌చేస్తున్నారు. ఒకఅర్జెంటీనా పెసో భారత్ రూపాయి తోపోలిస్తే 47 పైసలతో సమానంగా ఉంటుంది.

## ఉనద్కత్ ఎంపిక వెనుక జైషా హస్తం?


### జట్టు కూర్పుపై ఫైర్ అవుతున్న నెటిజన్లు

**న్యూఢిల్లీ:** టీమిండియా తుదిజట్టు ఎంపికలో బిసిసిఐ కార్యదర్శి జైషా జోక్యం ఎక్కువైందన్న విమర్శలు ఎదురవుతున్నాయి. గుజరాత్ క్రికెటర్లకు ఎక్కువప్రాధాన్యం ఇస్తున్నారని ఆయనపై విమర్శలు గుప్పుమంటున్నాయి. బంగ్లాదేశ్‌తో రెండో టెస్టుకు గత మ్యాచ్ విన్నర్ అయిన కుల్దీప్‌యాదవ్‌ను పక్కనపెట్టడమే ఈ వాదనకు బలంచేకూరుస్తోంది. బంగ్లాతో తొలిటెస్ట్‌లో ఎనిమిది వికెట్లతో భారత విజయంలోకీలకపాత్రగా ఉన్న కుల్దీప్‌యాదవ్‌ను కాదని 12 ఏళ్ల తర్వాత టెస్ట్ టీమ్‌లోకి ఎంపికైన జయదేవ్ ఉనద్కత్‌ను టీమ్‌లోకి తీసుకోవడంతో ఈఅనుమానాలు మరింతపెరిగాయి. ఉనద్కత్‌కోసం కుల్దీప్‌యాదవ్‌తోపాటు పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్‌ను పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. పిచ్ కండిషన్లపరంగానే ఎక్స్‌ట్రా పేసర్‌కోసం కుల్దీప్‌యాదవ్‌పై వేటువేసినట్లు కెప్టెన్ కెఎల్‌రాహుల్ చెప్పాడు. అయినా ఉనద్కత్‌కు ఛాన్స్ ఇవ్వడం వెనుక బిసిసిఐ కార్యదర్శి జైషా హస్తం ఉందన్న గుసగుసలు వచ్చాయి బిసిసిఐలోకి జైషా ఎంట్రీ ఇచ్చినప్పటినుంచి గుజరాతీ ఆటగాళ్లకు అధిక ప్రాధాన్యం లభిస్తోందన్నది కాదనలేని సత్యం. రోహిత్‌శర్మకు బ్యాకప్‌గా అభిమన్యు ఈశ్వరన్ ఎంపికచేయడం, అక్షర్‌పటేల్‌నుప్రతిమ్యాచ్ ఆడించడానికి వారు గుజరాతీలు కావడమే ప్రధానమని చెవులు కొరుక్కుంటున్నారు. ఉనద్కత్‌కోసం మ్యాచ్ విన్నర్ అయిన కుల్దీప్ యాదవ్‌ను పక్కనపెట్టడంపై మాజీక్రికెటర్లు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. ఉనద్కత్‌ను ఆడించాలనిభావిస్తే అక్షర్‌పటేల్‌పై వేటువేయాలని, తొలిటెస్ట్‌లో అక్షర్‌రాణించలేదని కానీ అక్షర్‌పటేల్ గుజరాతీకావడంతో ఆతడిని కొనసాగించారని విమర్శలు వచ్చాయి. కుల్దీప్‌యాదవ్‌ను బెంచ్‌కేపరిమితంచేసిందని నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. తెలుగు వ్యాఖ్యాత సి వెంకటేశ్ సైతం తన ట్వీట్‌లో ఇదే సందేహం వ్యక్తంచేసారు.



## రిలయన్స్ చేతికి మెట్రో ఇండియా

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** దేశీయ రిటైల్ రంగ వ్యాపారంలో మరింత బలోపేతం అయ్యే దిశగా ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో ముందడుగు వేసింది. జర్మనీ సంస్థ మెట్రో ఏజీ భారత్‌లో మెట్రో క్యాష్ అండ్ క్యారీ ఇండియా నిర్వహిస్తున్నట్లు టోకు వ్యాపారాన్ని ఆర్‌ఐఎల్ చేజిక్కించుకుంది. ఈ కొనుగోలు విలువ రూ.2,850 కోట్లు. పూర్తిగా నగదు రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆరు సంస్థల మధ్య నిశ్చయాత్మక ఒప్పందం కుదిరింది. మెట్రో ఇండియా 2003లో భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 21 నగరాల్లో 31 హోల్‌సేల్ పంపిణీ కేంద్రాలున్నాయి. 3,500 మంది ఉద్యోగులు ఉన్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న రిటైలర్లు వంటి బిజినెస్ కస్టమర్లతో ఈ సంస్థ వ్యాపారం నిర్వహిస్తోంది. క్యాష్-అండ్-క్యారీ వ్యాపార నమూనాతో భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన తొలి కంపెనీ ఇదే. దాదాపు 3 మిలియన్ల కస్టమర్లకు సేవలందించింది. దీంట్లో ఒక మిలియన్ కస్టమర్లు తరచూ మెట్రోతో కొనుగోళ్లు చేస్తున్నారు. 2022 సెప్టెంబరుతో ముగిసిన యేడాది వ్యవధిలో ఈ కంపెనీ రూ.7,700 కోట్లు విలువ చేసే విక్రయాలు జరిపింది. భారత్‌లోకి ప్రవేశించిన తర్వాత మెట్రోకు ఇదే మెరుగైన రికార్డు. చిరు వ్యాపారులు, సంస్థల సహకారంతో వినియోగదారులకు చేరువవ్వాలనే తమ వ్యాపార నమూనాలో భాగంగానే మెట్రో ఇండియాను కొనుగోలు చేసినట్లు రిలయన్స్ రిటైల్ వెంచర్స్ డైరెక్టర్ ఇశా అంబానీ తెలిపారు.




## ద్రవ్యోల్బణాన్ని గమనిస్తున్నాం: నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** అధిక స్థాయిలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని ప్రభుత్వం గమనిస్తూనే ఉందని, ధరల భారత పెరగకుండా చూస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భరోసా ఇచ్చారు. కరోనా మహమ్మారి రాకతో ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారిపోకుండా, పైకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం అనుసరించిన లక్షిత విధానాలు తోడ్పడినట్లు చెప్పారు. రాజ్యసభలో మధ్యంతర నిధుల బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, టోకు ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్ట స్థాయికి తగ్గినట్లు చెప్పారు. ఈ బిల్లు ఆమోదంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం అదనంగా రూ.3.25 లక్షల కోట్లను వ్యయం చేసేందుకు అవకాశం ఉంటుంది. బిల్లును లోక్‌సభ కూడా ఆమోదించడంవిశేషం. పన్నుల వసూళ్లు బలంగా ఉన్నాయని వివరిస్తూ, ప్రభుత్వం ఖర్చు చేసే రూ.3.25 లక్షల కోట్ల అదనపు వ్యయాలకు తగిన వనరులున్నాయని, ద్రవ్యలోటు లక్ష్యాన్ని మించదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. 2022-23 సంవత్సరానికి జిడిపిలో ద్రవ్యలోటు లక్ష్యాన్ని కేంద్రం 6.4శాతంగా పేర్కొనడం విశేషం. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహఖ పథకలు, ఇతర అనుకూల విధానాలతో ప్రైవేట్ మూలధన నిధుల వ్యయాలు పుంజుకుంటున్నాయని మంత్రి సీతారామన్ చెప్పారు. బ్యాంకుల స్థూల ఎన్‌పిఎలు 2022 మార్చి నాటికి, ఆరేళ్ల కనిష్టస్థాయి అయిన 5.9శాతానికి తగ్గినట్లు సభకు తెలిపారు. మధ్యంతర నిధుల డిమాండ్లు అన్నవి ఆహార భద్రత, ఎరువుల సబ్సిడీల కోసం, దేశ ఆర్థికవ్యవస్థకు మద్దతు నిచ్చేందుకేనని వివరించారు.



## నష్టాలను వీడని స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజూ నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య గురువారం ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకుని ఇంట్రాడే కనిష్టాల్ని నమోదు చేశాయి. దిగువ స్థాయిల్లో కొనుగోళ్ల మద్దతో సూచీలు కొంత పైకి ఎగిసినప్పటికీ, నష్టాల నుంచి మాత్రం కోలుకోలేకపోయాయి. చైనాలో కొవిడ్ భయాలు మార్కెట్లను వెంటాడుతున్నాయి. చివరికి సెన్సెక్స్ 241.02 పాయింట్లు క్షీణించి 60,826.22 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 71.75 పాయింట్లు నష్టపోయి 18,127.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.75 వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, కోటక్‌మహీంద్రాబ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## 5 వారాలు పిచ్చోడిలా పనిచేశా: మస్క్

**శాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 22:** ట్విట్టర్ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు తాను తీసుకుంటున్న చర్యలు ఫలితాలిస్తున్నాయని ఎలాన్ మస్క్ అన్నారు. వచ్చే యేడాది నాటికి కంపెనీ ఆర్థికంగా గాడినపడుతుందని ధీమా వ్యక్తంచేశారు. వ్యయ నియంత్రణ కోసం తాను చేపట్టిన చర్యల వల్లే ఇది సాధ్యమైందన్నారు. బుధవారం ట్విటర్ యూజర్లతో జరిపిన చిట్‌చాట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగుల తొలగింపు సహా ఇతర కఠిన నిర్ణయాలను మస్క్ ఈ సందర్భంగా సమర్థించుకున్నారు. ఈ చర్యలే తీసుకోకపోయి ఉంటే యేటా ట్విట్టర్ మూడు బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూడాల్సి వచ్చేదన్నారు. అందుకే గత ఐదు వారాలుగా ఖర్చులు తగ్గించడంపైనే పిచ్చోడిలా గడిపానని పేర్కొన్నారు. ట్విటర్ పరిస్థితి గత తప్పి నేలకూలుతున్న విమానం వలే ఉండేదని వ్యాఖ్యానించారు. వ్యయాలను నియంత్రించడం, సబ్‌స్క్రైబర్ల ఆదాయాన్ని పెంచుకోవాలనే వ్యూహంతోనే ముందు కెళ్లినట్లు వివరించారు. ప్రకటనదారులు ట్విట్టర్‌పై ఖర్చుచేయడానికి వెనకాడుతున్న విషయం తనకు స్పష్టంగా అర్థమైందని మస్క్ అన్నారు. అయితే వారి ఆందోళనలకు కంటెంట్ పరమైన మార్పులు చేయడం కాదని తెలిపారు. కేవలం కంపెనీ ఆర్థిక పరిస్థితి ఏమైపోతోందననే వారు ఆందోళన చెందినట్లు పేర్కొన్నారు. నెలకు ఎనిమిది డాలర్లతో తీసుకొచ్చిన ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ కచ్చితంగా ఫలితాన్నిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. లేదంటే బిల్లుల్ని చెల్లించడం కష్టమైపోయేదన్నారు. హార్ట్‌వేర్ కోసమే ట్విటర్ యేటా 1.5 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోందన్నారు. అక్టోబరులో ట్విట్టర్‌ను తన చేతుల్లోకి తీసుకున్న ఎలాన్ మస్క్, అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ముందుగా వ్యయ నియంత్రణలో భాగంగా భారీ ఎత్తున ఉద్యోగుల్ని తొలగించారు. ట్విట్టర్ బ్లూ సేవలకు ఛార్జీ వసూలు చేయడం ప్రారంభించారు.



## నెట్‌ఫ్లిక్స్‌పై మైక్రోసాఫ్ట్ నజర్!

**ముంబై, డిసెంబరు 22:** మైక్రోసాఫ్ట్ 2023లో తన దూకుడును కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రపంచ టెక్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌ను కొనుగోలు చేయవచ్చని తెలిసింది. గతంలోనూ మైక్రోసాఫ్ట్ అనేక కంపెనీలను కొనుగోలు చేసిన విషయం విదితమే. నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేయడం వ్యూహాత్మకంగా మైక్రోసాఫ్ట్‌కు కలిసి రానుంది. పైగా దీని వల్ల నియంత్రణ అడ్డంకులు రావని తెలుస్తోంది. యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను 69 బిలియన్ డాలర్ల విక్రయం విషయంలో మాదిరిగా అడ్డంకులు ఉండవు. దీనికి తోడు మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్ నెట్‌ఫ్లిక్స్ బోర్డులో సీటు కలిగి ఉండడంతో రెండు కంపెనీలు ఇప్పటికే సన్నిహితంగా ఉన్నాయి. అడ్వర్టైజింగ్ సపోర్ట్ సబ్‌స్క్రిప్షన్ సర్వీస్ కోసం టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌తో నెట్‌ఫ్లిక్స్ ఒక కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మైక్రోసాఫ్ట్ బహుళ పరికరాల్లో వీడియో-గేమ్ స్ట్రీమింగ్ సేవను అందించాలరకుంటోంది. అయితే నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే తన గేమింగ్ సర్వీస్ ద్వారా దీన్ని నిర్వహిస్తోంది. మైక్రోసాఫ్ట్ గేమ్ పాస్ నెట్‌ఫ్లిక్స్ ఆఫ్ గేమింగ్‌ని పోలీ ఉంటుంది. అయితే నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే 20 మొబైల్ గేమ్‌లను విడుదల చేసింది. ఒకవేళ నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు డీల్ పూర్తయితే నెట్‌ఫ్లిక్స్ ఎడబ్ల్యూఎస్‌తో క్లౌడ్ అనుబంధాన్ని కలిగి ఉంటుం ది. నెట్‌ఫ్లిక్స్ కంటే 13 రెట్లు మార్కెట్ విలువను కలిగి ఉన్న మైక్రోసాఫ్ట్ దానిని సులువుగా కొనుగోలు చేయగలదు. 2024లో నెట్‌ఫ్లిక్స్ కోసం అంచనా వేసిన 8 బిలియన్‌ల నిర్వహణ లాభంపై పన్ను తర్వాత, పెట్టుబడిపై మైక్రోసాఫ్ట్ 8శాతం రాబడిని పొందనుందని తెలస్తోంది. ఈ డీల్ కంపెనీకి నిజంగా చాలా కీలకంగా మారనుంది.

Microsoft + NETFLIX

# వాణిజ్యం

## ఐపిఒకు బిగ్‌బాస్కెట్!

**ముంబై, డిసెంబరు 22:** కొన్నేళ్ల కిందట స్టార్టప్ కంపెనీలు తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన అనేక కంపెనీలు ఇప్పుడు పబ్లిక్ ఇష్యూ ద్వారా ఈక్విటీ మార్కెట్లలోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే టాటా గ్రూప్ ఆధీనంలోని బిగ్ బాస్కెట్ కూడా ఐపిఒ మార్గంలో స్టాక్ మార్కెట్లోకి వస్తునట్లు తెలిసింది. తాజా నివేదికల ప్రకారం టాటా గ్రూప్ ఈ ఐపిఒను 2025లో మార్కెట్లోకి తీసుకొస్తుందని తెలుస్తోంది. టాటా గ్రూప్ ఆన్‌లైన్ కిరాణా వ్యాపారం అయిన బిగ్ బాస్కెట్ స్టార్టప్ రానున్న మూడేళ్లలో దేశీయ మార్కెట్లో లిస్ట్ కానుందని తెలుస్తోంది. దీనికి ముందే కంపెనీ ప్రైవేట్ ఇన్వెస్టర్ల నుంచి ఫండింగ్ పొందుతోంది. ఐపిఒ వచ్చే వరకు ఇదే ప్రక్రియ కొనసాగుతుందని తెలుస్తోంది. ఆన్‌లైన్ రిటైలర్ ఇటీవల ఫండింగ్ రౌండ్లో నిధులను సేకరించింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 3.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బెంగళూరు కేంద్రంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న బిగ్ బాస్కెట్ రానున్న 24-36 నెలల్లో ఐపిఒను తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ విబుల్ పరేఖ్ వెల్లడించారు. అలాగే పబ్లిక్ షేర్ ఇష్యూకు ముందు ప్రత్యేకంగా నిధులు సేకరిస్తామని అన్నారు. దేశవ్యాప్తంగా తన సేవలను విస్తంచాలని ప్లాన్ చేస్తున్న బిగ్ బాస్కెట్ 200 మిలియన్ డాలర్ల విలువైన కంపెనీగా ఉంది. సేకరించిన నిధులను సమానంగా విభజించి పెట్టుబడి పెట్టడం జరుగుతుందని తెలుస్తోంది కంపెనీ బిబి నౌ పేరిట ఫాస్ట్ డెలివరీ సేవను అందించడానికి ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా వస్తువులను కేవలం 30 నిమిషాల్లో కస్టమర్లకు డెలివరీ చేయాలని ప్లాన్ చేస్తోంది. దీని కోసం మార్చి 2023 నాటికి 200-300 స్టోర్లలో అవుట్‌లెట్‌లను కలిగి ఉండాలని యోచిస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 55 నగరాల్లో ఉన్న సేవలను 75 నగరాలకు విస్తరించాలని కంపెనీ యోచిస్తోంది. కంపెనీ దాదాపు 450 పట్టణాల్లో ఉంది. గతవారం టాటా ప్లే తన ఐపిఒ గురించి సమాచారాన్ని విడుదల చేసింది. త్వరలోనే సెబీకి పత్రాలను సమర్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే టాటా ప్లే ఐపిఒపై కంపెనీ పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

bigbasket
India's largest online supermarket



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.